| 4 | ASWARAOPETA | DOOSE NAGASAI | 7801100 | 3 | 987214 | 210 |

For more details/account wise information borrowers/interested bidders may contact respective branches and for participating in the auction, please visit/login to the e-auction portal https://gold.samil.in

Authorised Officer
CSB Bank

VIJAYAWADA | 20th January 2024.



भारत सरकार
कारपोरेट कार्य मंत्रालय
त्वरित कॉर्पोरेट समापन प्रसंस्करण केंद्र (सी-पेस)
आई.आई.सी.ए. बिल्डिंग, 7वीं मंज़िल,
प्लाट P-6,7,8, से.-5, आई.एम.टी.
मानेसर, गुडगाँव, हरियाणा - 122050.
Email: roc.cpace@mca.gov.in

Government of India
Ministry of Corporate Affairs
Centre for Processing Accelerated Corporate Exit (C-PACE)
IICA Building, 7th Floor,
Plot P-6,7,8, Sector-5, IMT Manesar,
Gurgaon, Haryana - 122050.
Email: roc.cpace@mca.gov.in

**ఫారం నం. STK-6**
**బహిరంగ ప్రకటన**

(2016, నిబంధనలు (కంపెనీ యొక్క రిజిస్టర్ నుండి కంపెనీల యొక్క పేర్లు తొలగించుట) కంపెనీల యొక్క నిబంధన 7 మరియు కంపెనీల చట్టం, 2013 యొక్క 248 సెక్షన్ యొక్క ఉప-సెక్షన్ (4) మరియు ఉప-సెక్షన్ (2)కు అనుసరించి)

బహిరంగ ప్రకటన ROC/C-PACE/STK-2/248(2)/737 తేది: 08.01.2024

**రిఫరెన్స్**

1) కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 248 క్రింద విజయవాడ స్టేట్/Rocలో (5) కంపెనీల పేర్లు తొలగింపు లేదా కొట్టివేసే విషయమై:

| క్ర.సం. | పని వివరణ | CIN | కంపెనీ పేరు |
|---|---|---|---|
| 1 | AA6343907 | U72200AP1996PTC024833 | జ్ఞాన ప్రసూనాంబ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ |
| 2 | AA6398281 | U72200AP2007PTC056283 | మోడల్ డ్రివెన్ సాఫ్ట్‌వేర్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 3 | AA6330992 | U74999AP2018FTC107986 | PLI మాన్యుఫేక్చరింగ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ |
| 4 | AA6305513 | U70109AP2019PTC111823 | లార్ప్ ఇన్‌ఫ్రా బ్రోకింగ్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 5 | AA6422534 | U35999AP2021PTC117477 | శ్రీసాయి డ్రైడాక్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ |

2) ఇందుమూలముగా ప్రకటించునది ఏమనగా కంపెనీల చట్టం 2013 యొక్క 248(2) సెక్షన్ క్రింద పైన పేర్కొన్న కంపెనీల నుండి కంపెనీల యొక్క రిజిస్ట్రార్ దాని/వారి పేరు(లు) కంపెనీల యొక్క రిజిస్ట్రార్ నుండి తొలగింపుకు దరఖాస్తులు అందుకొన్నారు. వారి కంపెనీ ఇన్ కార్పొరేషన్ అయిన ఒక సంవత్సరంలో, వ్యాపారం ప్రారంభించడంలో వైఫల్యం లేదా వెంటనే ముందుగా వచ్చే రెండు ఆర్థిక సంవత్సరాలలో ఎటువంటి వ్యాపారం లేదా కార్యకలాపాలు నిర్వర్తించకపోవడం కారణమై ఉండవచ్చు. లేదా కంపెనీ(లు) చట్టం 2013 యొక్క సెక్షన్ 455 క్రింద నిద్రావస్థ హోదాలో ఉండి ఆ కాలంలో దరఖాస్తు(లు) పెట్టకపోవడం లేదా కంపెనీ(లు) నిద్రావస్థ కంపెనీ హోదాలో పొందడం, కంపెనీ ఇన్‌కార్పొరేషన్ సమయంలో చందాదారులు మెమోరాండంకు చెల్లించవలసిన చందా చెల్లించకపోవడం మరియు ఒక వంద మరియు ఎనభై రోజులలో ఇన్ కార్పొరేషన్ తర్వాత సబ్‌సెక్షన్(1) యొక్క సెక్షన్10A/ ప్రకారం ఆ ఎఫెక్ట్‌కు సంబంధించిన డిక్లరేషన్ దాఖలు చేయకపోవడం, సెక్షన్ 12 యొక్క సబ్‌సెక్షన్(9) క్రింద భౌతికంగా తనిఖీ తర్వాత వారు ఏ వ్యాపారం లేదా కార్యకలాపాలు నిర్వర్తించడం లేదని బహిర్గతం కావడంతో అది/వారు దాని కొనసాగింపు కోర్కె ఇకలేదని/అందువలన దాని/వారి కంపెనీలుగా రిజిస్ట్రేషన్ నుండి తీసివేత/కొట్టివేతలకు కంపెనీల యొక్క రిజిస్టర్ దాని/వారి పేర్లు తొలగించవలసినదిగా అభ్యర్థించినట్టుగా ప్రకటించడమైనది.

3) ఆ ప్రకారం, కంపెనీల యొక్క రిజిస్ట్రార్ పైన పేర్కొన్న కంపెనీలను కంపెనీల రిజిస్టర్ నుండి తొలగించుట లేదా కొట్టివేయడానికి ప్రతిపాదిస్తున్నారని తెలియజేయడమైనది.

4) కంపెనీల యొక్క రిజిస్టర్ నుండి ఆ కంపెనీల పేరు తొలగించడం లేదా కొట్టివేయడం ప్రతిపాదనలకు ఏ వ్యక్తికైనా అభ్యంతరం ఉంటే, అతడు లేదా ఆమె తన అభ్యంతరాన్ని పైన పేర్కొన్న కార్యాలయ చిరునామాకు ఈ ప్రకటన ప్రచురింపబడిన తేదీ నుండి ముప్పయి రోజులలోగా పంపవచ్చును.

(హరిహర సాహూ)
రిజిస్ట్రార్
సెంటర్ ఫర్ ప్రాసెసింగ్ యాక్సిలరేటెడ్ కార్పొరేట్ ఎగ్జిట్

CBC 07123/11/0320/2324

వార్త

అవినీతికి పాల్పడే వారికి చివరకు మిగిలేది
ఆవేదన, అవమానాలే.

-సి. సిమ్సన్

# ఆర్థిక విధానాలపై ఏదీ ఆత్మపరిశీలన?

శక్తికి మించిన సహకారం కానీ, సహాయం కానీ చేయడం సమంజసం కాదంటారు. మోయలేని భారం తలకెత్తుకుంటే మొదటికే మోసం వస్తుందనే విషయం అందరికి తెలిసిందే. ఏదో ఒకటి,రెండు సందర్భాల్లో అయితే అర్థం చేసుకోవచ్చు. సమర్థించవచ్చు. కానీ అదేపనిగా ఆర్థిక పరిస్థితి అర్థంచేసుకోకుండా అందినకాడికి అప్పులు తెచ్చి ఖర్చు పెడితే అది వ్యక్తికి కానీ, సంస్థకు కానీ, ప్రభుత్వానికి కానీ ఒకనాటికి చేతులెత్తక తప్పదు. దివాలావైపు అడుగులు వేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ఇదేమీకొత్త విషయం కాదు. అందరికి తెలిసిందే. ఎన్నో సంస్థలు ఒకనాడు ఎంతో దేదీప్యమానంగా వెలుగొంది ఆ బాటలో నడిచి పతనావస్థకు చేరుకున్న ఉదాహరణలు కోకొల్లలు. అంతెందుకు మొన్న పొరుగునున్న శ్రీలంక పాలకులు తీసుకున్న ఆలోచనారహిత నిర్ణయాలతో ఆ దేశ పరిస్థితి ఏమైందో ఆ ప్రజలు ఎంతటి ఇబ్బందులకు గురయ్యారో అందరం చూశాం.ఇప్పటికీ ఆదేశం ఆర్థికసంక్షోభం నుంచి కోలుకోలేకపోతున్నది. దేశంలోనూ ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో చేపడుతున్న కార్యక్రమాలు వెచ్చిస్తున్న నిధులు, వస్తున్న ఆదాయం పరిగణనలోకి తీసుకొని లెక్కిస్తే ఆర్థిక నిపుణులే ఆందోళన వ్యక్తంచేస్తున్నారు.రాబడి కన్నాఖర్చు పెరిగిపోతున్నది. ఆదాయవ్యయాల మధ్య అంతరాయం విపరీతంగా పెరిగిపోతున్నది. దాన్ని పూడ్చేందుకు మితిమీరిన అప్పులు చేస్తున్నారు. ఇష్టానుసారంగా ఖర్చులు పెడుతున్నారు. ఇలా ఎంతకాలం కొనసాగిస్తారు? అప్పుపుట్టని పరిస్థితే వస్తే ఏంచేస్తారు? అందులోనూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జిఎస్టీ విధానంతో రాష్ట్ర ఆదాయాలకు కొంతమేరకు గండిపడింది. తెలంగాణ రాష్ట్రంలో ఆదాయం కొంతమేరకు మెరుగైనా అప్పులు చేయక తప్పని పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఇక ఆంధ్రప్రదేశ్ పరిస్థితి మరింత అధ్వాన్నంగా ఉన్నది. ప్రతి అవసరానికి అప్పుల మీద ఆధారపడాల్సి వస్తున్నది. మనది సంక్షేమ ప్రభుత్వం కనుక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాల్సిందే. అందులో మరో అభిప్రాయానికి తావులేదు. ప్రజాస్వామ్యవాదులు ఎవరూ దీనిని వ్యతిరేకించరు. కానీ ఏమేరకు సహాయ సహకారాలు అందించగలుగుతాం?వస్తున్న ఆదాయాన్ని దృష్టిలో ఉంచుకొని హామీలు ఇవ్వాలి. ఇచ్చిన హామీలు అమలు చేసేందుకు త్రికరణశుద్ధిగా ప్రయత్నం చేయాలి. కానీ ప్రసుత్తం అలాంటి ప్రయత్నాలు కానీ, ఆలోచనలు కానీ చేస్తున్నట్లు కన్పించడంలేదు. తెలంగాణలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం దీనిపై కసరత్తు మొదలుపెట్టింది.తాము ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేసేందుకు నడుం కట్టింది. కానీ ఖజానా పరిస్థితి చూస్తే ఎలా పూర్తి చేయాలి? ఇచ్చిన హామీలన్నీ ఎలా అమలు చేయాలనే ప్రశ్నలు ఉదయిస్తున్నాయి. గత ప్రభుత్వం తమకు ఖాళీ ఖజానాను అప్పగించడమేకాక లక్షలాది కోట్ల రూపాయల అప్పు మిగిల్చిందని విమర్శలు సంధించారు.తెలంగాణ ఏర్పాటు నుంచి తాము అధికారంలోకి వచ్చేవరకు తొమ్మిదిన్నరయేళ్లలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితికి సంబంధించి గణాంకాలతో కాంగ్రెస్ ప్రభుత్వం గత నెలలో శ్వేతపత్రం విడుదల చేసింది.వాస్తవంగా చూసినా పెరుగుతున్న ఖర్చులతోపోలిస్తే ఆదాయవనరుల్లో పెరుగుదల లేని కారణంగా ద్రవ్యలోటు పెరిగింది. ఆ లోటును పూడ్చడానికి అప్పులబాట పట్టారు.ఈరుణాలు గత పదేళ్లలో యేటా సగటున ఇరవైనాలుగున్నర శాతం పెరిగాయి. రాష్ట్రం మొత్తం అప్పులు అన్నికలిపి ఆరు లక్షల డెబ్బై ఒక్కవేల కోట్లకుపైగా చేరుకున్నది. ఈ అప్పులతో యేటా రుణాలు తిరిగి చెల్లించే భారం 2014-15లో ఆరువేల తొమ్మిదివందల యాభైనాలుగు కోట్లు కాగా 2023-24 నాటికి అది ముప్పైరెండువేల తొమ్మిదివందల ముప్పై తొమ్మిది కోట్లకు చేరింది. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ప్రకటించిన హామీలు పూర్తిచేయడానికి మరెన్ని వేల కోట్ల రూపాయలు అవసరం అవుతుందో లెక్కలపై కసరత్తు చేస్తున్నారు.ఇందుకోసం కొత్తఅప్పులు చేయడమో లేక ఉన్న పథకాల్లో కోత విధించి, కుదించి హామీలను అమలు చేస్తారో వేచిచూడాల్సిందే. ఆంధ్రప్రదేశ్ పరిస్థితి కూడా ఇందుకు భిన్నంగాలేదు. ఎన్నికలు ముంచుకొచ్చేశాయి. మళ్లీ కొత్త పథకాల రూపకల్పనకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఓటర్లను ఆకర్షించేందుకు మరిన్ని పథకాలు ప్రవేశపెట్టడమేకాక ఎన్నికలు జరిగేంతవరకు ఉన్న పథకాలు కొనసాగించేందుకు అవసరమైన నిధుల వేటలో ఆ ప్రభుత్వం ఉన్నది.ఏదిఏమైనా రెండుప్రభుత్వాలు శక్తికి మించిన అప్పులే చేశాయి. ఇప్పటికే వేలాదికోట్ల రూపాయలు వడ్డీరూపంలో చెల్లిస్తున్నారు.అటు ప్రాజెక్టులు ఇటు పేదలకు ఇళ్లనిర్మాణంతోపాటు సంక్షేమ కార్యక్రమాలు, పథకాలు అమలు చేయాలంటే లక్షలాది కోట్లు అవసరం ఉంటుంది. ఆ స్థాయిలో నిధులు సమకూర్చడం ఇప్పటి పరిస్థితుల్లో సాధ్యమయ్యేపనికాదు.అప్పులు తేవడంపన్నులువేయడం తప్పమరో మార్గంలేదు. ఇప్పటికే అప్పులు తేవడంలో పరాకాష్ఠకు చేరుకున్నారు. ఆదాయంపెంచుకునేందుకు మిగిలింది ఇక పన్నులే.ఇప్పటికే పెంచిన పన్నులు ప్రజాజీవితాలను దుర్భరంచేస్తున్నాయి. ధరలు విపరీతంగా పెరిగాయి. ఏ రకంగా చూసినా తెలుగు రాష్ట్రాల్లో ఆర్థిక పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. ఇప్పటికైనా పాలకులు ఆర్థికవిధానాలపై ఆత్మపరిశీలన చేసుకోవాలి. ప్రభుత్వానికి ఆదాయం తెచ్చిపెట్టే ముఖ్యమైన ప్రభుత్వశాఖల్లో సమర్థులు, నిజాయితీపరులైన అధికారులను నియమించి కట్టుదిట్టంచేస్తే రెవెన్యూ రాబడిమరింత పెరిగే అవకాశం ఉందని ఆర్థికనిపుణులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. దీంతోపాటు పొదుపుగురించి అన్నిస్థాయిల్లో ఆలోచించాలి.అప్పులు చేయడంకంటే అనవసరపు ఖర్చులుతగ్గించుకొని నిర్మాణాత్మకమైన అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలి.

జీవించడం వల్ల గొప్పగా ఏదీ గణనలోకి రాదు. కాని మన అల్పకాలపు జీవితంలో మనం ఏం చేశాం అన్నదే గణనలోకి వస్తుంది.



నెహ్రూ

మీలో మార్పు రావడం అన్నది ఎంత కఠినమైన విషయమో తెలుసుకోండి. అప్పుడు ఇతరుల్ని మార్చడం అన్నది ఎంత కష్టమైనదో తెలుస్తుంది.



జాకబ్ బ్రైట్

## ప్రజావాక్కు



### సెకండరీ గ్రేడ్ టీచర్లకు పదోన్నతులేవి?

రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, మండల పరిషత్తు ఎయిడెడ్ పాఠశాలలో పనిచేస్తున్న లక్షలాది సెకండరీ గ్రేడ్ టీచర్లు అనేకసంవత్సరాలుగా పలుసమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారు. ప్రమోషన్లు లేక సెకండరీ గ్రేడ్ టీచర్లు అదేగ్రేడ్‌లో పదవి విరమణ పొందుతున్నారు. ప్రతి పిఆర్‌సిలో కూడా వేతనస్థిరీకరణలో భారీవ్యత్యాసం వల్ల తీవ్రమైన నష్టం జరుగుతున్నది. ఎన్నికల విధులు, జనాభా లెక్కల విధులు నిర్వహించినా ప్రభుత్వం నుండి వచ్చే రెమ్యునరేషన్ తక్కువ, ప్రాథమిక స్థాయిలో చిన్న పిల్లలతో అక్షరాలు రాయించి, వల్లె వెయించి గొంతుపోయేలా అరచి రోగాలబారినపడుతున్నారు. ఏ టీచర్‌కి అయినా పదోన్నతి గుర్తింపు ఇస్తుంది. టెట్‌అనే నిబంధన పెట్టడం వల్ల వీరికిపదోన్నతి రావడంలేదు. టెట్ మాత్రమే అడ్డుగా మారింది.కొత్త ప్రభుత్వం తక్షణమేస్పందించి పరీక్ష లేకుండా నేరుగా అర్హతలున్న వారికి పదోన్నతులు కల్పించాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### ఆరు గ్యారంటీలు

ఢిల్లీ నుంచి పెద్ద మొత్తంలో నిధులను తెప్పించి తెలంగాణను ఆర్థికంగా ఆదుకోవలసిన బాధ్యతరాష్ట్రానికి చెందిన బిజెపి నాయకులపై ఉంది. కాని వారు ఆ పని చేయడం లేదు.ఆరుగ్యారంటీల అమలుకు కావలసిన నిధులను కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కడి నుండి తెస్తుందని ప్రశ్నిస్తున్నారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వాన్ని అదే పనిగా విమర్శిస్తున్నారు.వీరితీరు గర్హనీయం.ప్రజలకు ఉపయోగపడే పనులు ఎవరుచేస్తున్నా సమర్థించాలి.చేతనైన సాయం చేయాలి.

-ఎమ్.ఎస్.శర్మ, హైదరాబాద్

### ఇదంతా భక్తేనా?

ఉమ్మడి ఈ మధ్యకాలంలో దేవుళ్లు, ఆలయాల వంటి విషయాలలో రాజకీయ నాయకుల పెత్తనం ఎక్కువగా కనిపిస్తోంది. వాళ్లు లేకుండా ఏదీ జరగడం లేదు. దేవుడికి సంబంధించిన కార్యక్రమాలన్ని వాళ్ల చేతుల మీదుగానే జరుగుతున్నాయి. అర్చక స్వాములు, స్వామిజీలు, ఆధ్యాత్మికవేత్తలు చేయవలసిన పనులను కూడా రాజకీయ నాయకులే చేస్తున్నారు. అయితే దైవకార్యాల్లో రాజకీయనాయకులు జోక్యం చేసుకోవటమన్నది అంత మంచిదికాదు. ఎవరు చేసే పనులు వారే చేయాలి.

-మిథునం, హైదరాబాద్

### అప్పుల సవాల్

తినడానికి తిండి లేదు గాని మీసాలకు సెంటు అన్న చందంగా ఉండేది గత ప్రభుత్వం తీరు. నిబంధనలకు తిలోదకాలిచ్చి ఆదాయానికి మించి ఖర్చులు పెట్టి అప్పులు తెచ్చి ప్రజల తలపై మోయలేనంత బరువు పెట్టింది. ప్రభుత్వం ఖజానా ఖాళీచేసి కొత్తగాఏర్పడిన తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వ మెడలో మోయలేని అప్పులమాల వేసింది. అప్పులఊబి నుండి బయటపడే మార్గాలు అన్వేషించాలి. ప్రభుత్వ యంత్రాంగాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థిక క్రమశిక్షణ పాటించాలి. అప్పుడే ఆరు గ్యారంటీలకు గ్యారంటీ ఉంటుంది. సంక్షేమ పథకాలు అర్హత ఉన్నవాళ్లే లబ్ధి పొందాలి. గతంలో ప్రభుత్వం చేసిన తప్పులు చేయకుండా నిర్దిష్ట నిర్మాణాత్మక ప్రణాళికతో ఆచి తూచి అడుగులు వేస్తూ సుపరిపాలన సాగించాల్సిన బాధ్యత కొత్త ప్రభుత్వంపై ఉంది. ప్రతిపక్షాలు వేలెత్తి చూపే అవకాశం ఇవ్వకుండా అన్ని కోణాల్లో రాష్ట్ర అభివృద్ధి సాధించినప్పుడే తీసుకున్న బాధ్యతకు న్యాయం చేకూర్చినవారవుతారు.

-పూసాల సత్యనారాయణ, హైదరాబాద

### అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ఠ

ప్రపంచంలో ఏ జాతీయ,అంతర్జాతీయ రాజకీయ నాయకునికి, ఏ దేవునికి లేనన్ని లక్షలాది నిలువెత్తు శిలావిగ్రహాలు బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌వి దేశ, విదేశాల్లో ప్రతిష్ఠించారు. లక్షలాది సంఘాలు ఆయన పేరుతో వెలిశాయి. కొంతమంది సంఘసంస్కర్తలు మేధావులు బహుముఖ ప్రజ్ఞాశాలి విలువలు తదుపరి ప్రజలకు, పాలకులకు తెలిసి రావాలి. అంబేద్కర్ గారికి ప్రజాదరణ ప్రబలంగా ఉన్నదని చెప్పడానికి మనదేశంలో ఉన్న ఆయన విగ్రహాలే తార్కాణం. ఇప్పటికి అంబేద్కర్ విగ్రహం మీద దాడులు జరుగుతూనే ఉన్నాయి.

-పి. సిద్ధార్థ, విశాఖజిల్లా

### గ్రంథాలయాలపై దృష్టి పెట్టండి

రాష్ట్రంలో ఉన్న పలు జిల్లా కేంద్ర, శాఖా గ్రంథాలయాల పరిస్థితి పాఠకుల్లో గుబులు పుట్టిస్తోంది. శిధిలావస్థలో కొన్ని గ్రంథాలయాలు ఉన్నాయి. బోర్డు సీలింగ్ ఊడటంతో పాఠకులు భయాందోళనలకు గురవుతున్నారు. మరుగుదొడ్లు నిర్మించాలి. పోటీ పరీక్షలకు ఉపయోగపడే న్యూ సిలబస్ పుస్తకాలు అందుబాటులో ఉండేలా, సరిపడే సిబ్బంది ఉండేలా ప్రభుత్వ అధికారులు స్పందించి గ్రంథాలయాల అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవాలి.

-తూలుగు రమణారావు, అక్కరాపల్లి

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# ఉన్న ఉపాధిని ఉరితాడుగా మార్చొద్దు

**తలతాకట్టుపెట్టి అప్పోసొప్పో చేసి పెట్టుబడిపెట్టి ఫలితం పొందలేక రుణ భారంతో కృంగిపోతూ ఇల్లుగడవక,అప్పుపుట్టక దేశంలో ఎన్నికోట్ల కుటుంబాలు హృదయవేదనతో ఆత్మాభిమానం చంపుకొని అవమానాలు భరించి జీవచ్ఛవంలా బతుకువెళ్లదీస్తున్నాయో చెప్పలేం. పాలకులు రైతుల విషయంలో మనస్సు పెట్టి ఆలోచించాలి.ఇతరత్ర ఎంతటి అభివృద్ధి సాధించినా మనిషి జీవనానికి ఆహారం తప్పనిసరి అనే విషయాన్ని విస్మరించరాదు. ఇంతపెద్ద జనాభాకు కావాల్సిన పంటలు రైతుల 'చెమట' పుణ్యమేనని గుర్తుంచుకోవాలి. రైతులు ఆత్మవిశ్వాసం కోల్పోవడం ఏ కోణంలో చూసినా దేశానికి క్షేమంకాదు. వారికున్న ఏకైకఉపాధి వారిపాలిట మృత్యువుగా పరిణమించకుండా చూడాల్సిన బాధ్యత అందరి నాయకులపై ఉంది.**

దామెర్ల సాయిబాబ

విశ్వాసం వ్యక్తికి అద్భుతమైన ఉత్తేజాన్ని ఇస్తుంది. కార్యోన్ముఖున్ని చేస్తుంది.ఎన్ని అపజయాలు ఎదురైనా, మరెన్ని ఎదురుదెబ్బలు తగిలినా విశ్వాసం ఉన్నవ్యక్తి తొణకడు, బెనకడు, బెదరడు ముందుకు సాగిపోతూనే ఉంటాడు. అదే వ్యక్తి విశ్వాసనం సన్నగిల్లితే ఏ చిన్న ఎదురుదెబ్బతగిలినా తట్టుకోలేడు. తనుకుతానుగా సమిధైపోతాడు. అందుకే విశ్వాసం అనేది మానవజీవన పోరాటంలో ఎంతో ముఖ్యమైంది. ఆ విశ్వాసం దెబ్బతినే అన్నంపెట్టే అన్నదాతలే ఆత్మగౌరవం చంపుకోలేక తమను ఆదుకునేవారు మరెవరూ లేరనే నిరాశానిస్పృహలతో తమలోతాము కృంగికృశించి మరో గత్యంతరం లేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఒకరు కాదు, ఇద్దరు కాదు యేటా వేల సంఖ్యలో దేశవ్యాప్తంగా ఆత్మాహుతైపోతున్నారు. విత్తినప్పటి నుంచి విక్రయించేవరకు రైతులకు అన్నీ సమస్యలే, కష్టాలే. రైతు సంక్షేమమే తమ ధ్యేయమని పదేపదే చెప్పుకునే పార్టీలు, నాయకులు అధికారంలోకి రావడంతో వాటిని మరిచిపోవడం ఆనవాయితీ అయిపోయింది. ఎన్నికల ముందు చెప్పున్న మాటలు, చేస్తున్న వాగ్దానాలు పదవిలోకి వచ్చిన తర్వాత పట్టించుకోరనే విషయం రైతులకు కూడా తెలుసు. వేదిక లెక్కి తాము ఇస్తున్నహామీలు అధికారంలోకి వస్తే అందులో కొన్ని సంపూర్ణంగా అమలు చేయలేమనే విషయం కూడా నాయకులకు తెలియంది కాదు. గత ఏడున్నర దశాబ్దాల నుంచి ఈ తంతు జరుగుతూనే ఉంది. తమను ఇలా ఎంతకాలం మోసంచేసినా రైతులు తమలో తాము కుంగిపోవడం తప్ప నోరు విప్పరు. బాధ కలిగినప్పుడు ఏడిస్తే కొంత ఉపశమనం లభిస్తుందంటారు.అందుకే ఎవరైనా మృతిచెందినప్పుడు వారి ఆత్మీయులు ఏడుస్తుంటే ఆపకుండా ఏడ్వనిస్తారు. దీంతో వారికి కొంత బాధ, భారం తగ్గినట్లు భావం కలిగి ఊరట చెందుతారు. అలాగే మరికొన్ని సందర్భాల్లో బాధ, నష్టం కలిగించిన వారిపై ఆగ్రహం కట్టలు తెంచుకుంటుంది. వారిని తిట్టడమోలేక కొట్టడమో లేక వారికి రెట్టింపు నష్టం చేయడంతో కొందరు సంతృప్తి చెందుతారు. అలాంటి ప్రతీకార చర్యలు తీసుకోలేనివారు నిస్సహాయక స్థితిలోఉన్నప్పుడు మళ్లీ రోదనే శరణ్యం. ఈ ఏడుపుల ద్వారా తాత్కాలిక ఉపశమనం పొందినా సమస్య పరిష్కారం మాత్రం కనుచూపుమేరలో కన్పించని పరిస్థితి నెలకొంటే ఆత్మహత్యలవైపు మొగ్గుచూపుతుంటారు. తెలుగు రాష్ట్రాల్లోనే కాదు దేశవ్యాప్తంగా రైతుల పరిస్థితి అలాగే ఉంది. ప్రకృతి పెట్టే ఇక్కట్లు కొన్నిఅయితే తోటి మానవుడు పెడుతున్న బాధలు మరికొన్ని. ప్రకృతి సిద్ధంగా వస్తున్న ఇబ్బందులు ఎదుర్కొనేందుకు కొంతవరకు మానసికంగా సిద్ధపడుతున్నారు. అందులో భాగంగానే తుఫాను, వరదలు బీభత్సాలు కరవు, కాటకాలతో వచ్చే బాధలను కొంతవరకైనా మోయగలుగుతున్నారు.కానీ తమకు సేవ చేస్తామంటూ, తమ సేవకులమంటూ తోటి మనుషులు చేస్తున్న దగాను భరించలేకపోతున్నారు. అలాగని వారిని ఎదిరించి నిలదీయలేకపోతున్నారు. నకిలీ, నాసిరకం విత్తనాలతో మోసపోయి పెట్టిన పెట్టుబడి సర్వం కోల్పోయినప్పుడు ఆగ్రహావేశాలు ఆపుకోలేక బాధ్యులైన వారిని నిలదీస్తే దాడి చేయడానికి వచ్చారని కేసులు పెట్టి పోలీసులకు పట్టిస్తారనే భయంతో ఏమీ చేయలేని నిస్సహాయక స్థితిలో మౌనవేదనకు గురవుతున్నారు. రైతులను ఇలా నకిలీ,నాసిరకం విత్తనాలతో పూర్తిగా ముంచిన దళారులను పాలకులు చేతలతో కట్టడి చేయలేకపోతున్నారు.ఇక అమ్ముకోవడానికి మార్కెట్‌కు తీసుకుపోతే దళారులు ఒక రింగ్‌గా ఏర్పడి ధరలను నియంత్రిస్తున్నారు. మొన్న ఖమ్మం మార్కెట్లో మిర్చిధర క్వింటాలుకు ఇరవైమూడు వేల రూపాయల వరకు ఉన్నా పది, పదిహేను మంది రైతుల వద్ద ఆ ధరకు కొని మిగిలినవి అన్నీ పధ్నాలుగు నుంచి పదిహేడు వేలకు తగ్గించారు.

**ఒక్క మాట**

అందుకు ఏవో కారణాలు చెప్తారు. రైతులు మోసపోకుండా కాపాడాల్సిన అధికారగణం అక్కడ మౌనప్రేక్షకులుగా ఉండిపోయారు. వ్యవసాయశాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు విషయం తెలుసుకొని అక్కడికి వచ్చి రైతులను దగా చేస్తే తాట తీస్తామని హెచ్చరించి మరీ వెళ్లారు. కానీ ఆయన వెళ్లిన తర్వాత అదేపరిస్థితి.అక్కడే కాదు మార్కెట్ మాయాజాలంలో తరుగు అని,కమిషన్‌లు అని రకరకాలుగా రైతుల దోపిడీకి గురవుతున్నా నిర్దిష్ట చర్యలు లేవనే చెప్పొచ్చు. కొన్ని సందర్భాల్లో కోసిన కూళ్లు, రవాణా ఖర్చులు కూడా రాని పరిస్థితులు ఎదురై, కళ్లముందు జరుగుతున్న దోపిడీ, అన్యాయాన్ని నిలదీసే క్రమంలో ఆగ్రహావేశాలు అదుపుతప్పి అన్నదాతలు రోడ్డెక్కితే బేడీలువేసి జైళ్లకు పంపేసందర్భాలు కూడా ఉన్నాయి. ఇక గ్రామీణ ఉపాధిహామీ పథకం ఏ మేరకు ఉపయోగపడిందో ఏమోకానీ వ్యవసాయాన్ని తీవ్ర సంక్షోభంలోకి నెట్టింది. కూలీల కొరత గతంలో ఎన్నడూ లేనంతగా తీవ్రరూపం దాల్చింది.ఇటీవల కాలంలో కోతులు, పందుల బెడద తీవ్రమైంది. వేలాది ఎకరాల్లోని పంటలు ధ్వంసం అయిపోతున్నాయి. రైతులకు ఏమిచేయాలో దిక్కు తోచడం లేదు. ఇలా ఒకటేమిటి అన్నికోణాల నుంచి రైతులకు అన్నిరకాల బాధలు ఎక్కువ కావడంతో రైతులు తమలో తాము కుమిలిపోతున్నారు. చివరకు ఆనాటి పెద్దలు చెప్పిన ఏడుపులు కూడా వారికి ఉపశమనం కలిగించలేకపోతున్నాయి. ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు.దేశవ్యాప్తంగా జాతీయనేర రికార్డుల ప్రకారం 1995 నుంచి 2016 వరకు మూడు లక్షల ముప్పైమూడువేలకుపైగా అన్నదాతలు ఆత్మహత్యలు చేసుకున్నారు. 2019లో 10వేల280 మందికి పైగా బలవన్మరణాలకు పాల్పడ్డారు. ఇవి కేవలం ప్రభుత్వ లెక్కలే.అనధికారికంగా చూస్తే మరెన్నో ఉన్నాయి.ఇక ప్రభుత్వపరంగా ఏమీ చేయడంలేదని చెప్పడంలేదు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల సంక్షేమం కోసం ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నారు. కానీ అవిఆశించిన మేరకు రైతులకు మేలు చేకూర్చలేకపోతున్నాయి. కొన్నిసందర్భాల్లో చెప్పేమాటలకు, చేతలకు పొంతన లేకుండాపోతున్నది. కేంద్ర ప్రభుత్వం ఆ మధ్య మూడు వ్యవసాయ చట్టాలను తీసుకు వచ్చింది. రైతుల్లో అనుమానాలు పొడచూపాయి. కొత్త చట్టాల వల్ల రైతుల ప్రాధాన్యత తగ్గిదళారుల ప్రాముఖ్యత పెరుగుతుందనేది వారివాదన.ఇది కేవలం కార్పొరేట్ సంస్థలకు అప్పచెప్పేందుకే ఒక వ్యూహంప్రకారం ఈ సంస్కరణలు తీసుకు వచ్చారని వారి ఆరోపణలు.అందుకే ఈ మూడు చట్టాలను రద్దు చేయమని కోరుతూ దాదాపు రెండులక్షల మందికిపైగా రైతులు యేడాదికిపైగా దేశరాజధాని ఢిల్లీకి మూడువైపులుగా నిరసనలు కొనసాగించారు. దేశవ్యాప్తంగా రైతులేకాక ఇతర సంఘటిత రంగాలు వారికి మద్దతు ప్రకటించాయి. ఈ నిరసనల్లో వందలాది మంది మరణించారు.ఒక దశలో నిరాశ చెందిన ఒక రైతు తనచావుతోనైనా పరిస్థితి మారుతుందనే ఆశతో ప్రాణాలు విడుస్తున్నట్లు ఒక లేఖరాసిపెట్టి ఉరివేసుకున్నాడు.ఇటీవల కాలంలో రైతులు అన్నిరోజులు అంత పట్టుదలగా ఉద్యమం చేయలేదనే చెప్పొచ్చు. బ్రిటీష్ పాలకుల చర్యలకు నిరసనగా 18వ శతాబ్దంలో మొట్టమొదటి సారిగా రైతు ఉద్యమించాడు. ఆనాడు బ్రిటీష్ ప్రభుత్వం మూడు చట్టాలు తీసుకువచ్చింది. ఆ చట్టాలకు వ్యతిరేకంగా 1907లో 'ఫగ్డి సంబల్ జట్టా' పేరుతో పెద్ద ఉద్యమం జరిగింది. తలపాగ సిక్కుల ఆత్మగౌరవానికి గుర్తు. దానిని భద్రంగా కాపాడుకోవాలని నినాదంగా సాగిన ఆ ఉద్యమం బ్రిటీష్ ప్రభుత్వం చట్టాలను రద్దు చేసేవరకు చల్లారలేదు. ఆ తర్వాత 1930 ప్రాంతంలో కరెంటు, నీటి బిల్లులు మాఫీచేయాలని తదితర 35డిమాండ్లతో ఢిల్లీని చుట్టుముట్టిన రైతుల ఉద్యమానికి తలొగ్గిన ఆనాటి బ్రిటీష్ ప్రభుత్వం అధికశాతం డిమాండ్లను అంగీకరించింది. ఎట్టకేలకు మొన్న కేంద్ర ప్రభుత్వం కూడా తమ చట్టాలను రద్దు చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇక ఐదేళ్లలో రైతుల ఆదాయాన్ని రెట్టింపుచేస్తామని కేంద్ర పెద్దలు ఇచ్చిన హామీలు కాగితాలకే పరిమితమైపోయాయి.ఆదాయం రెట్టింపు సంగతిదేవుడెరుగు పెట్టుబడి మాత్రం మూడునాల్గింతలు పెరిగిపోయింది. ఏదిఏమైనా తలతాకట్టుపెట్టి అప్పోసొప్పోచేసి పెట్టుబడిపెట్టి ఫలితం పొందలేక రుణభారంతో కృంగిపోతూ ఇల్లుగడవక, అప్పుపుట్టక దేశంలో ఎన్ని కోట్ల కుటుంబాలు హృదయవేదనతో ఆత్మాభిమానం చంపుకొని అవమానాలు భరించి జీవచ్ఛవంలా బతుకువెళ్లదీస్తున్నాయో చెప్పలేం. పాలకులు రైతుల విషయంలో మనస్సు పెట్టి ఆలోచించాలి. ఇతరత్ర ఎంతటి అభివృద్ధి సాధించినా మనిషి జీవనానికి ఆహారం తప్పనిసరిఅనే విషయాన్ని విస్మరించరాదు. ఇంతపెద్ద జనాభాకు కావాల్సిన పంటలు రైతుల 'చెమట' పుణ్యమేనని గుర్తుంచుకోవాలి. రైతులు ఆత్మవిశ్వాసం కోల్పోవడం ఏ కోణంలో చూసినా దేశానికి క్షేమంకాదు. వారికున్న ఏకైక ఉపాధి వారిపాలిట మృత్యువుగా పరిణమించకుండా చూడాల్సిన బాధ్యత అందరి నాయకులపై ఉంది. ●

# ఇంధన పొదుపుపై అవగాహన అవసరం

రామ కిష్టయ్య సంగనభట్ల

మండించినప్పుడు శక్తిని ఉత్పత్తి చేసే పదార్థాన్ని ఇంధనం అంటారు. ఇంధనం వాడకం నిత్యకృత్యం. వాహనాలు నడవడానికి విద్యుత్ ఉత్పత్తి చేయడానికి, వంట చేయడానికి ఇలా ఇంధనం ఎన్నో రకాలుగా ఉపయోగపడుతున్నది. ఇష్టారాజ్యంగా ఇబ్బడిముబ్బడిగా ఇంధన వనరుల వినియోగం భవిష్యత్ అవసరాలను ప్రశ్నార్థకంగా మారుస్తున్నది. ఈ నేపథ్యంలో ఇంధన వనరుల రక్షణ అనివార్యంగా ప్రతిఒక్కరి బాధ్యతగామారింది.అవసరాలకు మించి వినియోగించేస్తూ, పొదుపుపై అదుపులేకుంటే భవిష్యత్తు అంధకారమే. అందుకే సంప్రదాయేతర ఇంధన వినియోగం ప్రత్యామ్నాయ మార్గంగా చేసుకోవాల్సిన సమయం ఆసన్నమైంది.శక్తిరహితంగా ఏపనీ సాధ్యం కాదు. అందుకు తగిన సాధనం ఇంధనమే. ఇంధనంలేకుండా ఒక్కక్షణం కూడా గడవదంటే అతిశయోక్తికాదు. నీరు,పెట్రోల్, డీజిల్,బొగ్గు, విద్యుత్, కట్టెపుల్లలు సహాఎన్నో రకాల ఘన, ద్రవ, వాయు ఇంధనాలు, యురేనియం, థోరియం వంటి అణురసాయన ఇంధనాలు మనకు నిత్యజీవితంలో ఇంధనాలుగా ఉపయోగపడుతున్నాయి. అలాంటి ఇంధనాలే లేకపోతే ముందు ముందు ఇబ్బందికర పరిస్థితులు నెలకొంటాయి. ఇబ్బడి ముబ్బడి ఇంధన వనరుల వినియోగం భవిష్య అవసరాలను ప్రశ్నార్థకం చేస్తోంది. ఈనేపథ్యంలో ఇంధన వనరుల రక్షణ ప్రతి ఒక్కరిబాధ్యతగా మారింది. జనాభా రోజురోజుకూ భారీగా అడ్డూ అదుపు లేకుండాపెరుగుతున్నది. జనాభా పెరుగుదలతోపాటే పెట్రోలు, డీజిల్, గ్యాస్ విద్యుత్ వంటి ఇంధన వనరుల వినియోగం విపరీతంగా పెరుగుతోంది. రానురాను ఇంధనాలు సరిపోవని క్లిష్టతర పరిస్థితులు రాబోతున్నాయి. ఒక రకంగా దేశ ఆర్థిక పరిస్థితులను ప్రభావితం చేసే పారిశ్రామిక రంగ ప్రగతిని నిర్దేశించేవి ఇంధన వన రులు. అందుకే అభివృద్ధి చెందుతున్న దేశంగా మనదేశంలో ఇంధన వనరుల వినియోగం ఇటీవల కాలంలో విపరీతంగా పెరిగింది.ఫలితంగా సంప్రదాయ ఇంధనవనరులు హరించుకుపోతున్నాయి. ఇలాంటి ఇంధన వనరులను రక్షించడమే నేడు ప్రధాన కర్తవ్యంగా మారింది. సాంప్రదాయ ఇంధన వనరులను విపరీతంగా వినియోగిస్తే ప్రమాదం తప్పదు. ప్రస్తు తం మన చేస్తున్న వృధా, భవిష్యత్తు తరాలకుఅంధకారాన్ని మిగులుస్తుంది.దీనికి మనమే బాధ్యత వహించాలి. అందు కోసం సాంప్రదాయేతర ఇంధన వనరులైన సౌర, పవన, టైడల్ విద్యుత్ వనరులపై ఆధారపడాలి. పెట్రోల్, డీజిల్ గ్యాస్‌లకు బదులుగా బయో ఇంధన వనరులను, బయోడీ జిల్, బయోగ్యాస్ వంటి ఇంధన వనరులపై ఆధారపడడం వల్ల భవిష్యత్తు తరాలకు మేలు చేసినవారం అవుతామని ఇకనైనా గ్రహించాలి.పునరుత్పాదక ఇంధన పథకాలకు కేంద్ర ప్రభుత్వం ఇటీవల కాలంలో విశేష కృషి చేస్తున్నది. స్వచ్ఛమైన శిలాజ ఇంధనాలను, పర్యావరణహితమైన ఇంధనాలను తగిన పరిమాణంలో అందుబాటు యోగ్యంగా ఉండేలా చూడటానికి ప్రాధాన్యం ఇస్తున్నది. దేశంలో సులభతర వాణిజ్య నిర్వహణకు ఎంతో చేయూత అందిస్తున్నది. స్వదేశీ, విదేశీ పెట్టుబడిదారులకు సదుపాయంగా ఉండేలా అన్ని మంత్రిత్వశాఖల్లో ప్రాజెక్టు అభివృద్ధి విభాగాలను విదేశీ ప్రత్యక్ష పెట్టు బడుల విభాగాలను ఏర్పాటు చేసింది. ఇంధన పేదరికాన్ని అంతం చేసే దిశగా, స్వచ్ఛమైన శిలాజ ఇంధనాలను, పర్యావరణ హితమైన ఇంధనాలను తగిన పరిమాణంలో అందుబాటులో ఉంచుకోవడానికి మార్గనిర్దేశనం చేస్తున్నది. అన్ని ఇంధన వ్యవస్థల్లో డిజిటల్ సృజనాత్మక పరిజ్ఞానాన్ని ప్రోత్సహిస్తుంది. ●

# అంగన్‌వాడీల సమ్మెపై ఎస్మా ప్రయోగమా?

చిమ్మె.జాన్ బర్నబాస్

గత నలభై రోజుల నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అంగన్‌వాడీ కార్యకర్తల, సహాయకుల సమ్మె కొనసాగుతోంది. ప్రస్తుత పరిస్థితుల్లో ఇప్పుడు ఇస్తున్న జీతాలు తమకు సరిపోవడం లేదనీ, తమకు పనికి తగిన వేతనం చెల్లించాలనీ, కనీస వేతనం రూ. 26వేలు చెల్లించాలని అంగన్‌వాడీ టీచర్లు అన్ని జిల్లాల కేంద్రాల్లో,రాష్ట్ర రాజధాని ప్రాంతంలో శిబిరాలు వేసుకొని ధర్నాలు కొనసాగిస్తున్నారు. అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం వారి డిమాండ్ల పరిష్కారానికి మొగ్గుచూపకపోగా, వారి పట్ల క్రూరంగా వ్యవహరిస్తూ వారిపై 'ఎస్మా'ను ప్రయోగిస్తున్నట్లు జి.ఒ.నెం.2, 06.01.2024ను ప్రకటించింది. ఈ జి.ఓ పట్ల అంగనవాడీ కార్యకర్తల, సహాయకుల సంఘాలు ఏమాత్రం బెదరకుండా ప్రభుత్వానికి వ్యతిరేకంగా మరింత నిరసనను తెలియస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం ప్రకారం తెలంగాణ ప్రభుత్వం ఇచ్చే జీతం కన్నా రూ.1000 అదనంగా ఇస్తానని చెప్పినట్లు అంగన్ వాడీ సంఘాలు గుర్తు చేస్తున్నప్పటికినీ, ఇంతవరకూ రాష్ట్ర ప్రభుత్వ వైఖరిలో ఏ మాత్రం మార్పులేదు.ఈప్రభుత్వం అంగన్‌వాడీలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాయి. అంతేకాకుండా గతంలో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును కూడా ఈ సంఘాలు ఉటంకిస్తున్నాయి. 2022 సంవత్సరం ఏప్రిల్‌నెలలో భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు, అంగన్‌వాడీ కార్యకర్తలను ఉద్యోగులుగా పరిగణిస్తూ గ్రాట్యుటీ చెల్లింపు చట్టం 1972 ప్రకారం అర్హులని పేర్కొంది. సర్వీసులో ఉన్నప్పుడు మరణించిన కార్మికుల కుటుంబ సభ్యులకు కూడా అంగన్‌వాడీ సిబ్బంది 'ఉపాధి'ని కోరుకుంటున్నారు. వారికి ఆరోగ్యబీమా వర్తింప చేయాలని కోరుతున్నారు. పిల్లలు, గర్భిణీ స్త్రీలు, పాలిచ్చే తల్లులకు పౌష్టికాహారాన్ని అందించడానికి 'సమీకృత శిశు అభివృద్ధి సేవల సంస్థ' కింద సంక్షేమ కార్యక్రమం, వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ కోసం బడ్జెట్, రేషన్ మొత్తాన్ని కూడా పెంచాలని అంగన్‌వాడీ సంఘాలు కోరుతున్నాయి. అంగన్‌వాడీలకిచ్చే వంటగ్యాస్ ఖర్చును ప్రభుత్వమే భరించాలని,అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారులకు ఏకరూప దుస్తులు ఇవ్వాలని కూడా కోరుతున్నారు. చాలా అంగన్‌వాడీ కేంద్రాలకు ప్రభుత్వ భవనాలు లేవు. కొన్ని నిర్మాణంలో ఉన్నాయి. వాటన్నింటినీ వెంటనే పూర్తి చేసి, మౌలిక వసతులు కల్పించాలని అంగన్‌వాడీ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. అంగన్‌వాడీలపై 'ఎస్మా' చట్టాన్ని ప్రయోగించడం పిచ్చుకపై బ్రహ్మాస్త్రం ప్రయోగించినట్లయింది. వారి డిమాండ్లను పరిష్కరించే దిశగా ప్రభుత్వం ఆలోచించకుండా ఉద్యమకారులను అణచివేయడానికి 'అత్యవసర సేవల నిర్వహణ చట్టం -ఎస్మా'ను తీసుకొని వచ్చింది.అంటే అంగన్‌వాడీలను ఈ ప్రభుత్వం అత్యవసర సర్వీసులుగా భావిస్తున్నదని అర్థంచేసుకోవాలి. ప్రజల దైనందిన జీవితా



నికి అత్యవసరమని ప్రభుత్వం భావించే ఏ సేవ అయినా అత్యవసర సేవగా భావించి ఆయా సేవలకు సంబంధించి ఎస్మా వర్తిస్తుందని ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేయవచ్చు. ప్రధానంగా నీటి సరఫరా, ఆస్పత్రులు,పారిశుధ్యం,రవాణా, తంతి తపాలతోపాటు పెట్రోలు, బొగ్గు, విద్యుత్, ఉక్కు, ఎరువులు వంటి వనరుల ఉత్పత్తి,రవాణా పంపిణీ సేవలన్నింటికీ దీనిని వర్తింపచేయవచ్చు.బ్యాంకింగ్,ఆహార ధాన్యాలు, ఆహార పదార్థాల పంపిణీ వంటి వాటన్నింటికీ దీనిని వర్తింపచేయవచ్చు.2013 జాతీయ ఆహారభద్రతా చట్టంలోని సెక్షన్ 39కింద గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు అనుబంధ పౌష్టికాహారం సంవత్సరంలో 300రోజులపాటు అంగన్‌వాడీ సెంటర్ల ద్వారా అందించాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందని తెలిపింది. ఆ విభాగంలో పని చేస్తున్నారు కనుక అంగన్ వాడీలు, అత్యవసర సర్వీసుల కిందకు వస్తారని పేర్కొంది. ఎస్మా చట్టం ప్రకారం సమ్మెను నిషేధిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. ఈ ఆదేశాలను ఉల్లంఘిస్తూ సమ్మె చేసేవారిని ఉద్యోగాల నుంచి తొలగించే అధికారం ప్రభుత్వానికి ఉంటుంది. సమ్మెలో ఉన్నవారిపై ప్రాసిక్యూషన్‌కు అవకాశం ఉంటుంది. సమ్మె చేసిన వారికి, సమ్మెకు సహకరించిన వారికి జైలు శిక్ష ఉంటుంది.ఇటువంటి కఠిన నిబంధనలున్న చట్టాన్ని మహిళలపై ప్రయోగించడం విచారకరం. అంతేకాకుండా సమ్మె చేసిన కాలానికి అంగన్‌వాడీ కార్యకర్తల, సహాయకారుల వేతనంలో కోత విధించింది ఈ ప్రభుత్వం. నవంబర్ 21 నుండి డిసెంబరు 21 వరకు ఒక క్యాలెండర్ నెలగా పరిగణిస్తారు.దాని ప్రకారం అంగన్‌వాడీలకు వేతనాలు చెల్లింపులుంటాయి.అంగన్‌వాడీలు నవంబర్ 21 నుండి డిసెంబర్ 21 వరకు విధులు నిర్వహించారు. డిసెంబరు 12 నుండి సమ్మెలో పాల్గొంటున్నారు. కాబట్టి దాదాపుగా ఒక్కొక్క అంగన్‌వాడీ కార్యకర్తకు రూ. 3,450 తగ్గించి రూ.8,050 వేతనాన్ని వారిఖాతాల్లో జమచేసింది. అదేవిధంగా ఆయాల జీతాల్లోనూ కోత విధించింది. అంగన్‌వాడీలు గతంలో ఎస్మా చట్టపరిధిలోలేరు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా లక్షమంది అంగన్‌వాడీలు 40 రోజులుగా సమ్మె చేస్తున్నారు. జిల్లా,మండల ఐసిడిఎస్ కేంద్రాల వద్ద పెద్ద ఎత్తున నిరసనలు కొనసాగిస్తున్నారు.దీంతోప్రభుత్వం ప్రజల దృష్టిలో పలుచన అయింది. అంతేకాకుండా మున్సిపల్ కార్మికులు, సర్వశిక్షా అభియాన్ అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు కూడా తమ ఉద్యోగ భద్రత కోసం ఉద్యమ బాటపట్టారు. మున్సిపల్ కార్మికులను నయాన్నో,భయాన్నో ఒప్పించుకొని సమ్మెను విరమింపచేశారు. సర్వశిక్షా అభియాన్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు కూడా ఉద్యమాన్ని ఇటీవలే విరమించారు. గత పది సంవత్సరాలలో ఎన్నడూ ఇంత ఉధృతంగా అంగన్‌వాడీలు ఉద్యమించలేదు. రాష్ట్రవ్యాప్తంగా ఒక లక్షా 8వేలమంది అంగన్‌వాడీ కార్యకర్తలున్నారు. మంత్రులతో నామమాత్రపు చర్చలు జరుగుతున్నాయి. కానీ ఫలవంతం అవడం లేదు.ప్రభుత్వంపై నిరసన వ్యక్తం చేసే వారిని ఏదోవిధంగా లొంగదీసుకునే ప్రయత్నం ఈప్రభుత్వం చేస్తున్నది తప్పసమస్యకు పరిష్కారాన్ని కనుగొనడం లేదు. అంగన్‌వాడీ మహిళలపై ఎస్మా ప్రయోగాన్ని ప్రభుత్వం వెంటనే ఎత్తివేయాలని రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీలు డిమాండ్‌చేస్తున్నాయి.డిమాండ్‌లను పరిష్కరించడంలో ఈ ప్రభుత్వం చొరవచూపాలి తప్ప భేషజాలకు పోకూడదు. పరిస్థితులు చేయిదాటితే అది ప్రభుత్వ వైఫల్యం అవుతుంది తప్ప ఉద్యమకారులది కాదు. ●

# అమరావతి వార్త



శుక్రవారం సాయంత్రం విజయవాడలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ అనంతరం విద్యుత్‌దీపాల వెలుగుల్లో ప్రాంగణం

## ఘనంగా యోగి వేమన జయంతి

కంచికచర్ల జనవరి 19 ప్రభాత వార్త : కంచికచర్ల శాఖా గ్రంథాలయం నందు యోగి వేమన 657వ జయంతిని ఘనంగా నిర్వహించినాము. యోగి వేమన చిత్ర పటానికి గ్రేడ్-2 గ్రంథాలయాధికారి అల్లూరు రామచంద్రుడు పూలమాల వేసి నివాళులర్పించారు.వేమన జీవిత విశేషాలను తెలియజేస్తూ



ఆయన 1367 నుంచి 1478 వరకు జీవించారు. గుంటూరు జిల్లా కొండవీడు గ్రామంలో జన్మించారు. అలానే ఆయన కవిగా, వేమన పద్యాలలో నీతి ఈతరం వారిని కూడా ఆకర్షిస్తుంది. వారి సాహితీ రంగానికి చేసిన సేవలకు గుర్తుగా ఆంధ్రప్రదేశ్‌ప్రభుత్వం 2023 జనవరి 19 నుండి ప్రతి సంవత్సరం యోగి వేమన జయంతి నిర్వహిస్తుంది. అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిడిసినిర్వాహకులు ఆవల పెరయ్య, వుయ్యూరు శ్రీనివాసరావు, గ్రంధాలయ పాఠకులు పాల్గొని పుష్పాలు అర్పించి నివాళులర్పించారు.

## ఫిబ్రవరి 4న కాన్సర్‌పై పోరాట సభ

కంచికచర్ల జనవరి 19 ప్రభాత వార్త : కంచికచర్ల పట్టణంలో ది గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం కంచికచర్ల, వీరులపాడు మండలాల కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశం ముఖ్య ఉద్దేశం (హలో ఆర్‌యంపీ హలో పీయంపీ) ఫిబ్రవరి 4న చలో విజయవాడ గ్రామీణ వైద్యులు మహాసభ



(స్థలం అనుమోలు గార్డెన్స్,కామినేని హాస్పిటల్ రోడ్డు, తాడిగడప, విజయవాడ) విజయవంతం చేయాలని, ఉమ్మడి కృష్ణ జిల్లా అధ్యక్షుడు ఫెడరేషన్ కోశాధికారి కే కృష్ణమూర్తి అన్నారు. ఈ మహా సభకు13 జిల్లాల్లో ఉన్న గ్రామీణ వైద్యులు తప్పకుండా హాజరు కావాలని, ఫిబ్రవరి 4న కాన్సర్ పై పోరాట సభను సక్సెస్ చేయాలని రాష్ట్ర కార్యదర్శి యస్ జైలుద్దీన్ కోరారు. హలోఆర్‌యంపీ హలో పీయంపీ అనే పిలుపుతో ఫిబ్రవరి 4న ప్రపంచ కాన్సర్ దినోత్సవం రోజున గ్రామీణ వైద్యుల సభకు రండి. వేలాదిగా తరలిరండి అని కంచికచర్ల, వీరులపాడుమండలాల అధ్యక్షుడు ఏ శ్రీమన్నారాయణ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కృష్ణ జిల్లా అధ్యక్షుడు, ఫెడరేషన్ కోశాధికారి కే కృష్ణమూర్తి రాష్ట్ర కార్యదర్శి యస్ జైలుద్దీన్, కంచికచర్ల, వీరులపాడు మండలాల అధ్యక్షుడు ఏ శ్రీమన్నారాయణ, కార్యదర్శి యస్ కొండలరావు, ఉపాధ్యక్షుడు వసంతరావు, కమిటీ సభ్యుడు బి మోహన్‌రావు, బి వెంకట్రావు, యస్‌కే మునాఫ్, బి స్వామి మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పేదలకు అండగా తెదేపా: కోగంటి

కంచికచర్ల జనవరి 19 ప్రభాత వార్త : పేద ప్రజలకు టీడీపీ పార్టీ అన్నివిధాల ఆదుకుంటుందని టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు కోగంటి బాబు తెలిపారు, ఈ సందర్భంగా గత సంవత్సరం కంచికచర్ల మండలం మున్నలూరు గ్రామంలో ఒకేరోజు కుమారుడు, తల్లి (కొంగర నాగరాజు,



కస్తూరి)లు చనిపోయారు. ఒకేరోజు జరిగిన ఈ దుర్ఘటన ఆ కుటుంబంలో పెను విషాదాన్ని నింపింది చనిపోయిన నాగరాజుకి ఇద్దరు ఆడపిల్లలు (7, 9 సంవత్సరాల) వారి చదువు ఖర్చుల నిమిత్తం గ్రామ తెలుగుదేశం పార్టీ, కార్యకర్తల తరపున రూ.50000/- (యాభై వేల రూపాయలు) స్వర్గీయ నందమూరి తారకరామారావు గవర్ధంతి సందర్భంగా మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కోగంటి బాబు చేతుల మీదుగా అందించడం జరిగింది.

## 'తెదేపా అధికారం ఖాయం'

కంచికచర్ల జనవరి 19 ప్రభాత వార్త : రేపు జరగబోయే ఎన్నికల్లో టీడీపీ పార్టీ అత్యధిక స్థానాలలో గెలుపొంది రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఏర్పాటు చేయడం.ఖాయమని టిడిపి నాయకులు కేశినేని చిన్ని తెలిపారు. మాజీ ఏఎంసి చైర్మన్ నన్నపనేని లక్ష్మీనారాయణ వారి స్వగృహంనందు తెలుగుదేశం పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంశుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యతో కలిసి కేశినేని చిన్ని విచ్చేశారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు కేశినేని చిన్ని మీడియాతో మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో రాష్ట్రంలో తెలుగుదేశం



పార్టీ విజయబావుటా ఖాయమన్నారు. రాష్ట్రంలో 175 స్థానాలకు టిడిపి పార్టీ 165 స్థానాల్లో గెలుపొంది రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేస్తారని చిన్ని తెలియజేశారు. ఒక్క ఛాన్స్ అనేమోజులో పడి రాష్ట్ర ప్రజల మోసపోయారన్నారు. ఈ వైసీపీ ప్రభుత్వ దుష్టపాలనను తుధముట్టిచ్చేందుకురాష్ట్ర ప్రజలు ఎదురుచూస్తున్నారని కేశినేని చిన్ని అన్నారు. ఈ వైసిపి ప్రభుత్వాలు అరాచకాలను ప్రజల గమనిస్తున్నారని మొన్న నందిగామలో వైసిపి కార్యకర్త దుబాయ్ కరిముల్లా మా మాజీ శాసనసభ్యురాలు అయిన తంగిరాల సౌమ్య పై ప్రదర్శించటం తీవ్రంగా ఖండిస్తున్నామని అతనిపై పోలీస్ కేసు నమోదు చేసిన పోలీసు అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోలేకపోవడం ఏమిటి అని చిన్ని ప్రశ్నించారు. ఇంకా మూడు నెలల్లో టిడిపి ప్రభుత్వం రాబోతుందని అధికారులు పక్షపాత వైఖరిని విడనాడాలన్నారు. టిడిపి కార్యకర్తల సమిష్టి కృషితో నందిగామ నియోజకవర్గాన్ని అత్యధిక భారీ మెజార్టీతోగెలిపించుకోవడమే మా లక్ష్యం అన్నారు. అనంతరం ఏఎంసీ చైర్మన్ నన్నపనేని లక్ష్మీనారాయణ కుటుంబ సభ్యులు కేశినేని చిన్ని తోపాటు నందిగామ మాజీ శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్యను దృశ్యాలవాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు కోగంటిబాబు మాజీ ఏఎంసీ చైర్మన్ నన్నపనేని లక్ష్మీ నారాయణ గుర్రం రామకృష్ణ నన్నపనేని బుల్లిబాబు పేరకలపాడు సర్పంచ్ గొట్టుముక్కల సర్పంచ్ రాజకుమారమన్నే, సాత్విక చెన్నుపాటి ఉషారాణి గోగినేని అమర్నాథ్ ఆర్ఎస్ ప్రసాద్ మోరకొండ ఏడుకొండలు వేమా వెంకట్రావు తాడపనేని లక్ష్మణరావు గుత్త ఓంకార్ బుడ్డి సూర్య ప్రకాష్ వాసు షేక్ మస్తాన్ సుధాకర్ తెలుగుదేశం కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## గుండె జబ్బుల వైద్యంలో ఆధునిక చికిత్సలు

విజయవాడ, జనవరి 19, ప్రభాతవార్త' : గుండె జబ్బుల వైద్యంలో అందరికీ ఆధునిక చికిత్సలు అందించాలన్న లక్ష్యంతో 21 నుండి విజయాస్ రవి హార్ట్‌కేర్ సెంటర్‌ను అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు విజయ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సిఈవో డాక్టర్ జి.శరత్‌బాబు తెలిపారు. శుక్రవారం సూర్యారావుపేటలోని హాస్పిటల్లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విజయ సూపర్ స్పెషాల్టీ హాస్పిటల్ ద్వారా ఎంతోమందికి వైద్య సేవలు అందించామని, ఆందోళన కలిగించే గుండె జబ్బుల సమస్యల పరిష్కారం కోసం అన్ని వర్గాలకు అందుబాటులో అత్యున్నతస్థాయి ప్రమాణాలతో విశిష్ట నిపుణులైన డాక్టర్లచే 21న లాంచనంగా ప్రారంబిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో హాస్పిటల్ చైర్మన్ జి.వెంకట్రావ్, రేడియాలజిస్ట్ డాక్టర్ జి.ప్రశాంతి, డాక్టర్ ప్రశాంత్ ప్రభు తదితరులు పాల్గొని అవగాహన కరపత్రాన్ని ఆవిష్కరించారు.

## భక్తి ప్రపత్తులతో అజ్మీర్ ఖ్వాజాబాబా జండా గంధ మహోత్సవం

ఎ కొండూరు, జనవరి 19, ప్రభాతవార్త: భారతదేశంలోని రాజస్థాన్ రాష్ట్రంలో మక్కా అంతటి పవిత్ర పుణ్యక్షేత్రం అజ్మీర్ షరీఫ్‌లో వేంచేసివున్న హిందల్ వలీ అతాయెరసూల్ హాజరత్ సయ్యద్ ఖ్వాజా మొయినుద్దీన్ చిష్టి (ర.అ) వారి ఉర్సు జండా గంధ మహోత్స వాన్ని పురస్కరించుకుని ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం చీమలపాడు ఎఎంటికె దర్బార్‌లో అలుపెరుగని అన్నదాత, నకీబుల్ ఔలియా హజరత్ అతావుల్లా బాబా బొగ్దాది బాబా (ర.అ) వారి దివ్య ఆశీస్సులతో గురువారం రాత్రి ఈ దర్బార్‌లో జండా గంధ మహోత్సవాన్ని అత్యంత భక్తిశ్రద్దలతో ఘనంగా జరిపారు. అతావుల్లా బాబా ఆధ్యాత్మిక వారసుడు, పీఠాధిపతి, పీర్‌జాదా ఖ్వాజా మొహియుద్దీన్ షాతాజ్ ఖాదరీ బాబా ఆధ్వర్యంలో



కులమతాల కతీతంగా పాల్గొన్న వేలాది మంది భక్తులకు లంగర్ షరీఫ్ నిర్వహించారు. అతావుల్లా బాబా దర్గాలో దివ్య సమాధిని భక్తులు సందర్శించి పీఠాధిపతి వెంట చాదర్, పూలు, ఈతర్ సమర్పించి ప్రత్యేక దువా చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో ప్రముఖ వాస్తు శాస్త్ర నిపుణులు దైవజ్ఞ జిఎం జాఫర్ షరీఫ్, బొగ్దాది, తాజ్ ఖాదర్ బాబు, షిర్డిసాయి తాజ్ సేవా మందిరం నిర్వాహకులు వై.నాగమోహన్, ఉదయ్, వెంకటేశ్వరరావు (ఎరబ్బాయ్), రంగారావు, నాగేంద్రం, కోటేశ్వరరావు, మహబూబ్ బాషా, విసన్నపేటకు చెందిన అప్పికట్ల కుమార్, ఫైరోజ్ తదితరులు పాల్గొన్నారు.

### భారత లాండ్రీకేర్ విభాగానికి సరికొత్త ఆకృతి

విజయవాడ, జనవరి 19, ప్రభాతవార్త : ప్రముఖ వర్ధమాన మార్కెట్ల సంస్థ గోద్రేజ్ కన్స్యూమర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ (జిసిపిఎల్) గోద్రేజ్ ఫ్యాబ్‌ను విడుదల చేయడంతో భారతీయ లాండ్రీ కేర్ విభాగానికి సరికొత్త ఆకృతిని అందిస్తూ ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణాల్లో శ్రేష్టత కోసం కొత్త బెంచ్‌మార్క్‌ను స్థాపించడానికి సిద్ధంగా ఉందని సంస్థ పేర్కొంది.

## రాబోయే ఎన్నికల్లో బిసిల సత్తా చాటుతాం

**-- మంగళగిరి,గుంటూరు-2ల్లో బిసి సంక్షేమ సంఘం అభ్యర్థులు బరిలోకి**

**--బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేశన శంకరరావు**

మంగళగిరి, జనవరి 19,ప్రభాతవార్త : రాబోయే ఎన్నికల్లో ఖచ్చితంగా బిసిల సత్తా చూపడానికి సిద్ధంగా ఉనా న్నమని బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకరరావు పేర్కొన్నారు.బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పారేపల్లి మహేష్ అధ్యక్షతన మంగళగిరిలో నిర్వహించిన బిసి సంకల్పసభలో బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకరరావు మాట్లాడారు.బిసిల మని




చెప్పుకొని ఓట్లు వేయించుకొని గెలిచి బిసీలకు ఏమి చేయకపోగా పార్టీ నిర ్ణయం మేరకు చేయలేకపోయామని సాకులు చెప్పడం ఆనవాయితీగా వస్తుందని ఎద్దేవ చేశారు.అందుకే బిసి సంక్షేమ సంఘం జిల్లాలో మంగళగిరి నుంచి పారేపల్లి మహేష్, గుంటూరు-2నుంచి క్రాంతికుమార్ 2024ఎన్నికల బరిలో ఇండిపెండెంట్‌గా రంగంలోనికి దించుతున్నామని స్పష్టంచేశారు.బిసీలకు రాజ్యాధికారమే లక్ష్యంగా పనిచేసేందుకే బిసి సంక్షేమ సంఘం పనిచేస్తుందని దానిలో భాగంగానే మంగళగిరిలో బిసి సంకల్పసభ మంగళగిరిలో ఏర్పాటుచేసినట్లు సంఘ అధ్యక్షులు మహేష్ తెలిపారు.2029కల్లా బిసిలకు రాజ్యాధికారమే లక్ష్యంగా ఓ రాజకీయ పార్టీ ఆవిర్భావం ఖచ్చితం అని తెలిపారు.సంకల్పసభ సందర్భంగా మంగళగిరి ఎన్నారై జంక్షన్‌లో ఉన్న నేతన్న విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం మంగళగిరి పట్టణ సీతారామకోవెల మీదుగా సభ ప్రాంగణం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు.కార్యక్రమంలో యువజన అధ్యక్షుడు కుమ్మరి క్రాంతికుమార్,రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ జింక విజయలక్ష్మి,ఓట్ల పాల శ్రీనివాస్ జొన్నాదుల వెంకటేశ్వరరావు,స్వాతి ఉడత శ్రీనివాస్ నియోజకవర్గ జాయింట్ సెక్రటరీ తిరువీధుల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు అవగాహన కల్పిస్తున్న రైల్వే పోలీసులు

గుంటూరు, జనవరి 19,ప్రభాతవార్త : గుంటూరు రైల్వేస్టేషన్‌లో శుక్రవారం ఉదయం 11గంటలకు రైల్వే స్టేషన్‌కు తూర్పు భాగంలో ఉన్న ఆటో డ్రైవర్లకు ప్రజలకు అక్రమ రవాణా



మరియు నిషేధిత వస్తువుల రవాణా ఉదాహరణకు గంజాయి వివిధ రకాల వస్తువుల గురించి సిఐ గంగా వెంకటేశ్వర్లు,ఆర్‌పిఎఫ్ సిఐ రవీంద్ర,ఎస్సైలు పరిమి రమేష్,వెంకటాద్రి,సిబ్బంది అనేకమంది పాల్గొన్నారు.

## అంటరానితనంపై గళమెత్తిన మొదటి సంస్కర్త వేమన : విసి రాజశేఖర్

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, జనవరి 19,ప్రభాతవార్త : యోగివేమన మొదటి సంఘ సంస్కర్తగా నిలుస్తారనటంలో ఏమాత్రం సందేహం లేదని ఏఎన్యూ విసి ప్రొఫెసర్ పి.రాజశేఖర్ అన్నారు.యోగివేమన జయంతిని పురస్కరించుకొని విసి చాంబర్లో యోగివేమన చిత్రపటానికి నివాళులర్పించారు.ఈ సందర్భంగా విసి యోగి వేమన గొప్పతనాన్ని వివరించారు.రెక్టార్ ప్రొఫెసర్ పి.వరప్రసాద్ మూర్తి మాట్లాడుతూ వేమన తన పద్యాలతో సమాజంలో ఎన్నో రుగ్మతలపై స్పందించారన్నారు.మహోన్నతమైన కవిగా వేమన నిలుస్తారని పేర్కొన్నారు.విద్యావంతులకు,విద్యలేని



నిరక్ష్యరాశులకు సైతం అర్థమయ్యే రీతిలో వేమన శతకాలు ఉన్నాయన్నారు.చిన్నపిల్లలకు సైతం వేమన పద్యాలు అర్థమవుతాయని వివరించారు.ప్రొఫెసర్ కృష్ణారావు మాట్లాడుతూ విశ్వదాభిరామ వినురవేమ అనే పదంతో ప్రతి ఒక్కరి నోట ఆయన పద్యాలు వల్లించేలా వేమన రచనలు ఉన్నాయన్నారు.ఆర్కిటెక్చర్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ వేమన పద్యాల్లో లోతైన బోధనలు,సత్యం,సరళత,మనశ్శాంతితో కూడిన జీవితం వైపు నడిపిస్తూ జ్ఞానోదయాన్ని,స్ఫూర్తిని కలిగిసా _యని పేర్కొన్నారు.రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి.కరుణ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి.సిద్దయ్య,ఆర్ట్స్ కళాశాల ప్రిని ్సపాల్ ప్రొఫెసర్ సిహెచ్ స్వరూపారాణి,సైన్స్ కళాశాల ప్రిని ్సపాల్ ప్రొఫెసర్ గంగాధరరావు,ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రమీలారాణి,తెలుగు విభాగం అధ్యాపకులు మాధవి,అతిధి అధ్యాపకులు డాక్టర్ పిల్లి వాసు,డాక్టర్ యశ్వంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ సాక్షిగా దయచూపరూ... !

ఎ కొండూరు, జనవరి 19, ప్రభాతవార్త :ఆంధ్రప్రదేశ్ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని తిరువూరు, ఎ కొండూరు, గంపలగూడెం, విస్సన్నపేట సెక్టార్లకు చెందిన వర్కర్లు, హెల్పర్లు 39వ రోజు నిరవదిక సమ్మెలో భాగంగా శుక్రవారం తిరువూరు టౌన్‌లో ఉన్న భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న, బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద స్థానిక తహసీల్దార్ కార్యాలయం నుండి ప్రదర్శనగా వెళ్లి నిరసన ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించారు. డాక్టర్ అంబేద్కర్ స్మృతివనాన్ని విజయవాడలో సిఎం శుక్రవారం ప్రారంభిస్తున్న సందర్భంగా సిఎం గారి మనసు కరిగి ఆడపడచులైన అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్లు (ఆయాల)పై దయచూపి తమ డిమాండ్లను పరిష్కరించి, విధుల్లోకి తీసుకునే విధంగా న్యాయం చేసి ఆదుకోవాలని సిఎం సార్‌ను పి.పద్మ, కె.సుజాత, సిఐటియు లీడర్లు అంబేద్కర్ విగ్రహం సాక్షిగా సిఎం సార్‌కు విజ్ఞప్తి చేశారు.

## ఔషధాలపై అవగాహన అవసరం

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, జనవరి 19,ప్రభాతవార్త : వర్సిటీలోని ఫార మ్రసీ కళాశాల,సైన్స్ కళాశాల్లోని జువాలజీ అండ్ అక్వా కల్చర్ విభాగాలు సంయుక్తంగా "మెడ్రన్ డిసిజెస్ ఆర్ ద డ్రగ్స్ ఓన్లీ చాయిస్ ఆన్ ఇన్‌ట్రడక్షన్ టు కాంప్లిమెంటరీ స్ట్రాటజీస్" అనే అంశంపై ప్రత్యేక సదస్సును శుక్రవారం నిర్వహించారు. సదస్సుకు ముఖ్యవక్తగా పాల్గొన్న అమెరికాలోని లాంగ్ బీచ్ కెమిస్ట్ సంస్థ అధ్యక్షులు డాక్టర్ భానుప్రసాద్ గద్దే మాట్లాడుతూ ఇటీవల కాలంలో ప్రపంచాన్ని




వణికించిన కరోనా వంటి మహమ్మారిని ఎదుర్కొ నేందుకు ప్రతిఒక్కరూ వాడుతున్న ఔషదాలపై అవగాహన పెంచుకోవాల న్నారు. కరోనా వల్ల ప్రపంచ మంతా అనేక ఇబ్బందులు ఎదుర్కొందని కరోనాను నియంత్రించిన క్రమంలో ప్రతి ఒక్కరి స్ఫూర్తి ఆదర్శంగా నిలుస్తుం దన్నారు.కరోనా తర్వాత ఆయా బాధితులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించి తగు సలహాలను ఇచ్చారు.అలాగే డయాబెటిక్,గుండె సంబంధిత అనారోగ్య సమస్యలు ఉన్నావారు కాంప్లిమెంటరీ మెడిటేషన్ ద్వారా లబ్ది పొందే విధానాన్ని వివరించారు.మరో వక్తగా పాల్గొన్న అమెరికాకు చెందిన గద్దె ప్రసూతి మాట్లాడుతూ మహిళలు తమ ఆరోగ్యం విషయంలో శ్రద్ధ వహించాలని సూచించారు.ముఖ్యంగా పురుషులతో పోలీస్తే మహిళలు ఎక్కువశాతం అనారోగ్యానికి గురవుతున్నారని వారు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ద చూపాలని సూచించారు.ఈ క్రమంలో ఔషధాలపై కనీస అవగాహన ఉండేలా చూసుకోవాలన్నారు.సదస్సుకు ఓఎస్‌డి ప్రొఫెసర్ కె.సునీత అధ్యక్షత వహించగా రెక్టార్ ప్రొఫెసర్ పి.వరప్రసాద్ మూర్తి ముఖ్యఅతిధిగా పాల్గొని సదస్సును,నిర్వాహకులను అభినందించారు.సదస్సులో ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ప్రమీలారాణి,సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ గంగాధరరావు,పిజీ పరీక్షల కో-ఆర్డినేటర్ ఉదయ్‌కుమార్,అధ్యాపకులు,ఉద్యోగులు,సిబ్బంది పాల్గొన్నారు.

## లోకల్ పాల అమ్మకాలు పునరుద్ధరించాలి

ఎ కొండూరు, జనవరి 19, ప్రభాత'వార్త' :కృష్ణామిల్క్ యూనియన్ విజయడైరీ (విజయవాడ) చైర్మన్ చలసాని ఆంజనేయులు తిరువూరు మైలవరం నియోజకవర్గాల్లో గ్రామీణ ప్రాంతాల్లోని పాలకేంద్రాల్లో గత రెండు నెలల క్రితం ఎలైజర్ సిస్టం ఏర్పాటు చేయడం వల్ల పాలకేంద్రం అధ్యక్షులు, సెక్రటరీలు లోకల్ పాల అమ్మకాలు నిలిపివేయడం వల్ల పాలు కొనుగోలుదారులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. గత ఎన్నో ఏళ్లుగా ఈ పాలకేంద్రాల్లో లోకల్ ప్రజలకు అవసరమైన పాలు విక్రయించేవారు. కాని చైర్మన్




నూతనంగా ప్రవేశపెట్టిన ఎలైజర్ విధానం వల్ల పాడి రైతులు కేంద్రం వద్ద ఇబ్బందులు పడుతున్నారు. ఆయాగ్రామాల్లో హిందూ, ముస్లీం, క్రైస్తవ మతాలకు చెందిన పండుగ సమయాల్లో ఈ పాలకేంద్రాల్లో లోకల్ సేల్స్ నిలిపివేయడం వల్ల పాలు దొరక్క గ్రామీణ ప్రాంత ప్రజలు హైరాన పడుతున్నారు. ఇకనైనా ఈ ఎలైజర్ విధానం ఉన్నా, స్థానికంగా లోకల్ పాల అమ్మకాలు విక్రయించే విధంగా అధ్యక్షులు కార్యదర్శులపై చర్యలు తీసుకొని ఆదుకోవాలని గ్రామీణ ప్రాంత ప్రజలు పాలకొనుగోలుదారులు విజయ డైరీ చైర్మన్ చలసాని ఆంజనేయులుకు విజ్ఞప్తి చేశారు.

## మానవ హక్కులు కాలరాస్తారా?.. ఏపి దళిత బహుజన పార్టీ

విజయవాడ, జనవరి 19, ప్రభాతవార్త :దళిత యువకుడు మాల సామాజిక వర్గానికి చెందిన శ్రీనుకి బెయిల్ రాకుండా రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకుంటూ మానవ హక్కులను కాలరాస్తున్నారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దళిత బహుజన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు వడ్లమూడి కృష్ణ స్వరూప్ ఆరోపించారు. విజయవాడ వన్‌టౌన్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దళిత బహుజన పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కోడికత్తి శ్రీను కేసులో సిఎం జగన్‌రెడ్డి ఎన్ఐఏ కోర్టుకి వచ్చి సాక్ష్యం చెప్పాలని డిమాండ్ చేశారు. కోడికత్తి శ్రీను దాడి కేసులో నేటికి ముద్దాయిగా జైల్లోనే మగ్గుతున్న దళిత యువకుడు మాల సామాజిక వర్గానికి చెందిన శ్రీనుకి బెయిల్ రాకుండా రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకుంటూ మానవ హక్కులను కాలరాస్తున్నారని ఆరోపించారు. ఎస్సీ ఎస్టీ బిసి క్రిస్టియన్ ముస్లీం తదితర మైనార్టీ ప్రజలంతా త్వరలో జరిగే ఎన్నికల్లో దళిత బహుజన పార్టీ అభ్యర్థులను ఆదరించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దాసరి అన్నపూర్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ వారది యాకోబు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ జిలాని, రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ ఉప్పడ రామచంద్రారెడ్డి, రాష్ట్ర ఉపాధ్యఓఉలు జక్కుల నెలబాలుడు తదితరులు పాల్గొన్నారు.

## వివిఐటి..కి ఐయూసీఈఈ అవార్డ్స్

పెదకాకాని, జనవరి19ప్రభాతవార్త: ఇంజనీరింగ్ విద్యాప్రమాణాల పెంపు కొరకు ప్రారభించిన ఇండోయూనివర్సల్ కొలాబరేషన్ ఫర్ ఇంజనీరింగ్ ఎడ్యుకేషన్ సంస్థ కర్ణాటక రాష్ట్రంలోని కె.ఎల్.ఈ టెక్నలాజికల్‌యూనివర్శిటి హుబ్లీనందు నిర్వహించిన ఐసిటిఐఈఈ 2024నందు



వివిఐటి కళాశాల చెందిన అధ్యాపకుడు డా.కె.గిరిబాబు టీచింగ్ అండ్ లెర్నింగ్ సెంటర్ లీడర్షిప్ అవార్డ్ ఐటివిభాగానికి చెందిన విద్యార్థినికుకునూరి యుక్తస్రా మయుఖ కు అవుట్ స్టాండింగ్ స్టూడెంట్ లీడర్ అఫ్ ది ఇయర్ అందుకున్నట్లు కళాశాల చైర్మన్ విద్యాసాగర్ తెలిపారు. భారతదేశం ఇంజనీరింగ్ విద్యా ప్రమాణాలు,పరిశోధనలనాణ్యత పెంపు కోరకు కృషిచేసే బియూసిఈఈ ఆధ్వర్యంలో వివిఐటినందు విద్యార్థివిభాగం,టీచింగ్ లెర్నింగ్ సెంటర్ నిర్వహించబడుతుందని తెలిపారు.అనంతరము యుక్తను వివిఐటి చైర్మన్ విద్యాసాగర్,వైస్ చైర్మన్ మహదేవ్, ప్రిన్సిపాల్ .వై.మల్లికార్జునరెడ్డి,ఐయూసిఈఈ సభ్యుడు డా.కె.వి.ఎల్ సోమశేఖర్,అధ్యపకులు అభినందించారు.

### ఇన్‌జోన్ నూతన ఆవిష్కరణ

విజయవాడ, జనవరి 19, ప్రభాతవార్త: సోనీ ప్రఖ్యాత ఆడియో టెక్నాలజీతో రూపొందించబడిన సరికొత్త అసలైన వైర్‌లెస్ గేమింగ్ ఇయర్‌బడ్స్, ఇన్‌జోన్ బడ్స్‌ను విడుదల చేసినట్లు ప్రకటించింది. అసమానమైన రీతిలో గేమిర్ అనుభవాన్ని ఇన్‌జోన్ బడ్స్ అందిస్తున్నట్టు తెలిపారు.

# కోడికత్తి కేసులో జగన్ ఎందుకు కోర్టుకు వెళ్లడంలేదు : మాజీమంత్రి ప్రత్తిపాటి

చిలకలూరిపేట,జనవరి19,ప్రభాతవార్త: కోడికత్తి కేసులో ముఖ్యమంత్రి జగన్ ఎందుకు కోర్టుకు హాజరుకావడంలేదో ప్రజలకైనా సమాధానం చెప్పాలని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు డిమాండ్‌చేశారు. 5సంవత్సరాలుగా జైలులో మగ్గిపోతున్న ఒక నిరుపేద, దళిత యువకుడు శ్రీను కేసులో జగన్ తీరుపైనే అందరికి అనుమానాలు కలుగుతున్నాయని, కనీసం అతడికి బెయిల్‌కూడా రాకుండా అడ్డుపడుతూ జగన్ వాటిని నిజం చేస్తున్నారని ప్రత్తిపాటి అభిప్రాయపడ్డారు.



ఒకవైపు అంతులేని దాడులు, అత్యాచారాలు, మరోవైపు వారి హక్కులపై ఉక్కుపాదంతో జగన్ దళితులు ఉసురు తీస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం తన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నాడు విశాఖ విమానాశ్రయంలో జరిగిన ఘటనలో ఎలాంటి రాజకీయ కుట్రలేదని,జగన్‌పై అభిమానంతోనే శ్రీను ఆ పనిచేసినట్లు స్వయాన జాతీయ దర్యాప్తు సంస్థలే తేల్చినా, మరింత లోతైన విచారణ కోరుతూ జగన్ కేసును సాగదీయడం ఆయన స్వార్ధ రాజకీయ ప్రయోజనాలకోసం కాదా అని ప్రత్తిపాటి ప్రశ్నించారు. నాడు ఎన్నికలముందు స్వంత బాబాయి వైఎస్ వివేక హత్యకేసులానే, కోడికత్తి ఘటనను కూడా రాజకీయ ప్రయోజనాలకు జగన్ వాడుకున్నారు. తెలుగుదేశం పార్టీ, టిడిపి అధినేత చంద్రబాబుపై లేనిపోని అభాండాలు వేశారన్నారు. ఈ రెండు కేసులలో జాతీయస్ధాయి దర్యాప్తు సంస్థలైన సిబిఐ, ఎన్ఐఎలే వాస్తవాలు వెల్లడించాయని ప్రత్తిపాటి తెలిపారు. ఇప్పుడు కోర్టుకు వెళితే తన బండారం పూర్తిగా బైటపడుతుందనే జగన్ దొంగనాటకాలు ఆడుతున్నారని ధ్వజమెత్తారు. కోడికత్తి శ్రీను బయటకు రావడం, జగన్ నిజ స్వరూపం ప్రజలందరికి తెలియడం త్వరలోనే ఖాయమని ప్రత్తిపాటి తెలిపారు.

## కళలకు, కళాకారులకు పుట్టినిల్లు చిలకలూరిపేట

చిలకలూరిపేట,జనవరి19,ప్రభాతవార్త: కళలకు, కళాకారులకు పుట్టినిల్లు చిలకలూరిపేట అని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. గురువారం రాత్రి పట్టణంలోని ప్రత్తిపాటి గార్డెన్స్‌లో ఎన్టీఆర్ 28వ వర్ధంతి సందర్భంగా స్థానిక కళాసంస్థ కళాతోరణం 19వ వార్షికోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ప్రత్తిపాటి



మాట్లాడుతూ కళాకారులకు ఎల్లప్పుడూ తన సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలియచేశారు. గత 19 సంవత్సరాలుగా క్రమం తప్పకుండా కళాతోరణం కార్యక్రమాలను నిర్వహిస్తున్న మేకపోతుల వెంకటేశ్వర్లును ప్రత్తిపాటి అభినందించారు. ఈ సందర్భంగా నందమూరి తారకరామారావు, కళాబంధు డాక్టర్ అలపర్తి లక్ష్మయ్య చిత్రపటాలకు ప్రత్తిపాటి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రముఖ రంగస్థల కళాకారులు పావులూరి సుబ్బారావు కళాప్రాంగణంలో తెలుగు సినీ సంగీత విభావరి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గాయనీ గాయకులు బెల్లంకొండ భారతి, గొట్టిపాటి రామారావు, చెవుల వెంకటేశ్వర్లు, జి రాజ్‌కుమార్, బూదాటి కోటయ్య, డాక్టర్ బిఆర్ సుశీల్‌కుమార్‌లు తమ గానాలతో ప్రేక్షకులను అలరించారు. అనంతరం ఈతరం పబ్లిక్ స్కూల్ వ్యవస్థాపకులు, నాదెండ్ల టిడిపి అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణను సంస్థ తరుపున ప్రత్తిపాటి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరి సదాశివరావు, షేక్ జమాల్‌భాష, షేక్ నజీరున్నీసా బేగం, షేక్ జరీనా సుల్తానా, చేవూరి కృష్ణమూర్తిలు ప్రసంగించగా, కార్యక్రమాన్ని ప్రముఖ కళాకారులు ఎవి శివయ్య నిర్వహించారు.

## 37వ వార్డు టిడిపి అధ్యక్షుడిగా ఎన్నికైన నవీన్‌కు అభినందన



చిలకలూరిపేట,జనవరి19,ప్రభాతవార్త: పట్టణంలోని 37వ వార్డునందు ఆ వార్డు టిడిపి కౌన్సిలర్ పాములపాటి శివకుమారి నివాసంలో శుక్రవారం పార్టీ సమన్వయకమిటి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో వార్డు సభ్యులందరూ కలిసి వార్డు అధ్యక్షులుగా కాళహస్తి నవీన్, ఉపాధ్యక్షుడిగా తొండెపి శ్రీకాంత్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు నవీన్‌ను, శ్రీకాంత్‌లను అభినందించారు. ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు తొండెపు వెంకయ్య, తొండెపు హరిబాబు, ఈదర వెంకట్రావు, కరణం విజయ, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## దళిత ద్రోహి సిఎం : టిడిపి ఎస్‌సి సెల్ నాయకులు

చిలకలూరిపేట,జనవరి19,ప్రభాతవార్త: దళిత ద్రోహి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చేతగాని పరిపాలనతో రాష్ట్రంలో దళితులపై జరుగుతున్న దమనకాండను ఖండిస్తూ తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఎస్‌సి సెల్ ఆధ్వర్యంలో దళిత యువకుడు కోడికత్తి శీనుకు న్యాయం చేయాలని శుక్రవారం నిరసన ప్రదర్శన నిర్వహించారు. అనంతరం నరసరావుపేట సెంటర్ వద్దనున్న డాక్టర్




బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి కోడికత్తి శీనుకు న్యాయం చేయాలని కోరుతూ వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఎస్‌సిసెల్ నాయకులు మాట్లాడుతు రాష్ట్రంలో ఎస్‌సి,ఎస్‌టీలపై ఈ ప్రభుత్వ పాలనలో 9757 దాడులు జరిగాయాని, ఇవి దక్షిణ భారతదేశంలోనే మొదటి స్థానంలో ఉన్నాయని తెలిపారు. దళితులపై జరుగుతున్న దాడులను నిలువరించలేక విగ్రహ రాజకీయాలకు కంసమామ జగన్ తెరలేపారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌సి సెల్ నాయకులు కొండా వీరయ్య, మద్దుమాల రవి, శానం శ్రీనివాసరావు, గొట్టిపాటి బాబు, కొండయ్య, రమేష్, యాకోబు, చిన్నా, సుబ్బారావు, రాయి సుబ్బారావు, మందా శివ, పిల్లి కోటి, సుదర్శనం, మూకిరి సతీష్, లక్ష్మయ్య, ఆనందరావు, గాంధి, చందు, బెంజిమెన్, రామారావు, తులశమ్మ, కనికరం, సుభాషిణి, షేక్ జరీనా సుల్తానా, అద్దంకి అనితాబాయి, చిననాయక్, టైసన్ కరిముల్లా, బాజీ, పూర్ణసింగ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్తిపాటి ఫౌండేషన్ అన్నాక్యాంటీన్‌కు విశేష స్పందన

చిలకలూరిపేట,జనవరి19,ప్రభాతవార్త: పట్టణంలో ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నక్యాంటిన్ ఎంతోమంది పేద కార్మికులు, అభాగ్యులకు, అన్నార్తులకు ఆకలి తీర్చి పలువురి ప్రశంసలు అందుకుంటుంది. శుక్రవారం కళ్యాణి సెంటర్‌లో ఏర్పాటుచేసిన అన్నక్యాంటిన్ ద్వారా 618 మందికి మంచి రుచికరమైన భోజనాన్ని అందించారు. ఈకార్యక్రమంలో షేక్ కరీమ్, షేక్ ఉమర్, షేక్ ఖాజా, తిరుమలశెట్టి శ్రీనివాసరావు,జవ్వాజి బుచ్చిబాబు, ఉదయ్‌శంకర్‌సింగ్ తదితరులు పాల్గొని స్వచ్ఛందంగా తమ సేవలను అందించారు.

## వైకాపా కార్యకర్త మృతికి నివాళి



నాదెండ్ల,జనవరి19,ప్రభాతవార్త: నాదెండ్ల గ్రామ వైసిపి నాయకులు కొరివి రాంబాబు తల్లి వీరమ్మ గురువారం మృతిచెందారు. కాగా విషయం తెలుసుకున్న శాసనమండలి సభ్యులు, కృష్ణ,ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల వైసిపి రీజనల్ కో ఆర్డినేటర్ మర్రి రాజశేఖర్ వారి నివాసానికి వెళ్లి వీరమ్మ భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. రాజశేఖర్‌తో పాటు పార్టీ నాయకులు సాతులూరి కోటి, అన్నాలదాసు శ్యాంపాల్, బివి రెడ్డి, కొప్పుల జ్యోతిరత్నబాబు, ఏసురత్నం, వందనం తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

## రాజేష్‌నాయుడు ఆధ్వర్యంలో డాక్టర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ

చిలకలూరిపేట,జనవరి19,ప్రభాతవార్త: విజయవాడ స్వరాజ్యమైదానంలో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రాజ్యాంగనిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ



కార్యక్రమానికి చిలకలూరిపేట నియోజకవర్గం నుంచి వైసిపి సమన్వయకర్త మల్లెల రాజేష్‌నాయుడు ఆధ్వర్యంలో భారీగా కార్యకర్తలు, నాయకులు తరలివెళ్లారు. ఎస్‌సి,ఎస్‌టి, బిసి మైనారిటి వర్గాలతోపాటు కులమతాలకు అతీతంగా పట్టణంలో ర్యాలి నిర్వహించారు. ఈ ర్యాలీని బోయపాలెం వద్ద పార్వతిదేవి అమ్మవారి దేవాలయం వద్ద రాజేష్‌నాయుడు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు ఉత్సాహంతో జై భీమ్ నినాదాలు చేస్తూ విగ్రహావిష్కరణ సభకు తరలివెళ్లారు. ఈ సందర్భంగా రాజేష్‌నాయుడు మాట్లాడుతూ భావితరాలకు స్ఫూర్తి భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ స్మృతివనం అని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సామాజిక న్యాయ మహా యజ్ఞాన్ని నిర్వహిస్తున్నారని రాజేష్‌నాయుడు తెలిపారు. సమాజంలో అసమానతలు తొలగించేందుకు ముఖ్యమంత్రి చేస్తున్న కృషి శ్లాఘనీయమని రాజేష్ తెలిపారు. ప్రపంచంలోనే అతిపెద్ద బాబాసాహెబ్ అంబేద్కర్ కాంస్య విగ్రహన్ని విజయవాడ నడిబొడ్డున ఏర్పాటు చేయడం తెలుగుప్రజలందరికి గర్వకారణం అని రాజేష్‌నాయుడు తెలిపారు.

# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

## ఆర్యవైశ్యులకు అండగా నిలుస్తాం : ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి

నరసరావుపేట, జనవరి 19 ప్రభాతవార్త : రాష్ట్రంలో, నియోజకవర్గంలో ఆర్యవైశ్యులకు పూర్తి స్థాయిలో అండగా నిలుస్తామని, వారికి అవసరమైనప్రతి విషయంలో వారికి తోడుగా నడుస్తున్నమని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. పార్టీ కార్యాలయంలో ఆయనను పట్టణ



ఆర్యవైశ్యప్రముఖులు కలిసి ఘనంగా సత్కారించారు. పట్టణ ఆర్యవైశ్యసంఘం నూతన అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నిక కాబడిన చిన్ని వెంకట శ్రీనివాసరావును ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి అభినందించారు. తనను మర్యాద కలిసేందుకు వచ్చిన వారితో మాట్లాడారు. శ్రీనివాసరావు గత పది సంవత్సరాలుగాపట్టణంలో నిర్వహించే అనేక సేవ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటున్నారని తెలిపారు. ఆర్యవైశ్య పట్టణ అధ్యక్షునిగా ఆయన తన సేవలు మరింత విస్తారించే అవకాశం లభించిందన్నారు. ఆర్యవైశ్య సమస్యల పరిష్కారానికి పెద్దలతో కలిసి ముందుకు వెళుతూ కార్యక్రమాలు నిర్వహించాలనిఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి సూచించారు. కార్యక్రమంలో పుడా ఛైర్మన్ మిట్టపల్లి రమేష్, నిడమనూరి సురేంద్ర, ప్రవళికసత్యం, విఎస్‌పి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

## దేశం గర్వించే విధంగా అంబేద్కర్ స్మృతివనం

నరసరావుపేట, జనవరి 19 ప్రభాతవార్త : దేశం గర్వించే విధంగా సిఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలోని వైకాపా ప్రభుత్వం అంబేద్కర్ స్మృతివనాన్ని ఏర్పాటు చేసిందని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం విజయవాడలోని అంబేద్కర్ స్మృతివనంలో పర్యటించి అంబేద్కర్ విగ్రహావిష్కరణలో ఆయన పాల్గొన్నారు.



అనంతరం ఆయన మాట్లాడుతూ బెజవాడ నడిబొడ్డున మహామేధావి, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహావిష్కరణ అద్భుతమన్నారు. రూ.400 కోట్ల వ్యయంతో ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం విశేషమని తెలిపారు. ఆవిష్కరణ సభకు లక్షల మంది ప్రజలు తరలిరావడం జరిగిందన్నారు. అంబేద్కర్ స్మృతివనంలో ఎన్నో విశేషాలు ఉన్నాయన్నారు. 125 అడుగుల ఎత్తు, 81 అడుగుల పీఠం ఉందన్నారు. అదే విధంగా మొత్తం విగ్రహం 206 అడుగుల ఎత్తు ఉంటుందన్నారు. విగ్రహం దిగువున జిప్లస్-2 గదుల నిర్మాణం జరిగిందన్నారు. బౌద్ధవాస్తు, శిల్పకలలోని కాలచక్ర మహా మండల డిజైన్‌తో పీటం ఏర్పాటు జరిగిందన్నారు. రాజస్థాన్ పింక్ అండ్ శాండ్‌స్టోన్ నిర్మాణం కొనసాగిందని వారు తెలియజేశారు. అదే విధంగా అంబేద్కర్ జీవిత విశేషాలతో కూడిన 36 కుడ్య చిత్రాలు ఉన్నాయన్నారు. అంబేద్కర్ మ్యూజియం, మ్యూజికల్ ఫౌంటెన్, ఉద్యానవనం, హంపి థియేటర్, జీవకళ ఉట్టిపడే మైనపు విగ్రహాలు, 14 ఇన్‌టూ 22 అడుగుల పొడవుతో నెమలి ఇక్కడ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పర్యాటకులను ఆకర్షించే విధంగా అంబేద్కర్ జీవిత విశేషాలను తెలియజేస్తూ 200 మంది కూర్చునే విధంగా కన్వెన్షన్ సెంటర్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి అంబేద్కర్ పట్ల ఉన్న గౌరవం, దళిత బలహీన వర్గాల పట్ల ఉన్న ఆప్యాయతకు అంబేద్కర్ స్మృతివనం అద్దంపట్టిందని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు.

## విజయవాడకు తరలివెళ్ళిన వైకాపా శ్రేణులు

నరసరావుపేట, జనవరి 19 ప్రభాతవార్త : విజయవాడకు శుక్రవారం వైకాపా నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివెళ్ళారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ స్మృతివనం విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొనేందుకు నాయకులు వెళ్ళారు. పార్టీ నాయకులు,కార్పోరేషన్ డైరెక్టర్లు కందుల ఎజ్రా, షేక్.ఖాదర్‌బాషాలు కార్యక్రమానికి



నాయకత్వం వహించి మాట్లాడారు. అంబేద్కర్ స్మృతివనం ప్రపంచంలోనే ఒక అద్భుతమని తెలిపారు. అంబేద్కర్ పట్ల వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ, సిఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి చూపే అభిమానం, గౌరవం ఇందుకు అద్దం పడుతుందని వారు తెలియజేశారు. కుల,మతాలకు అతీతంగా ఈ కార్యక్రమానికి నరసరావుపేట నియోజకవర్గం నుండి వేల సంఖ్యలో పార్టీ శ్రేణులు తరలి వెళ్తున్నామని తెలియజేశారు. ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి బలహీన వర్గాల వారి పట్ల చూపే ప్రేమ, ఆదరణ ఎంతో గొప్పదని తెలిపారు. అంబేద్కర్ స్మృతివనంలో ఎన్నో అద్భుతాలు ఉన్నాయని తెలిపారు. ఎమ్మెల్యే గోపిరెడ్డి పిలుపు మేరకు ఈ కార్యక్రమానికి, సభకు వేల సంఖ్యలో వాహనాలలో వెళ్లడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద ్కర్ దేశచరిత్రలో అద్భుతంగా నిలిచిపోతారన్నారు. అదే విధంగా ఆయన ఆశయసాధన కోసం మరింత బలంగా ముందుకు వెళ్తామని ఈ సందర్భంగా నాయకులు కందుల ఎజ్రా, షేక్.ఖాదర్‌బాషాలు తెలియజేశారు.

## వలంటీర్లు, సచివాలయ సిబ్బంది సర్వే నిర్వహించాలి

నరసరావుపేట, జనవరి 19 ప్రభాతవార్త : వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది ఇంటింటికి వెళ్ళి కుల గణన సర్వే నిర్వహించాలని జిల్లా ముఖ్య ప్రణాళికా అధికారి జి.శ్రీనివాస్ సూచించారు. మండలంలోని లింగంగుంట్ల-2 సచివాలయ పరిధిలో శుక్రవారం ఆయన పర్యటించి వాలంటీర్లకు, సచివాలయ సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. వారి నుండి వివరాలు సేకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యాప్‌ను వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది లాగిన్ కావాలన్నారు. క్యాస్ట్ సర్వే రెండు విడతలుగా జరుగుతుందన్నారు. పది రోజుల పాటు జరిగే సర్వేను వేగవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు పి.నాగేంద్రబాబు, పంచాయితీ కార్యదర్శి కె.వి.శివప్రసాద్, చైతన్య, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఈశ్వర్ కళాశాల ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

నరసరావుపేట, జనవరి 19 ప్రభాతవార్త : ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో సేవా కార ్యక్రమాలను శుక్రవారం నిర్వహించారు. ఈ కార ్యక్రమంలో కార్యదర్శి షేక్.కరీమ్, డైరెక్టర్ షేక్.మస్తాన్‌షరీఫ్‌లు పాల్గొని మాట్లాడారు. తమ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో కనపర్రు గ్రామంలో మొక్కలు నాటడం, పరిసరాల పరిశుభ్రత కార ్యక్రమాలను నిర్వహించినట్లు తెలియజేశారు. గ్రామాలలో, పట్టణాలలో ప్రజలు పరిసరాలను పరిశుభ్రతగా ఉంచుకోవాలన్నారు. తొలి ప్రాధాన్యత శుభ్రతకు ఇవ్వాలన్నారు. దోమలు, ఈగలు చేరి అంటువ్యాధులు, విష జ్వరాలు పెరుగుతాయని తెలియజేశారు. మొక్కలను పెంచాలన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలన్నారు. భూసారాన్ని పెంచేందుకు మానవాళికి అవసరమైన ఆక్సిజన్‌ను అందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని డైరెక్టర్ షరీఫ్, కార్యదర్శి కరీమ్‌లు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ గంగాధరరావు పాల్గొన్నారు.

## మహంకాళి అమ్మవారి దేవస్థానంలో ధర్మ ప్రచార వారోత్సవాలు

నరసరావుపేట, జనవరి 19 ప్రభాతవార్త : మండలంలోని ఇస్సపాలెం గ్రామంలో వేంచేసియున్న శ్రీ మహంకాళి అమ్మవారి దేవస్థానంలో ధర్మ ప్రచార వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు కార్య నిర్వహణాధికారి టి.సుధాకరరెడ్డి, ధర్మకర్తల మండలి ఛైర్మన్ కొత్త సాంబశివరావులు శు క్రవారం తెలియజేశారు. ఈ సందర్భంగా వారు దేవస్థానం కార్యాలయంలో మాట్లాడారు. సనాతన హిందూ ధర్మ పరిరక్షణ కోసం ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. హిందూ ధర్మాన్ని భక్తులలో మరింతగా వ్యాప్తిగావించడం కోసం ఆలయాల సంస్కృతిని ప్రజలందరికీ తెలియజేయడం కోసం ఈ నెల 20వతేదీ నుండి 26వతేదీ వరకు ధర్మ ప్రచార వారోత్సవాలు జరుగుతాయన్నారు. ధర్మప్రచారంలో భాగంగా నిర్వహించే ఈ కార్యక్రమాలు రోజూ సాయంత్రం 6 గంటల నుండి ప్రారంభం అవుతాయని తెలిపారు. సాంస్కృతిక కార్యక్రమాలు, ధర్మప్రచార ప్రవచనాలు, తీర్థ ప్రసాద వితరణ ఉంటాయని ఛైర్మన్ కొత్త సాంబశివరావు, కార్య నిర్వహణాధికారి టి.సుధాకరరెడ్డిలు తెలియజేశారు.

## అంబేద్కర్ విదేశీ విద్యకు పేరు మార్చిన దళిత ద్రోహి జగన్: జీ.వీ

వినుకొండ,జనవరి19,ప్రభాతవార్త: డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ విదేశి విద్య పథకానికి అంబేద్కర్ పేరు మార్చి దళితులను అగౌరపరిచిన ద్రోహి సీఎం జగన్‌రెడ్డి అని జిల్లా తెదేపా అధ్యక్షులు జీ.వీ ఆంజనేయులు అన్నారు. శుక్రవారం తెదేపా కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన




మాట్లాడారు. చంద్రబాబునాయుడు దళితులను గౌరవిస్తూ విదేశి విద్యకు అంబేద్కర్ పేరు పెట్టి దళితుల ఉన్నత విద్యకు అందించారన్నారు. సీఎం జగన్ అధికారంలోకి వచ్చాక దళితులపై దాడులు అధికమయ్యాయన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు జగన్ నమ్మక ద్రోహం చేశారని విమర్శించారు. కార్పొరేషన్ రుణాలు లేకుండా నిమ్నవర్గాల ప్రయోజనాలను దెబ్బతీయారని మండిపడ్డారు. ఐదేళ్ళ పాలనలో ఒక్క మేలు కూడా చేయకుండా ఇప్పుడు 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం పెడితే చేసిన పాపాలు పోతాయా అని ప్రశ్నించారు. అన్ని వర్గాల ప్రజలు జగన్‌కు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. సమావేశంలో ఐఏఎస్ అకాడమీ ఛైర్మన్ పారా లక్ష్మయ్య, డిఎల్‌డిఏ ఛైర్మన్ లగడపాటి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## 'రాష్ట్రంలో రాక్షస పాలన'

నూజెండ్ల,జనవరి19,ప్రభాతవార్త: రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతుందని దుర్మార్గపు వైకాపా పాలనకు చరమగీతం పాడాలని జిల్లా తెదేపా అధ్యక్షులు జీ.వీ ఆంజనేయులు పిలుపునిచ్చారు. మండలంలోని జెడ్డావారి పాలెం గ్రామానికి చెందిన 70 కుటుంబాలు



ఐఏఎస్ అకాడమీ ఛైర్మన్ డాక్టర్ పారా లక్ష్మయ్య ఆధ్వర్యంలో జీ.వీ సమక్షంలో తెదేపాలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరినవారికి తెదేపా కండువాలు వేసి సాధరంగా ఆహ్వానించారు. జీ.వీ మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎమ్మెల్యే బొల్లా రౌడీయిజానికి అడ్డు అదుపు లేకుండా పోయిందన్నారు. ఐదేళ్ళ పాలనలో భూ కబ్జాలు, ఇసుక, రేషన్ మాఫియాలతో దోచుకున్నారని విమర్శించారు. గ్రామాల్లో అభివృద్ధి లేదన్నారు. తెదేపా పాలనలోనే సంపూర్ణ అభివృద్ధి చెందారని ప్రజలు భావించి స్వచ్ఛందంగా తెదేపాలో చేరుతున్నారని ఇది వైకాపా పతనానికి నాంది కాబోతుందన్నారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు మానుకొండ శివ ప్రసాద్, లగడపాటి వెంకట్రావు, మురళీకృష్ణయాదవ్, వంకాయలపాటి పేరయ్య, ముంద్రు సుబ్బారావు, గంగినేని ఆంజనేయులు, రొడ్డా వీరాంజనేయరెడ్డి, లగడపాటి హనుమంతరావు, సోమేపల్లి బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా కేంద్రాల ద్వారా కందుల కొనుగోలు

నూజెండ్ల,జనవరి19,ప్రభాతవార్త: రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతుల నుంచి కందులు కొనుగోలు చేయనున్నట్లు మండల ప్రత్యేకాధికారి బోయపాటి రవిబాబు తెలిపారు. శుక్రవారం గ్రామోదం కార్యక్రమంలో భాగంగా మండలంలోని రవ్వారం గ్రామంలో ఆయన పర్యటించారు.



కులాల సర్వే, పారిశుధ్య పనులు, అంగన్‌వాడీ కేంద్రాలు, కంది పంటలను పరిశీలించారు. ఆర్బికేల ద్వారా కందులు క్వింటా రూ. 9307లకు కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి సుగుణాబేగం, ఏఈవో ఎలీషా తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు గురునాధంకు ఘన సన్మానం

వినుకొండ,జనవరి19,ప్రభాతవార్త: పల్నాడు జిల్లా ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షులుగా ఎన్నికైన గుడివాడ చిన్న గురునాధంను వినుకొండ ఆర్యవైశ్య సంఘం సభ్యులు ఘనంగా శుక్రవారం సన్మానించారు. పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించి సన్మానించి అభినందనలు తెలియ జేశారు. అందరి సహకారంతో సంఘ అభివృద్ధికి కృషి చేస్తానని ఈ సందర ్భంగా నూతన అధ్యక్షులు



గగురునాధం పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ రాజేష్‌ఖన్నా, పులిపాటి రామరావు, చుండూరి శ్రీమన్నారాయణ, రెడ్డి బంగారయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా యోగి వేమన జయంతి

వినుకొండ,జనవరి19,ప్రభాతవార్త: నియోజకవర్గ శ్రీ యోగి వేమారెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో విశ్వకవి యోగి వేమన జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ఆ సంఘ కార్యాలయంలో కవి యోగి వేమన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ప్రధాన కూడళ్ళ వద్ద పులిహోర పంపిణీ చేశారు. సేవా సమితి అధ్యక్షులు ఆరే శివారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం యోగి



వేమన జయంతిని అధికారంగా నిర్వహించడం హర్షణీయమన్నారు. రాష్ట్రంలోని ఏదో ఒక జిల్లాకు వేమన పేరు పెట్టేందుకు ప్రభుత్వం కృషి చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయాన్ని తనిఖీ చేసిన స్పెషల్ ఆఫీసర్

దుర్గి, జనవరి 19, ప్రభాతవార్త : ఓబులేశునిపల్లె సచివాలయాన్ని మండల స్పెషల్ ఆఫీసర్ సంజీవరావు శుక్రవారం తనిఖీ చేశారు. తహశీల్దారు రమేష్‌కుమార్‌తో కలసి ఆయన సచివాలయాన్ని సందర్శించారు. ఆ సమయంలో కార్యాలయంలో ఇద్దరే ఉద్యోగులు ఉండటాన్ని గమనించిన అధికారులు మిగిలిన సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు.



రికార్డులను పరిశీలించగా గత కొన్నిరోజుల నుంచి ఎటువంటి అనుమతులు లేకుండానే కొందరు గైర్హాజరవుతున్నట్లు గుర్తించారు. కనీసం లీవ్ లెటర్ కూడా లేకుండానే గైర్హాజరవ్వటాన్ని గుర్తించిన అధికారులు వారికి వెంటనే మెమోలు జారీ చేయాలని ఆదేశించారు.

## బిజెపి కార్యాలయంలో ఘనంగా యోగి వేమన జయంతి

చిలకలూరిపేట,జనవరి19,ప్రభాతవార్త: పట్టణంలోని బిజెపి కార్యాలయంలో యోగి వేమన జయంతి కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యోగి వేమన చిత్రపటానికి బిజెపి నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నియోజకవర్గ బిజెపి కన్వీనర్ తాటిపర్తి జయరామిరెడ్డి మాట్లాడుతూ ప్రతి ప్రాంతంలో ప్రతి వ్యక్తికి తెలిసిన ప్రజా సాహిత్యం వేమన పద్యాలు అని, మన జీవన విధానంలో అవి కలిసిపోయాయని వివరించారు. విశ్వదాభిరామ వినురవేమ అనే పద్యం వినని తెలుగువారు ఉండరని అన్నారు. పాఠశాల స్ధాయిలో



తప్పనిసరిగా వేమన పద్యాలను విద్యార్థులు అధ్యయనం చేసేవిధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పొత్తూరి బ్రహ్మానందం, జిల్లా కార్యదర్శి కస్తూరి వెంకటేశ్వర్లు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు అన్నపురెడ్డి లక్ష్మణ్, మండల కార్యదర్శి బండారు నాగరాజు, బిజెపి నాయకులు గోపిదేశి అశోక్, అన్నపురెడ్డి వీరేంద్ర, యం సుబ్బారావు, ఎండి గౌస్, పులుగుజ్జు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాలకోటయ్య హౌస్ అరెస్ట్ దుర్మార్గపు చర్య : నవతరం సుబ్రహ్మణ్యం

చిలకలూరిపేట,జనవరి19,ప్రభాతవార్త: దళిత బహుజన హక్కుల ఉద్యమనేత పోతుల బాలకోటయ్య హౌస్ అరెస్ట్ దుర్మార్గపు చర్య అని, దళిత బహుజన సామ్యాన్ని అణిచివేయడమేనని నవతరం పార్టీ అధ్యక్షులు రావు సుబ్రహ్మణ్యం అన్నారు. విజయవాడలో అంబేద్కర్ ఆవిష్కరణ కార్యక్రమం రోజున బాలకోటయ్యను గృహనిర్బంధం చేయడం దారుణమని అన్నారు. ఈ అరెస్ట్‌ను తాను తీవ్రంగా ఖండిస్తున్నట్లు సుబ్రహ్మణ్యం తెలిపారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో నిరసన హక్కు ఉందని,అణిచివేయడమే లక్ష్యంగాముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ముందుకువెళితే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని సుబ్రహ్మణ్యం తెలిపారు.

# ప్రతి ఇంటిపై జెండా ఆవిష్కరించండి

పొన్నూరు, జనవరి 19,ప్రభాతవార్త: అయోధ్యలో శ్రీరామ మందిరం, విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం సందర్భంగా ప్రతి ఇంటిపైన జై శ్రీరామ్ అనే నినాదంలో కూడిన జెండాను ఆవిష్కరించాలని బ్రాహ్మణ మహాసభ నాయకులు పులిపాక వెంకట సత్యసాయి వరప్రసాద్, గణపవరపు రామశాస్త్రి పిలుపునిచ్చారు. ఈ నెల 22వ తేదీన ఉదయం అయోధ్యలో జరిగే బాల



రాముని విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవాన్ని కనులార టీవీలలో వీక్షించాలని, శక్తి ఉన్నట్లయితే స్వయంగా అయోధ్యకు తరలి రావాలని చెప్పారు. స్థానిక శంకరమఠంలో శుక్రవారం జై శ్రీరామ్ నినాదంతో ఉన్నటువంటి జెండాలను పంపిణీ చేశారు. బ్రాహ్మణ మహాసభ కార్యకర్తలకు జండాలను అప్పగించి వారి పరిధిలోని ప్రతి హిందువు ఇంటిపై జై శ్రీరామ్ పతాకాన్ని ఆవిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎఆర్‌కెఎస్‌టి సాయి, పులిజాల సాంబశివరావు తదితరులున్నారు.

# రిపబ్లిక్ పరేడ్‌కు విజ్ఞాన్స్ ఎన్‌సీసీ విద్యార్థిని ఎంపిక

పొన్నూరు, జనవరి 19,ప్రభాతవార్త: చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని డిపార్టుమెంట్ ఆఫ్ బయోఇన్ఫర్మాటిక్స్ విభాగంలోని రెండో సంవత్సరానికి



చెందిన నాగసంహిత చౌదరి అనే విద్యార్థిని ఈ నెల 26వ తేదీన న్యూఢిల్లీలో జరిగే రిపబ్లిక్ డే పరేడ్‌కు ఎన్‌సీసీ విభాగంలో ఎంపికయిందని యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్ శుక్రవారం తెలిపారు. 26న జరిగే రిపబ్లిక్ డే ప్రోగ్రాంలోని కర్తవ్య పాత్ విభాగంలో పాల్గొంటుదని వెల్లడించారు. విజ్ఞాన్స్ యూనివర్సిటీకి చెందిన ఎన్‌సీసీ విద్యార్థులు గడిచిన కొన్ని సంవత్సరాల నుంచి క్రమం తప్పకుండా రిపబ్లిక్ డే పరేడ్‌కు ఎంపికడం గర్వకారణమని తెలియజేశారు. రిపబ్లిక్ డే పరేడ్‌కు ఎంపికైన విద్యార్థిని నాగసింహిత చౌదరిని విజ్ఞాన్స్ విద్యా సంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వీసీ పి.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, ఎన్‌సీసీ సిబ్బంది, విద్యార్థులు అభినందించారు.

# ఆరోగ్య సురక్ష పేదలకు ఎంతో ప్రయోజనం

పొన్నూరు, జనవరి 19,ప్రభాతవార్త: జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు ఎంతో ప్రయోజనంగా ఉందని పీపుల్స్ ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షుడు గూడవల్లి గంగాధరరావు అన్నారు. నిడుబ్రోలులో శుక్రవారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష రెండవ విడత కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జగనన్న ఆరోగ్య సురక్ష వల్ల దీర్ఘకాలిక వ్యాధులున్నటువంటి పూర్తి సమాచారం ప్రభుత్వం వద్ద ఉంటుందన్నారు. దీని వల్ల ప్రాణాపాయ పరిస్థితుల్లో వైద్యం అందించడం సులభమవుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పలువురు రోగులను పరీక్షించి ఉచితంగా మందులు అందజేశారు. పలువురికి వివిధ రకాల పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ మేనేజర్ శ్రీనివాసరావు, పలువురు వైద్యులు, మూర్తిరాజు పాల్గొన్నారు.




# భక్తిశ్రద్ధలతో నగర సంకీర్తన

పొన్నూరు, జనవరి 19,ప్రభాతవార్త: పట్టణంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపం వద్ద నుంచి అయోధ్యలో రామమందిర నిర్మాణాన్ని పురస్కరించుకొని శుక్రవారం నగర సంకీర్తన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జై శ్రీరామ్...జైశ్రీరామ్...ఓ రామ....శ్రీరామ...జయజయ రామ....అంటూ నినాదాలు చేస్తూ నగర సంకీర్తన చేశారు. ఆర్యవైశ్య కళ్యాణ మండపం వద్ద నుంచి బయలు దేరిన ఈ ఉత్సవం తహశీల్దార్ కార్యాలయం, గాంధీబొమ్మ సెంటర్, కసుకర్రు రోడ్డు, ఎస్పీపీపీ రోడ్డు మీదుగా ఐలాండ్ సెంటర్, కూరగాయల మార్కెట్ మీదుగా ఆర్యవైశ్య కళ్యాణ మండపం వరకు సాగింది. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఓటర్ల జాబితా ప్రచురణకు సిద్ధంగా ఉండాలి

పొన్నూరు, జనవరి 19,ప్రభాతవార్త: ఈ నెల ఓటర్ల తుది జాబితా ఆవిష్కరించనున్న నేపథ్యంలో ప్రతి బిఎల్వో జాబితా ఆవిష్కరణ విజయవంతం అయ్యే విధంగా చూడాలని తెనాలి సబ్ కలెక్టర్ ప్రకర్ జైన్ ఆదేశించారు. తెనాలి సబ్ కలెక్టర్ కార్యాలయం నుంచి శుక్రవారం వీడియో కాన్ఫరెన్సు ద్వారా పలు సూచనలు చేశారు. అన్ని పొలిటికల్ పార్టీల నాయకుల సమక్షంలో ఓటర్ల జాబితా పబ్లిష్ చేసే విధంగా చూడాలన్నారు. అదే విధంగా ఈనెల 25వ తేదీన జరిగే జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ప్రజలకు అవగాహన కల్పించే విధంగా కార్యక్రమాలు




నిర్వహించాలన్నారు. ప్రతి బిఎల్వో వారి పరిధిలో కార్యక్రమాలను విధిగా చేయాలన్నారు. ఓటర్ల జాబితా సాధ్యమైనంత వరకు పారదర్శకంగా చేయడం జరిగిందని, ఏవైనా పొరపాట్లు ఉంటే వాటిని ఫారం-8ద్వారా వారం రోజుల్లో సరిచేసుకొనే వెసులుబాటు ఉందన్నారు. ఓటర్ల జాబితా తయారీ అనేది నిరంతర ప్రక్రియ అని చెప్పారు. తహశీల్దార్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో తహశీల్దార్ ఎస్.శ్రీకాంత్ కేదార్‌నాథ్, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ జి.రామకృష్ణ, ఎన్నికల సీనియర్ అసిస్టెంట్ ఆనందరావు బిఎల్వోలు పాల్గొన్నారు.

# 'బొప్పన' మృతి పార్టీకి తీరనిలోటు



పొన్నూరు, జనవరి 19,ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, కసుకర్రు గ్రామ మాజీ సర్పంచి బొప్పన సుబ్బారావు మృతి పార్టీకి తీరని లోటని మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. మంచి హుషారుగా ఉంటూ అందరినీ కలుపుగోలుగా పలుకరించే బొప్పన మృతి వార్త జీర్ణించుకోలేకపోతున్నట్లు చెప్పారు. బొప్పన సుబ్బారావు మృతికి సంతాపం వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# కోడికత్తి శ్రీను కేసులో కోర్టులో సీఎం సాక్ష్యం చెప్పాలి

గుంటూరు విద్య, జనవరి 19,ప్రభాతవార్త : కోడికత్తి శ్రీను కేసులో సీఎం జగన్మోహనరెడ్డి ఎన్‌ఐఏ కోర్టుకి వచ్చి సాక్ష్యం చెపాల్లని దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షులు వడ్లమూరి కృష్ణస్వరూప్ డిమాండ్ చేశారు.విజయవాడలో జరిగిన పార్టీ రాష్ట్ర కమిటీ సమావేశంలో పాల్గొన్న సందర్భంగా ఆయన మాట్లాడారు,సీఎం జగన్మోహనరెడ్డి మీద కోడికత్తి శ్రీను దాడి కేసులో నేటికీ ముద్దాయిగా ఉన్న దళిత యువకుడు మాల సామాజికవర్గానికి చెందిన శ్రీను కి బెయిల్ రాకుండా రాష్ట్రప్రభుత్వం అడ్డుకుంటూ మానవ హక్కులను కాలరాస్తున్నారని ఆయన ఆరోపించారు.శ్రీను ఇప్పటికీ జైల్లోనే మగ్గుతున్నాడని ఆవేదన వ్యక్తంచేశారు.ఈ కేసులో ఫిర్యాదిదారుడు సీఎం జగన్మోహనరెడ్డి సాక్ష్యం చెప్పకుండా తప్పించుకుంటూ ముద్దాయిగా ఉన్న శ్రీను జైల్లోనే ఉండిపోయేలా జగన్ కుట్రలు చేశారని ఆరోపించారు.ఎన్నికల దృష్ట్యా దళిత బహుజన పార్టీ తరుపున అభ్యర్థులను అసెంబ్లీ,పార్లమెంట్‌కు నియోజకవర్గాలకు జాబితా ఫిబ్రవరి 5నాటికి తుది జాబితా సిద్ధం చేయాలని జిల్లా ఎన్నికల ఇన్‌చార్జులకు రాష్ట్ర కమిటీ బాధ్యులను కోరారు.దళిత సీఎం సాధన ఎన్నికల అజెండాతో పార్టీ పోటి చేస్తుందని కృష్ణస్వరూప్ ప్రకటించారు.రాష్ట్రంలో ఎస్సీ,ఎస్టీ,బిసి,క్రిస్టియన్,ముస్లీం తదితర మైనార్టీ ప్రజలంతా త్వరలో జరిగే ఎన్నికల్లో దళిత బహుజన పార్టీ అభ్యర్థులను ఆదరించాలని పిలుపునిచ్చారు.సమావేశంలో రాష్ట్ర అధ్యక్షురాలు దాసరి అన్నపూర్ణ,వర్కింగ్ ప్రెసిడెంట్ వారధి యాకోబు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ జిలాని,రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ ఉప్పడ రామచంద్రారెడ్డి,రాష్ట్ర ఉపాధ్యక్షులు జక్కుల నెలబాలుడు,రాష్ట్ర ఎన్నికల ఇన్‌చార్జీ డిఆర్‌విఎల్ రాజు,రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి గుమ్మడి మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# బాపట్ల జిల్లా వార్త



● వేమూరు ● రేపల్లె ● బాపట్ల ● పర్చూరు ● అద్దంకి ● చీరాల

# అంబేద్కర్ విగ్రహావిష్కరణ అభినందనీయం

రేపల్లె, జనవరి 19, ప్రభాతవార్త : స్టాచ్ ఆఫ్ సోషల్ జస్టిస్ భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సామాజిక న్యాయ మహా శిల్పం విజయవాడలో ఏర్పాటు చేయటం అభినందనీయమని మున్సిపల్ వైస్ చైర్మన్ జి.ప్రశాంత్‌కుమార్ అన్నారు. శుక్రవారం స్థానిక 19వ వార్డు నుంచి విజయవాడకు ఆర్టీసి బస్సులలో అంబేద్కర్‌వాదులు కదలివెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయవాధిగా, అధ్యా పకుడిగా, ఆర్థికవేత్తగా, సామాజిక సంస్కరణ వాదిగా దీన జనోద్ధరణకై అవిశ్రాంతంగా జీవితాంతం కృషి చేసిన మహనీయుడు భీమ్‌రామ్ రామ్‌జి అంబేద్కర్ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌గా ప్రజలందరికి సుపరిచితులన్నారు. సమసమాజం కోసం అంటరాని తనాన్ని నిర్మూలించేందుకు ఎనలేని కృషి చేశారన్నారు. ఇచ్చిన మాటకి కట్టుబడే తత్వం అంబేద్కర్ తత్వమన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోమన్‌రెడ్డి సమసమాజ స్థాపన కోసం విజయవాడ స్వరాజ్ మైదానంలో 206 అడుగుల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని 400 కోట్లతో నిర్మించటం అభినందనీయమన్నారు. ప్రపంచంలోని అతిపెద్ద స్టాట్యూటివ్‌గా అంబేద్కర్ విగ్రమం పేరు గడిస్తుందన్నారు. 60 బస్సులలో అభిమానులు బయలుదేరగా రేపల్లె నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జి ఈవూరి గణేష్ జెండా ఊపి బస్సులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చిత్రాల ఓబేదు, కిరణ్, దళిత నాయకులు పాల్గొన్నారు.





# అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలి

రేపల్లె, జనవరి 19, ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ సిఐటియు ఆధ్వర్యంలో గత 39 రోజులుగా సమ్మె చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి చీమకుట్టినట్లేనా లేదని సిఐటియు నాయకులు సిహెచ్ మణిలాల్ అన్నారు. శుక్రవార ం స్థానిక సిఐటియు కార్యాలయం వ ద అంబేద్కర్‌చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అంబేద్కర్‌గారి 200 అడుగుల విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న సందర్భగా అయినా రాజ్యాంగంలో అంబేద్కర్ పొందుపరిచిన కార్మికుల హక్కులను కాపాడాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మొండిగా ఉంటూ అంగన్‌వాడీలకు టెర్మినేషన్ నోటీసులను సిద్ధం చేయాలని, కొత్త నోటిఫికేషన్ కోసం ప్రిపేర్ చేయాలని అంగన్‌వాడీలను భయబ్రాంతులను చేయటం సిగ్గుచేటని, నా య్యయమైన అంగన్‌వాడి సమస్యలు పరిష్కారం చేయకుండా అ క్రమంగా తొలగించడమంటే సిగ్గుచేటన్నారు. ఈకార్యక్రమంలో యన్. క్రిష్ణకుమారి, రజని, నాగమణి, జయప్రద, శారదా, తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ విగ్రహావిష్కరణకు తరలి వెళ్లిన ప్రజలు

పెదకాకాని,జనవరి19ప్రభాతవార్త: మండలపరిధిలోని పలుగ్రామాలనుంచి విజయవాడలో నిర్మించిన 125అడుగుల అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు పెద్దసంఖ్యలోప్రజలు తరలి వెళ్లారు ఈకార్యక్రమానికిపొన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు కిలారి వెంకటరోశయ్య మండలప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా వారికి పలు గ్రామాలనుంచి బస్సులను ఏర్పాటుచేసి భోజనవసతి,మంచినీరు,మజ్జిగ ప్యాకెట్లను ఏర్పాటు చేయడం జరిగింది.ఆయా గ్రామాల్లోని సచివాలయ ఉద్యోగులని ఒక్కొక్క బస్సులకి ఇన్చార్జిగా నియమించి ప్రజలకు,మహిళలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగుచర్యలు తీసుకోవడం జరిగింది, పలుగ్రామంలోని దళితసం ఘనాయకులు ఎమ్మెల్యే కిలారి వెంకటరోశయ్యకు హర్షం వ్యక్తం చేశారు.






# 22న ప్రపంచ ప్రోస్థోడాంటిస్ట్ డే

పెదకాకాని,జనవరి19ప్రభాతవార్త: ప్రపంచప్రోస్థోడాంటిస్ట్ డే సందర్భంగా తక్కెళ్ళపాడులోని సిబార్‌ద ంత వైద్యకళాశాలలో పూర్తిగా,పాక్షికంగాపళ్ళు లేనివారికి తీసిపెట్టుకునే పద్ధతిలో ఉచితంగా పళ్ళుకట్టబడును అని డీన్ డాక్టర్ లింగమనేని కృష్ణప్రసాద్ తెలిపారు.ఈ సదవకాశం ఈనెల22వ తేదికళాశాలలోనికట్టుడుపళ్ళువిభాగము నందుపేర్లు నమోదుచేసుకున్నవారికి మాత్రమే అనిపేర్కొన్నారు.కనుక ఈఅవకాశాన్ని సంబందిత పేషెంట్లు అందరూ సర్వినియోగం చేసుకొవాల్సిందిగా కోరారు.మరన్ని వివరములకు డాక్టర్ జె.రవిరాకేష్ దేవ్ ఫోన్‌నెంబర్-9502067978,డాక్టర్ జి.ఫణికృష్ణ-9885342725 సంప్రదించాలన్నారు.

# టిడిపిలోకి భారీగా చేరికలు

పెదకాకాని,జనవరి19ప్రభాతవార్త: మండలపరిధిలోని తక్కెళ్ళపాడుగ్రామానికి చెందిన వైయస్ఆర్ సిపిపార్టీకి చెందిన పలువురునాయకులు శుక్రవారం పొన్నూరుమాజీ శాసన సభ్యులు ధూళిపాళ్ళ నరేం ద్రకుమార్ సమక్షంలో తెలుగుదేశంపార్టీలో చేరారు.తక్కెళ్ళపాడు గ్రామంనికి చెందిన యేగినేని విక్రమ్,కొమ్మూరి సదాశివరావు,పిల్లుట్ల సాంబశివరావు,కొమ్మూరి సీతరామయ్య,కొండూరి



సాంబశివరావు పలుకుంటుంబాలు తెలుగుదేశంపార్టీలో చేరడం జరిగింది.పార్టీలో చేరిన పలువురు నాయకులు మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి మూడురాజధానులు నిర్మిస్తానని ప్రకటించి ఆంధ్రప్రదేశ్ కి రాజధాని లేకండా చేశారాని,గ్రామాల్లో మౌలిక సదుపాయాలు చేసుకోటానికి నిధులు లేకుండా చేశారాని,మైనారిటి,బిసి,ఎస్సీ,ఎస్టీలను కార్పొరేషన్‌లో నిధులు కేటాయించకుండా మోసం చేశారాని,విద్యార్థులను ఉద్యోగాలు కల్పించడంలో మోసపూరితమైనహామీలతో యువతను తప్పుదోవ పట్టించారని తెలిపారు.ఈరాష్ట్రానికి చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాం అభివృద్ధి చెందుతుందని,పొన్నూరు నియోజకవర్గంలో ధూళిపాళ్ళ నరేంద్రకుమార్‌ని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని శబదం చేశారు,ఈకార్యక్రమంలో మండలఅద్యక్షులు వలివేటిమురళి,గ్రామఅధ్యక్షులు ఆలపాటిసంపత్,మోపర్తివేణు,భైరపనేని లక్ష్మినారయణ, కూచిపూడి రాజేష్, మోపర్తిసంజీవ్,నందిపాటి నాగేశ్వరరావు,బండ్లమూడిశ్రీనివాసరావు,తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

# విజయవాడకు తరలివెళ్ళిన వైకాపా శ్రేణులు

పొన్నూరు, జనవరి 19,ప్రభాతవార్త: విజయవాడలో శుక్రవారం ప్రారంభించనున్న అతిపెద్ద భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాష్కరణకు మండలం నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు తరలి వెళ్ళారు. విగ్రహావిష్కరణ కోసం అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. బస్సుల ఏర్పాటు, వెళ్ళే వారికి అల్పాహార ప్యాకెట్లను అందజేశారు. కార్యక్రమానికి తరలి వెళ్ళేందుకు స్వచ్ఛందంగా పెద్ద ఎత్తున పాల్గొన్నారు. వివిధ గ్రామాలు, వార్డుల నుంచి ఏర్పాటు చేసిన బస్సులకు ఆయా వార్డులకు సంబంధించిన నాయకులు నాయకత్వం వహించారు. అంబేద్కర్ అభిమానులు, వైకాపా నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వెళ్ళారు.



# సమన్వయంతో పార్టీ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్దాం

పొన్నూరు, జనవరి 19,ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ పొత్తులో భాగంగా ఉమ్మడిగా నిర్వహించే పార్టీ కార్యక్రమాలను గ్రామస్థాయి, వార్డుస్థాయిలోకి తీసుకెళ్లేందుకు ఇరు పార్టీల కార్యకర్తలు, నాయకులు సమన్వయంతో పనిచేయాలని మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్,జనసేన పార్టీ ఇన్‌చార్జి వడ్రాణం మార్కండేయబాబు పిలుపునిచ్చారు. మండల కేంద్రమైన చేబ్రోలు టిడిపి కార్యాలయంలో శుక్రవారం ఇరు పార్టీల నియోజకవర్గస్థాయి ఆత్మీయ



సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సభలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో నారా చంద్రబాబునాయుడు, పవన్ కళ్యాణ్ చేపడుతున్న కార్యక్రమాలను గ్రామస్థాయికి తీసుకెళ్ళేందుకు ప్రతి కార్యకర్త సైనికుడిగా పనిచేయాలన్నారు. రానున్న ఎన్నికల్లో వైకాపాను చిత్తు చిత్తుగా ఓడించడమే ధ్యేయంగా పనిచేయాలన్నారు. వైకాపాని ఓడించి రాష్ట్రాలన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఇరు పార్టీల మధ్య సమన్వయం ఉంటేనే సైకో జగన్‌ను ఇంటికి సాగనంపవచ్చన్నారు. ప్రతి ఓటరును చైతన్య పరచి రాష్ట్రంలో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటుకు కృషి చేయాలన్నారు. ఈ రెండు పార్టీల పాలన ఈ రాష్ట్రానికి అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో ఇరు పార్టీలకు చెందిన నియోజకవర్గంలోని అన్ని మండలాల నాయకులు పాల్గొన్నారు.

# సమస్య పరిష్కారమయ్యేదాకా సమ్మె చేస్తాం

పొన్నూరు, జనవరి 19,ప్రభాతవార్త: ప్రభుత్వం తమ సమస్యను పరిష్కరించే వరకు సమ్మె కొనసాగిస్తామని, ప్రభుత్వం ఎన్ని ఎస్మాలు ప్రయోగించినా, ఎన్ని షోకాజ్ నోటీసులు ఇచ్చి భయపెట్టాలని చూసినా తగ్గేదేలేదని అంగన్‌వాడీ నాయకులు స్పష్టం చేశారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయం నుంచి ర్యాలీగా బయలు దేరి ఐలాండ్ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి మెమోరాండం అందజేసిన అనంతరం ఐసిడిఎస్ ప్రాజెక్టు వరకు ర్యాలీ సాగించారు. కార్యాలయం ఎదుట బైఠాయించి కొద్దిసేపు ధర్నా నిర్వహించారు. అనంతరం ఇటీవల ఇచ్చిన షోకాజ్ నోటీసుకు సమాధానం ఇచ్చారు. ప్రస్తుతం ప్రభుత్వం ఇచ్చే జీతం ద్వారా బ్రతకడం కష్టంగా ఉందన్నారు. పెట్రోలు, డీజిల్ ధరలతోపాటు అన్ని నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయన్నారు. దీంతో బ్రతుకు జీవనం కష్టంగా మారిందన్నారు. జగనన్న ఇచ్చిన వాగ్దానాన్ని అమలు చేసే వరకు సమ్మె కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కొన్ని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు నిమ్మకూరి రమేష్‌బాబు, నన్నపనేని శివాజి, దండా లక్ష్మీనారాయణ, సుకన్య, పిడి విజయలక్ష్మి పాల్గొన్నారు.




# వైకాపాకు 'కొండిబోయిన' రాజీనామా



పొన్నూరు, జనవరి 19,ప్రభాతవార్త: పార్టీ అభివృద్ధికి శక్తివంచన లేకుండా పనిచేసిన తనకు పార్టీ అధికారంలోకి వచ్చాక కూడా న్యాయం జరగనప్పుడు పార్టీలో ఉండడం అనవసరమని వైకాపా పార్టీకి రాజీనామా చేస్తున్న ఆ పార్టీ మాజీ పట్టణ బీసిసెల్ అధ్యక్షుడు కొండిబోయిన బ్రహ్మయ్య చెప్పారు. సామాన్య బేల్దారి మేస్త్రీగా ఉంటూ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో ప్రవేశపెట్టి ఫీజు రీఎంబర్స్‌మెంట్‌తో నా కుమారులను ఉన్నత చదువులు చదివించుకున్నట్లు చెప్పారు. రాజశేఖరరెడ్డి మరణానంతరం ఆయన తనయుడు జగన్మోహనరెడ్డి స్థాపించిన వైకాపాలో చేరి పార్టీ అభివృద్ధికి కృషి చేయడం జరిగిందన్నారు. జగన్మోహనరెడ్డి ఆదేశాలతో పొన్నూరు సమన్వయకర్తగా వచ్చిన రావి వెంకట రమణ నేతృత్వంలో పార్టీ అభివృద్ధికి కృషి చేశానన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవడం జరిగిందన్నారు. తాను చేసిన కష్టాన్ని గుర్తించి తనను పట్టణ బీసిసెల్ అధ్యక్షుడిగా నియమించడం జరిగిందన్నారు. అయితే 2019ఎన్నికల తర్వాత మాజీ ఎమ్మెల్యే నామీద, నా కుమారులు, అనుచరులపై 307సెక్షన్ల కింద కేసులు నమోదు చేయించి కోర్టు చుట్టూ తిప్పుతున్నారన్నారు. ఈ కేసుల విషయంలో పార్టీ పెద్దలను, స్థానిక ఎమ్మెల్యేని ఎన్నిసార్లు కలిసి మొరపెట్టుకున్నా ప్రయోజనం లేక పోవడంతో పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు చెప్పారు. నా మూడో కుమారుడు ఉన్నత చదువులు కోసం కెనడా వెళ్ళవలసి ఉన్నప్పటికీ ఈ కేసుల కారణంతో విదేశాలకు వెళ్ళలేకపోతున్నాడని వాపోయాడు. నాకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఒక్క ఓటు కూడా ప్రభావితం చేయలేని వ్యక్తికి నా పదవి ఇచ్చి నా మనోభావాలను దెబ్బతీశారని చెప్పారు. ముఖ్యమంత్రి, పార్టీ అధినేత జగన్మోహనరెడ్డి ఈ విషయంపై స్పందించాలని కోరారు. త్వరలో నా కార్యచరణను ప్రకటిస్తానని బ్రహ్మయ్య చెప్పారు. ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య కక్షసాధింపు చర్యలకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు వైకాపా పట్టణ మాజీ బీసిసెల్ అధ్యక్షుడు కొండిబోయిన బ్రహ్మయ్య చెప్పారు.

# వంగవీటి మోహన రంగాకు క్షీరాభిషేకం

పొన్నూరు, జనవరి 19,ప్రభాతవార్త: పేద, బడుగు, బలహీన వర్గాల ఆశాజీవి స్వర్గీయ వంగవీటి మోహనరంగా ఆశయ సాధనకు కృషి చేస్తానని మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. మండల కేంద్రమైన చేబ్రోలు సెంటర్‌లోని వంగవీటి మోహనరంగా విగ్రహానికి శుక్రవారం ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ పాలాభిషేకం చేశారు. వంగవీటి మోహనరంగా ఆశయాలను సాధించేందుకు జనసేన పార్టీ, టిడిపి పార్టీ సమన్వయంతో ముందుకు సాగుతామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సమన్వయకర్త వడ్రాణం మార్కండేయబాబు తదితరులు పాల్గొన్నారు.



# దార్శనికుని దివ్యస్మృతికి దారుణ అవమానమిది

పొన్నూరు, జనవరి 19,ప్రభాతవార్త: దళితుల అభివృద్ధికి, అభ్యున్నతికి వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి చర్యలు చేపట్టకుండా గతంలో ఉన్న అన్ని పథకాలను తొలగించి, అతిపెద్ద అంబేద్కర్ విగ్రహాలు ఏర్పాటు చేసి దళితులపై కపట ప్రేమను చూపుతోందని ఇది సరైన విధానం కాదని, 80శాతం వున్న దళితుల ఓట్లతో అధికారాన్ని చేపట్టి అధికారంలోకి వచ్చాక వారిపై మానభంగాలు, దోపిడీలు, దాడులు చేస్తూ తీవ్రంగా దళితులను అవమానపరిచిందని పలువురు నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద శుక్రవారం రాత్రి ప్లకార్డులు ధరించి నిరసన తెలిపారు. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్, ఎస్సీ, ఎస్టీ కార్పోరేషన్ నిధులు ఏమయ్యాయని ప్రశ్నించారు. ఒక వైపు దళితులను అవమానిస్తూ, వారి అభివృద్ధికి సంబంధించిన పథకాలను రద్దు చేస్తూ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం దార్శనికుని దివ్యస్మృతికి దారుణ అవమానం చేయడమేనన్నారు. టిడిపి దళితులు అభివృద్ధికి ప్రవేశపెట్టిన 27పథకాలను ఎత్తేశారన్నారు. 2019ఎన్నికల్లో ఇచ్చిన ఒక్క వాగ్దానాన్ని కూడా అమలు చేయలేదన్నారు. ఇంకో రెండు, మూడు నెలల్లో జరిగే ఎన్నికల్లో జగన్‌ను ఇంటికి పంపడం ఖాయమన్నారు. పఠాన్ ఫిరోజ్‌ఖాన్, బండ్లమూడి బాబూరావు, మాదల వెంకటేశ్వరరావు, బొర్రు రామారావు, తోటకూర నరేష్, షేక్ బాజి సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.





**నటుడిగా ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని 50 ఏళ్లు సినీప్రయాణం పూర్తిచేసుకోవటం అదృష్టంగా భావిస్తున్నానని ప్రముఖ నటుడు నరేష్ అన్నారు.. ఇదంతా ప్రేక్షకుల ప్రేమాభిమానాల వలనే సాధ్యమవుతుందన్నారు. నా జీవితకాలం సినీ పరిశ్రమకు సేవ చేస్తానని అన్నారు. నటుడిగా ఆయన సినీ ప్రయాణం 50 ఏళ్లు పూర్తవుతోంది. ఈనేపథ్యంలో ఆయన మీడియాతో మాట్లాడారు.**

# ఇది నా అదృష్టంగా భావిస్తున్నా....

**ఈ గోల్డెన్ జూబ్లీ జర్నీ ఎలా అన్పిస్తోంది?**

ఊహ తెలిసినప్పటి నుంచి నాకు తెలిసిందల్లా కృష్ణగారు, అమ్మ విజయనిర్మలగారి మేకప్‌రూమ్, పొద్దున్నే మద్రాసులో వచ్చి కలిసే ప్రజలు, స్టూడియో వాతావరణం, ఇలా వీటి చుట్టూనే పెరిగాను... ఇదే నా జీవితం కావాలని కోరుకున్నాను.. 9వ ఏట పండంటిక ాపురం.. లాంటి అద్భుతమైన చిత్రంలో అరంగేట్రం చేశాను.. అయితేబాల నటులుగా వచ్చినవాల్లు హీరోలుగా సక్సెస్‌కారని చెబుతుంటారు.. ఈ భయం ఉండేది. అయితే, దాని గురించి పెద్దగా ఆలోచించలేదు.. ఒక్క సినిమా హీరోగా నటిస్తూ చాలని అనుకున్నాను... అనుకోకుండా అమ్మగారి ప్రేమ సంకెళ్లు, జంధ్యాల గారి నాలుగుస్తంభాలాట..ఇలా రెండు సినిమాలు వచ్చాయి.. నాలుగు స్తంభాలతో నాకు అద్భుతమైన కెరీర్ స్టార్ట్ అయ్యింది.. నా ఫస్ట్ ఇన్నింగ్స్‌లో జంధ్యాలగారు, అమ్మ , విశ్వనాథ్, బాపు, రమణ, ఈవివి సత్యనారాయణ, వంశీ, రేలంగి నరసింహారావు వంటివార్లతో కలిసి పనిచేసే అదృష్టం దొరికింది... వీరందరూ నా విజయానికి పునాది వేశారు.. ఈసందర్భంగా అందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నాను. ఒక మంచి యాక్టర్ కావాలని పరిశ్రమలోకి వచ్చాను.. ప్రతిసినిమాలో ఏదో ఒక కొత్తదనం ప్రయత్నించాను.. ఎన్నో విజయవంతమైన చిత్రాలు చేశాను. అయితే రాజీపడి సినిమాలు చేయటం నాకు ఇష్టం లేదు.. అద్భు తమైన విజయాలు వచ్చినప్పటికీ నేను అనుకున్న సినిమాలు చేయలేకపోతున్నానే ఒక చిన్న నిరాశతోనే తొలి ఇన్నింగ్స్ ఎండ్ అయ్యింది.. నేను రీల్, రియల్ లైఫ్‌లో కొంచెం అడ్వెంచరస్ పర్సన్‌ను. రిస్కులు తీసుకుంటాను... నా మనసుకి నచ్చిది చేస్తాను. కొంతకాలం రాజకీయాల్లో పనిచేశాను.. తర్వాత సోషల్ సర్వీస్ లోకి వచ్చాను..

ఈ క్రమలో దాదాపు పదేళ్లపాటు పరిశ్రమకు దూరమయ్యాను.. సెకండ్ ఇన్నింగ్స్ పలు వైవిధ్యమైన పాత్రలు వచ్చినపుడు నటుడు ఎస్వీ రంగారావుగారిని స్ఫూర్తిగా తీసుకుని చేశాను.. పరిశ్రమలో ఓర్పు, క్రమశిక్షణ చాలా అవ సరం... ఇవి మా అమ్మగారి నుంచి నేర్చుకున్నాను.. సెకండ్ ఇన్నింగ్స్‌లో మీ శ్రేయోభిలాషి, గుంటూరు టాకీస్, అఆ., దృశ్యం చిత్రాల్లో వైవిధ్యమైన పాత్రలు రావటంతో నాకు పరిశ్రమలో కొత్త మెరుగు వచ్చింది.. సెకండ్ ఇన్నింగ్స్‌లో కొత్త, వైవిధ్యమైన పాత్రలు రావటం ఆనందంగా ఉంది.. ఈ సందర్భంగా, దర్శక, నిర్మాతలకు ధన్యవాదాలు.. ఒక నటుడు పదేళ్లు ఉండటమే గొప్ప.. ఇంతమందికి ధన్యవాదాలు చెబుతూ, 50 ఏళ్లు గడపటం ఆనం దంగా ఉంది... గత ఏడాది సామజవరగన నాకు చాలా మంచి బూస్ట్ ఇచ్చింది.. లీడ్‌రోల్‌లో చేసిన మళ్లీపెళ్లితో పాటు ఓటిటిలో చేసిన ఇంటింటి రామాయణం, మాయాబజార్ మంచి విజయాలు సాధించాయి... ఇన్ని అవకశాలను సద్వినియోగం చేసుకుని విజయవతంగా 50ఏళ్లుపూర్తి చేసుకోవటం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నాను. ఒక నటుడిగా, ఎలాంటి పాత్రలు చేయాలని అనుకున్నానో దానికి మించిన పాత్రలు వస్తున్నాయి.. కోవిడ్ తర్వాత పెద్ద మార్పు వచ్చింది... తరం మారుతోంది.. నేను అన్నితరాలతో కలసిరాటం అనేది నా అదృష్టం.. ఈ 50వ ఏట నాకు చాలా అరుదైన గౌరవాలు వచ్చాయి. యునైటెడ్ నేషన్స్ 'సర్' నైట్ వుడ్‌తో సత్కరించటం ఒక అరుదైన గౌరవం.. ఇన్ని విజయాలతో పాటు ఇన్ని గౌరవాలు దక్కటం ఒక నటుడికి అరుదుగా జరుగుతుంది.. ఇదంతా ప్రేక్షకుల ప్రేమాభిమానాల వలనే సాధ్యపడింది.

**కృష్ణ, విజయనిర్మల లేని లోటుని ఎలా భర్తీచేస్తున్నారు?**

ఇల్లు ఒక పండగలా ఉండేది... కృష్ణగారు, అమ్మ ఇందిరమ్మగారు రమేష్, ఇంతమంది వెళ్లిపోవటం అనేది దాదాపుగా ఒక డిప్రెషన్‌కు తీసుకెళ్లింది.. ఏదేమైనా వాళ్ల ఆశీస్సులు ఉంటాయని ఎపుడూ నమ్ముతాను. వాళ్ల ఆశయాలను ముందుకు తీసుకెళతామన్నారు. అయితే ఈసక్సెస్‌ను వాళ్లు చూడలేకపోతున్నారనే బాధ మాత్రం మనసులో ఉంటుంది.. వాళ్లని చలా మిస్ అవుతున్నాం..వారు లేని లోటు ఎప్పటికీ ఉంటుంది.

**మళ్లీ రాజకీయాల్లోకి వచ్చే ఆలోయన ఉందా?**

రాజకీయాల్లోకి ఒక సేవాభావంతోవెళ్లాను.. అప్పటికీ ఇప్పటికీ రాజకీయాల్లో చాలా మార్పులు వచ్చాయి. ఇపుడున్న పరిస్థితిలో అటు డైవర్ట్ కావటం కరెక్ట్‌కాదు.. ఏ ప్రభుత్వమనా సినీ పరిశ్రమ కు తగిన గౌరవం, ప్రాధాన్యత ఇవ్వాలని కోరుకుంటాను.. నంది అవార్డులను పరిశ్రమ చాలా గౌరవంగా చూస్తుంది. కానీ ఇపుడా అవార్డులను ప్రదానం చేయటం లేదు. ఒకతరం నటులు ఆ అవార్డులను చూడలేదు.. నంది అవార్డు వేడుకని మళ్లీ పునర్నిర్మించాలని కోరుకుంటున్నాను.

**మీ అబ్బాయి నవీన్ కె సలహాలు ఇస్తుంటారా?**

పరిశ్రమలో సక్సెస్, ప్రతిభను బట్టి వస్తుంది.. నవీన్ పరిశ్రమలోకి తనకు తానై వచ్చాడు.. హీరోగా సినిమా చేశాడు.నవీన్‌కు దర్శకుడిగా మంచి భవిష్యత్ ఉంటుందని నమ్ముతున్నాను.

**మీరు ఇంకా చేయాలనుకునే డ్రీమ్ రోల్స్ ఉన్నాయా?**

చాలా ఉన్నాయి. అలాంటివి వస్తున్నాయి కూడా.. ఇపుడునన సామాజిక పరిస్థితుల్లో కొత్తకొత్త పాత్రలు వస్తున్నాయి.. మంచి నెగటివ్ రోల్స్ చేయాలని ఉంది.. అలాంటివి కూడ వస్తున్నాయి.. నేను చేయదగ్గ లీడ్‌రోల్స్‌లో కూడ సినిమాలు చేస్తున్నాను.. మంచి బ్యానర్‌తోపాటు కొత్తవాళ్లతో వస్తున్న ప్రిపరెన్స్ ఇస్తున్నాను.. కథ, పాత్ర నచ్చితే రెమ్యూనరేషన్ గురించి ఎపుడూ ఆలోచిం చను..

**విజయకృష్ణ గ్రీన్ స్టూడియోస్ గురించి చెప్పండి?**

విజయకృష్ణ గ్రీన్ స్టూడియోను కంప్లీట్ మోడరన్ స్టూడియోగా చేస్తున్నాం.. వర్చువల్ ఫ్లోర్స్ రూపొందించాలనే ఆలోచన కూడ ఉంది. అలాగే త్వరలో మా బ్యానర్‌లో ఒక ప్రొడక్షన్‌ను అనౌన్స్ చేస్తాం.. ఎంతకాలం నటుడిగా ఉంటానో అంతకాల పరిశ్రమకు సేవ చేస్తాను.

**మహేష్‌బాబు,, రాజమౌళి గురించి?**

మహేష్‌కు మాస్, క్లాస్, అన్నివర్గాల్లో ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది., రాజమౌళిగారు ప్రపంచానికి ఇండియన్ సినిమాను పరిచయం చేసిన ఐకాన్... వాళ్ల ఇద్దరి కాంబినేషన్‌లో వచ్చేసినిమా తెలుగు సినీ పరిశ్రమను నెక్ట్స్‌లెవల్‌కు తీసుకెళ్తుందని నమ్ముతున్నాను..

**మీ సినిమాల్లో టాప్ 5 అటే ఏం చెబుతారు?**

అలా చెప్పటం కష్టం.. లిస్టు చాలా పెద్దదగా ఉంటుంది (నవ్వుతే), నాలుగుస్తంభాలాట, శ్రీవారికి ప్రేమలేఖ, చిత్రం భళారే విచిత్రం, జంబలకిడి పంభ,, పోలీసు భార్య ఇలా చెబితే చాలా ఉంటాయి.. సెకండ్ ఇన్నింగ్స్‌లో గుంటూరు టాకీస్, సామజవరగమనా. మళ్లీ పెళ్లి, ఇంటింటి రామాయణం,..ఇలా చాలా మంచి చిత్రాలు ఉన్నాయి..



న్యూ ఫొటో షూట్ సీరత్ కపూర్

# వరుణ్‌తేజ్ 'మట్కా' విశేషాలు

మెగా ప్రిన్స్ వరుణ్‌తేజ్, పలాస 1978, శ్రీదేవి సోడా సెంటర్‌ఫేమ్ కరుణకుమార్ దర్శకత్వం వహిస్తున్న మట్కా చిత్రంతో పాన్‌ఇండియన్ అరంగేట్రం చేస్తున్నారు. వైర ఎంటర్‌టైన్ మెంట్స్‌పై నిర్మాత విజయేందర్‌రెడ్డి తీగల, రజనీ తాళ్లూరి ఎస్‌ఆర్‌టి ఎంటర్‌టైన్‌మెంట్స్‌తో కలిసి ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో వేసిన భారీసెట్‌లో షూటింగ్ జరుగుతోంది... మట్కా హై బడ్జెట్, అత్యుత్తమ సాంకేతిక ప్రమాణాలతో బిగ్ కాన్వాస్‌పై రూపొందుతోంది.. వరుణ్‌తేజ్‌కి పుట్టినరోజు శుభాకాంక్షలు చెబుతూ, మట్కా ప్రిమైజ్‌ను చూపించటానికి ఓపెనింగ్ బ్రాకెట్ వీడియోను మేకర్స్ విడుదల చేశారు.. కథానాయకుడు గ్రామఫోన్‌లో మ్యూజిక్‌ని ప్లే చేయటంతో ఇది ఓపెన్ అవుతుంది.. ఇది రెండు వేర్వేరు టైమ్‌లైన్‌లలో పాత్రలను ప్రజెంట్ చేస్తుంది.. నవీన్‌చంద్ర గ్యాంగ్‌స్టర్‌గా కన్పించకారు.. పి.రవిశంకర్ పోలీసు ఆఫీసర్‌గా నటించారు.. కథానాయకుడు చైల్డ్‌వుడ్ పోర్షన్‌లోకబడ్డీ ఆడుతూ కన్పించాడు.. అతను గ్యాబ్లింగ్ మాఫియాకు అధిపతిగా ఎదుగుతాడు.. సిగార్ తాగుతూ ఎవరికో ఫోన్‌లో ప్రామిస్ అనటం ఆసక్తికరంగా ఉంది.. క్లిప్‌లో వరుణ్‌ను పూర్తిగా చూపించనప్పటికీ చాలా పవర్‌ఫుల్ క్యారెక్టర్‌ను పోషించటానికి అతను పూర్తిగా మేకోవర్ అయినట్టు తెలుస్తోంది.. అతని డ్రెస్సింగ్ 80ల నాటి ఫ్యాషన్ స్టయిల్‌ను పోలి ఉంది.. వరుణ్ హావభావాలు, పవర్‌ఫుల్ స్క్రీన్ ప్రజెన్స్‌తో ఇంటెన్స్‌ను తీసుకొచ్చారు. ప్రామిస్ అనే డైలాగ్ బలమైన ప్రభావాన్ని చూపుతోంది.. యావత్ దేశాన్ని కదిలించిన యదార్ధ సంఘటనల ఆధారంగా మట్కా కథను రూపొందించారు. 24ఏళ్లుగా సాగే కథతో వరుణ్‌తేజ్ నాలుగు విభిన్నమైన గెటప్‌ల్లో కన్పించనున్నారు. ఈచిత్రంలో నోరాఫతేహి, మీనాక్షి చౌదరి హీరోయిన్లుగా నటించారు.. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో విడుదల కానుంది.



# '90'ఎస్ నా కెరీర్‌లో మరపురానిదిగా నిలిచిపోతుంది: శివాజీ

హీరో శివాజీ, వాసుకి ఆనంద్ సాయి ప్రధాన పాత్రల్లో ఆదిత్య హాసన్ దర్శకత్వంలో రూపొందిన వెబ్‌సిరీస్ 90స్... ప్రతి మధ్యతరగతి కుటుంబాన్ని ప్రతిభింబించే ఈ వెబ్‌సిరీస్‌ను ఎంఎన్‌ఓపీ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రాజశేఖర్ మేడారం, నవీన్ మేడారం నిర్మిస్తున్నారు. ఈటీవి విన్ వేదికగా జనవరి 5 నుంచి స్ట్రీమింగ్ అవుతున్న ఈ వెబ్‌సిరీస్ అన్నివర్గాల ప్రేక్షకుల్ని అలరించి ఘనవిజయాన్ని సాధించింది. ఈనేపథ్యలో యూనిట్‌గ్రాండ్ సక్సెస్‌మీట్ నిర్వహించింది... సక్సెస్‌మీట్‌లో హీరో శివాజీ మాట్లాడుతూ, 90స్.. ఒక్క ఎపిసోడ్ విన్నా ఒకే చేసే కథ ఇది. అంత బావుందన్నారు.. నేను చేసిన



మిస్సమ్మ అప్పటికి ఇండియన్ టాప్ 50 సినిమాల్లో ఒకటిగా నిలిచిందన్నారు.. ఇవాళ ఇండియన్ ఓటిటిలో టాప్5లో ఉండటానికి అన్ని క్వాలిటీస్ ఉన్న వెబ్‌సిరీస్ 90స్ అన్నారు. మంచి యంగ్ టీంత కలిసి ఈసిరీస్ చేశామన్నారు.. ఈ ఒక్క సిరీస్‌తో ఐదు లక్షల సబ్‌స్క్రైబర్స్ రావటం మామూలు విషయం కాదన్నారు.. ఆదిత్య అద్భుతంగా రాశారన్నారు. ఈ సక్సెస్ క్రెడిట్ తదే అన్నారు. 90స్ నా కెరీర్‌లో మొమరబుల్‌గా నిలిచిపోతుందన్నారు. ఇది ఫిలింలా కూడ విడుదల చేస్తారని అనుకుంటున్నానని అన్నారు. మంచి కంటెంట్‌ను ప్రోత్సహించటానికి ఈ వేడుకకు విచ్చేసిన ఆర్పీ పట్నాయక్ గారికి ధన్యవాదాలు అన్నారు. సురేష్‌గారు చక్కని మ్యూజిక్ అందించారన్నారు.. టీం అంతా బాగా పనిచేసిందన్నారు.. ప్రొడక్షన్ చాలా మంచిగాజరిగిందన్నారు.. ప్రతి క్యారెక్టర్‌ను అదు భ్తతంగా దర్శకుడు తీర్చిదిద్దారన్నారు..మౌళి, రోహన్, వాసంతిక అందరూ చక్కగా చేశారన్నారు. అన్ని పాత్రలకు మంచి పేరు వచ్చిందన్నారు. వాసుకి గారు చాలా అద్భుతంగా నటించారన్నారు.. కార్య క్రమంలో ఆర్పీ పట్నాయక్, వాసుకి, దర్శకుడు ఆదత్య హాసన్, సాయికృష్ణ మాట్లాడారు.

# 'గుంటూరు కారం' వసూళ్ల పట్ల చాలా సంతోషంగా ఉన్నాం: నాగవంశీ

అతడు, ఖలేజా వంటి కల్ట్ క్లాసిక్ సినిమాల తర్వాత సూపర్‌స్టార్ మహేష్‌బాబు, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కలయికలో వచ్చిన మూడో సినిమా గుంటూరు కారం.. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై ఎస్.రాధాకృష్ణ ప్రతిష్టాత్మకంగా నిర్మించారు. శ్రీలీల, మీనాచౌదరి హీరోయిన్లుగా నటించారు.. థమన్ సంగీతం అందించారు.. భారీ అంచనాల మధ్య సంక్రాంతి కానుకగా ఈనెల 12న విడుదలైంది.. మొదటివారంలోనే ఈసినిమా రూ.212 కోట్లకు పైగా గ్రాఫ్ రాబట్టి సంచలనం సృష్టించింది.. ఈనేపథ్యంలో తాజాగా నిర్మాత ఎస్.నాగవంశీ మీడియాతో మాట్లాడారు.మా గుంటూరు కాం సినిమా విడుదలై వారం రోజులైందని, కొందరి అంచనాలను తప్పని నిరూపిస్తూ ఈసినిమా భారీ వసూళ్లను రబట్టిందని తెలుపుతున్నామన్నారు. ఈసినిమా చాలా పెర్ఫార్మ్ చేసిందని, బయ్యర్లు అందరూ బ్రేక్ ఈవెన్‌కు చేరువయ్యారన్నారు. సినిమాకు ఇంత మంచి



ఆదరణ లభిస్తుందని అన్నారు. రివ్యూలు సినిమాపై ఎలాంటి ప్రభావం చూపలేదని, విడుదలైన రోజు ఉదయం కొందరు సోషల్‌మీడియా ద్వారా ప్రేక్షకులను గందరగోళానికి గురిచేసే ప్రయత్నం చేశార న్నారు. కానీ కుటుంబ ప్రేక్షకులు సాధారణ ప్రేక్షకులు ఎప్పుడైతే సినిమాకు రావటం మొదలుపట్టారో సాయంత్రానికి ఒక్కసారిగా టాక్‌మారిపోయిందన్నారు.. ఇది నేను చెప్పటం కాదని, ఇప్పటిదాకా సాధించిన వసూళ్లే చెబుతున్నాయని తెలిపారు. కుటుంబ ప్రేక్షకులు సినిమాను బాగా ఎంజాయ్ చేస్తున్నారని అన్నారు. తల్లీకొడుకుల సెంటిమెంట్ బాగా వర్కౌట్ అయ్యిందన్నారు. అందుకే ఈస్థాయి వసూళ్లు వస్తున్నాయన్నారు. కొందరు కావాలని టార్గెట్ చేశారనే అభిప్రాయాలున్నాయని, అర్ధరాత్రి ఒంటిగంట షోలు చేయటం వల్ల కూడ కాస్త మిస్ లీడ్ అయ్యారని, అన్పించిందన్నారు. దీన్ని ఫ్యామిలీ సినిమాగా ముందు మేం ప్రేక్షకుల్లోకి బలంగా తీసుకెళ్లలేదన్నారు.. గుంటూరు కారం ను పక్కా మాస్ ఫిల్మ్ అనుకుని, అభిమానులు ఏమైనా కాస్త నిరాశ చెందారేమో అన్పించిందన్నారు. ఇపుడు9 సినిమా పట్ల మేం చాలా సంతోషంగా ఉన్నామన్నారు. మాసినిమాను ఈస్థాయి వసూళ్లతో ఆదరిస్తూ, బయ ్యర్లను నిలబెట్టిన ప్రేక్షకులకు కృతజ్ఞతలు అని అన్నారు. గతంలో మా బ్యానర్ నుంచి పండక్కి ఒక సినిమా వచ్చిందని, సినిమా బాలేదని రివ్యూలు వచ్చాయని, వసూళ్లు కూడా ఆశించిన స్థాయిలో రాలేదన్నారు.. కానీ ఇపుడు గుంటూరు కారం చిత్రం రివ్యూలతో సంబంధం లేకుండా భారీ వసూళ్లు రాబడుతోందన్నారు. పండగ కారణమైతే అన్ని సినిమాలు హిట్ కావాలి కదా.. పండక్కి వచ్చి ఫ్లాప్ అయిన సినిమాలు కూడ ఎన్నో ఉన్నాయన్నారు. మహేష్‌బాబుగారు ఈసినిమాపట్ల మొదటినుంచి చాల నమ్మకంగా ఉన్నారని, మొదటి రోజుకొందరి నుంచి నెగిటివ్ రివ్యూలు వచ్చినా మహేష్‌బాబుగారు ఏమాత్రం ఆందోళన చెందలేదన్నారు. రేపటి నుంచి ఈసినిమా వసూళ్లు ఎలా ఉంటాయో చూడండి అని అంటూ మాకు భరోసా ఇచ్చారన్నారు. ఆయన అంచాయే నిజమైందన్నారు. ఆయన ధైర్యమే ఈసినిమాకి ఈస్థాయి వసూళ్లు రావటానికి కారణమైందని అన్పించిందన్నారు. ఇది మాస్ సినిమా అని అందరూ భావించారని, త్రివిక్రమ్‌గారి శైలిలో ఉండేఫ్యామిలీ సినిమా అని ముందుగా ప్రేక్షకులకు తెలిసేలా చేయలేకపోయామన్నారు. అయినా జానర్‌ను బట్టి ఒక్కో సినిమా ఒక్కో ప్రాంతంలో ఎక్కువ వసూళ్లు రాబడుతుందన్నారు. కేవలం ఒక ఏరియా వసూళ్లను చూసి సినిమా ఫలితాన్ని నిర్ణయించలేమన్నారు. సినిమా విజయం అనేది మొత్తం వసూళ్లపై ఆధారపడి ఉంటుందన్నారు.

# 'సగిలేటి కథ' సెన్సార్ కంప్లీట్

రవి మహాదాస్యం, విషిక లక్ష్మణ్ జంటగా నటిస్తున్న చిత్రం సగిలేటి కథ... రాయలసీమ పల్లెటూరి నేపథ్యంలో సాగే ఈచిత్రానికి రాజశేఖర్ సుద్మూన్ దర్శకత్వం వహించారు.. హీరో నవదీప్ సిస్పేస్ సమర్పణలో , షేడ్ ఎంటర్‌టైన్‌మెంట్, అశోక్ ఆర్ట్స్ బ్యానర్‌లో దేవీప్రసాద్ బలివాడ, అశోక్ మిట్టపల్లి సంయుక్తంగా నిర్మించారు.. ఇప్పటికే రిలీజ్ అయిన ట్రైలర్ ప్రేక్షకులను ఆకట్టుకుంది... విడుదలైన సాంగ్స్‌కు కూడ మంచి అప్లాజ్ రావటం విశేషం.ఈ సినిమా సెన్సార్ కార్యక్రమాలు దిగ్విజయంగా పూర్తి చేసుకుని యుబిఎ సర్టిఫికెట్ అందుకుంది.. ఈచిత్రం చాలా నాచురల్‌గా సగటు ప్రేక్షకుడికి నచ్చేలా ఉందని,



ఇలాంటి రూటెడ్ కథలు మునుపెన్నడూ చూడలేదంటూ కచ్చితంగా ఈచిత్రానికి ప్రేక్షకులు బ్రహ్మరథం పడతారని సెన్సార్‌బోర్డు ముఖ్య సభ్యులు యూనిట్‌పై ప్రశంసలు కురిపించారు.. ఈసందర్భంగా యూనిట్ అక్టోబర్ 6న విడుదల తేదీని ప్రకటించారు.

# '105 మినిట్స్' ట్రైలర్ లాంచ్

హన్సిక హీరోయిన్‌గా రాజు దుస్సా దర్శకత్వంలో రుద్రాన్ష్ సెల్యూలాయిడ్స్,మాంక్ ఫిలిమ్స్ సంయుక్తంగా బొమ్మక్ శివ నిర్మాతగా వస్తున్న సినిమా 105 మినిట్స్..గతంలోవిడుదలైన మోషన్‌పోస్టర్‌కుమంచి స్పందన వచ్చింది.. ఇపుడు విడుదలైన ట్రైలర్ సినిమాపై భారీ అంచనాలు పెంచేసింది.. వినూత్న రీతిలో హన్సిక సినిమాలో చేసిన అదే క్యారెక్టర్ గెటప్‌లో స్టేజ్‌పైకి వచ్చి ట్రైలర్‌ను రిలీజ్ చేయటం కొత్తగా అన్పించింది.. ఒకో క్యారెక్టర్‌ను ఒక్కో షాట్‌లో చిత్రీకరించబడిన తొలి ప్రయోగాత్మక చిత్రంగా 105 మినిట్స్ సినిమాను నిర్మించారు.. తాజాగా పనోరమ స్టూడియో ద్వారా ట్రైలర్‌ను విడుదల చేశారు. జనవరి 26న చిత్రాన్ని విడుదల చేస్తున్నట్టు తెలిపారు. ఈసందరభ్ంగా హన్సిక మాట్లాడుతూ, 105 మినిట్స్ సినిమా రిలీజ్ అవుతున్నందుకు చాలా ఆనందంగా ఉందన్నారు. ఇది ఒక కంప్లీట్ ప్రయోగాత్మక చిత్రమని, 34 నిమిషాల షాట్‌ను సింగిల్ టేక్‌లో చేయటం అనేది నాకు కొత్త ఎక్స్‌పీరియన్స్‌లా అన్పించిందన్నారు. 8 రోజులు రిహార్సల్స్ చేసిన పార్ట్ అది అన్నారు. ఇలాంటి ప్రయోగాత్మక చిత్రాలు ఎన్నో ఉన్నాయన్నారు. ఈ మూవీకి



నన్ను సెలక్ట చేసుకోవటం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈనెల 26న విడుదల కానున్న మా చిత్రాన్ని చూసి సక్సెస్‌చేయాలని కోరుకుంటున్నానని అన్నారు. దర్శకుడు మాట్లాడుతూ, తొలిసారిగా దర్శకత్వం వహిస్తున్నచిత్రమన్నారు. నన్ను నమ్మి కంటెంట్‌ను నమ్మి ఈసినిమాను నిర్మించటానికి ముందుకు వచ్చిన నిర్మాత బొమ్మక్ శివగారికి ధన్యవాదాలు అన్నారు. ఈ కథను హన్సికగారి వద్దకు తీసుకెళ్లి నపుడు ఒప్పుకుంటారా? లేదా? అనే సందేహం కల్గిందన్నారు. కానీ కథ వినగానే సింగిల్ సిట్టింగ్‌లో నేనుసినిమా చేస్తున్నాను..అని చెప్పారన్నారు. ప్రేక్షకులు ఈచిత్రాన్ని ఆదరిస్తారనే నమ్మకం ఉందన్నా రు. కార్యక్రమంలో కోప్రొడ్యూసర్ సుమన్ మాట్లాడుతూ, నిజంగా నిర్మాత బొమ్మక్ శివ గారికి ఎతో గట్స్ ఉంటేగానీ ఇలాంటి కంటెంట్ యాక్సెప్ట్ చేయటం కష్టం అన్నారు. మా మాంక్ ఫిలిమ్స్ సంస్థ కూడ ఇలాంటి ఒక మంచి కంటెంట్‌తో డిస్ట్రిబ్యూషన్ థియేటరికల్‌గా డిజిటల్‌గా చేయాలని అనుకున్నామని తెలిపారు. ఈమధ్య థియేటర్ సినిమాఓటిటి సినిమా పార్ట్‌సినిమా అంటూ రకరకాలుగా వస్తున్నాయని, కానీ సినిమా ఒకటి దానితో అసోసియేట్ అయిన ప్రొడ్యూసర్ డైరెక్టర్ తీసుకునే విధానాన్ని బట్టి అది థియేటర్, ఓటిటి అని డిసైడ్ అయి ఉంటుందన్నారు.. ఇది ఒక మంచి కంటెంట్ ఉన్న థియేటర్‌సినిమా అన్నారు. ప్రస్తుతం ఈచిత్రాన్ని తెలుగులోనే వరల్డ్‌వైడ్‌గా రిలీజ్ చేసి, తర్వాత డిఫరెంట్ లాంగ్వేజసలో పాన్‌ఇండియా లెవల్‌లోతీసుకొస్తామన్నారు.

# 'పొట్టేల్' నుంచి 'నగిరి' పాట విడుదల

తొలి ఇండిపెండెంట్ చిత్రం 'బంధం రేగడ్'తో విమర్శకుల ప్రశంసలు అందుకున్న దర్శకుడు సాహిత్ మోత్కూరి రెండో చిత్రం సవారీతో బాక్సాఫీస్ హిట్ అందుకున్నారు.. ఇపుడు తన మూడవ చిత్రం పొట్టేల్‌తో రాబోతున్నారు.. నిసా ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై విశాంత్ రెడ్డి కుడితి, ప్రజ సన్నిధి క్రియేషన్స్‌పై సురేష్‌కుమార్ సడిగే నిర్మించిన ఈచిత్రంలో యువ చంద్ర కృష్ణ, అనన్య నాగళ్ల ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు.. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ ఇంపాక్ట్ వీడియోకు మంచి స్పందన వచ్చింది.. తాజాగా ఈచిత్రం నుంచి ఫస్ట్‌సింగిల్ నగిరో పాటను విడుదల చేశారు.. శేఖర్ చంద్ర ఈ పాటను బ్యూటిఫుల్ హార్ట్ టచింగ్ మెలొడీగా కంపోజ్ చేశారు..



అనురాగ్ కులకర్ణి, లాలస, ఆర్ తమ వోకల్స్‌తో మెస్మరైజ్ చేశారు. కాసర్ల శ్యామ్ అందించిన లిరిక్స్ మనసుని హత్తుకు న్నాయి... పాటలో విజువల్స్ చాలా ప్లజెంట్‌గా ఉన్నాయి.. లీడ్ పెయిర్ కెమిస్ట్రీ చూడముచ్చటగా ఉంది.యూనిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందనున్న ఈ చిత్రానికి మోనిష్ భూపతిరాజు సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు..

# రాహుల్ గాంధీపై మరో కేసు



**న్యూఢిల్లీ, జనవరి 19:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌పై మరో కేసు నమోదైంది. కాంగ్రెస్ తలపెట్టిన 'భారత్ జోడో న్యాయయాత్ర' మార్గంపై ఇచ్చిన మార్గదర్శకాలను ఉల్లంఘించారంటూ అస్సాం పోలీసులు ఈ కేసు నమోదు చేశారు. ఈశాన్య రాష్ట్రం మణిపూర్ నుంచి రాహుల్ నేతృత్వంలో మొదలుపెట్టిన ఈ యాత్ర గురువారం అస్సాంకు చేరుకుంది. గురువారం న్యాయ యాత్ర జోర్హాట్ పట్టణం చేసుకున్న సమయంలో కేటాయించిన మార్గం కాకుండా నిర్వాహకులు మరోవైపు వెళ్లారని అసోనసం పోలీసులు వెల్లడించారు. ఈ మారునప పట్టణంలో అంతరాయాలకు దారి తీసిందని తెలిపారు. ట్రాఫిక్ బారికేడ్లను తొలగించేలా, పోలీసులపై దాడి చేసేలా ప్రజలను నేతలు రెచ్చగొట్టారిన ఆ ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. రాహుల్‌తో పాటు యాత్ర నిర్వాహకులపై ఈ కేసు నమోదైంది. అయితే కాంగ్రెస్ నేతలు ఈ ఆరోపణలు తోసిపుచ్చారు. ఇదంతా యాత్రకు అడ్డంకులు సృష్టించే యత్నమని విమర్శించారు. 'మాకు కేటాయించినది ఇరుకైన మార్గం. మరోవైపు రద్దీ ఎక్కువగా ఉంది. దాంతో కొద్దిదూరం పక్కమార్గంలో ప్రయాణించాం. మొదటిరోజు అస్సాంలో యాత్ర విజయవంతంగా సాగడంతో ఆందోళనలో ఉన్న ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ, దానిని దారి మళ్లించే ప్రయత్నాలు చేస్తున్నారు' అని ఆగ్రహం వ్యక్తం చేసింది. మణిపూర్ నుంచి మహారాష్ట్ర వరకు 67రోజుల కొనసాగు 'భారత్ జోడో న్యాయయాత్ర' 15 రాష్ట్రాలు 100 లోక్‌సభ నియోజకవర్గాల పరిధిలో కొనసాగనుంది. జనవరి 14న మణిపూర్‌లోని థౌబల్ పట్టణంలో మొదలైన ఈ యాత్ర, దాదాపు 6,713 కిలోమీటర్ల మేర జరగనుంది. ఇది శుక్రవారంతో ఆరో రోజుకు చేరుకుంది. రాహుల్, ఇతర నేతలు యాత్రను అతిపెద్ద నదీదీవి అయిన మజులీలో పడవ ప్రయాణంతో మొదలుపెట్టారు.

## మణిపూర్‌లో మళ్లీ హింస.. ఐదుగురు మృతి

**ఇంఫాల్, జనవరి 19:** మెయితీ, కుకీ తెగల మధ్య వైరంతో గతేడాది ఈశాన్య రాష్ట్రం మణిపూర్ అట్టుడికిపోయింది. హింసాత్మక ఘటనలు, కాల్పులతో నిత్యం దద్దరిల్లిపోయింది. కేంద్ర బలగాలు రంగంలోకి దిగినా పరిస్థితి మారలేదు. అయితే గత కొన్ని రోజులుగా ఆ రాష్ట్రంలో హింస తగ్గి కొద్దిగా శాంతియుత పరిస్థితులు నెలకొంటున్నవేళ తాజాగా మరోసారి హింస చెలరేగింది. కాల్పుల మోతతో మళ్లీ మణిపూర్ వణికిపోయింది. మణిపూర్‌లో జరిగిన వేర్వేరు ఘటనల్లో దుండగులు జరిపిన కాల్పుల్లో అయిదుగురు పౌరులు చనిపోయారు. బిష్ణుపూర్ జిల్లాలో నలుగురు పౌరులు చనిపోగా, కాంగ్‌పోక్సి జిల్లాలో ఒక వ్యక్తి హత్యకు గురయ్యారు. ఈ ఘటనలతో రంగంలోకి దిగిన పోలీసులు నిందితుల కోసం గాలిస్తున్నారు. అయితే బిష్ణుపూర్‌లో చనిపోయిన వారిని ఓనామ్ బమోంజావో సింగ్, ఆయన కుమారుడు ఓనామ్ మణితోంబసింగ్, తియం సోమేంద్ర సింగ్, నింగ్‌థౌజంనబద్వీప్ సింగ్‌గా పోలీసులు గుర్తించారు. ఇక కాంగ్‌పోక్సిలో మరణించిన వ్యక్తిని తఖెల్లంబమ్ మనోరంజన్ అని తెలిపారు. అయితే అర్ధరాత్రి జరిగిన ఎదురు కాల్పుల్లోనే మనోరంజన్ మృతి చెందినట్లు పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. స్థానికంగా ఉన్న ఓ బంకర్ నుంచి మనోరంజన్ మృతదేహాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మరోవైపు తౌబల్ జిల్లాలో జరిగిన కాల్పుల్లో ముగ్గురు బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ సిబ్బందికి గాయాలయ్యాయి. అర్ధరాత్రి సమయంలో నిద్రిస్తున్న బిఎస్ఎఫ్ సిబ్బందిపై దుండగులు విచక్షణా రహితంగా కాల్పులకు తెగబడ్డారు. అంతకుముందు జరిగిన ఎదురుకాల్పుల్లో ఓ భద్రతా అధికారి మృతి చెందడం సంచలనంగా మారింది. గత యేడాది మే2న మణిపూర్‌లో మెయితీ, కుకీ తెగల మధ్య ఘర్షణ ప్రారంభమయింది. అప్పటి నుంచి రెండు తెగలప్రజలు ఒకరిపై ఒకరు హింసకు దిగుతున్నారు. ఈ హింసాత్మక ఘటనల్లో 200మందికిపైగా ప్రజలు చనిపోగా వేలాది మంది గాయాలపాలయ్యారు. అయితే కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు ఎన్నిచర్యలు తీసుకున్నా మణిపూర్‌లో హింసాత్మక ఘటనలు తగ్గడంలేదు.

## 'భారత్‌కు మోడీయే అత్యుత్తమ నాయకుడు'.. అమెరికన్ సింగర్



**న్యూఢిల్లీ, జనవరి 19:** భారత్‌కు ప్రధాని మోడీ అత్యుత్తమ నాయకుడని, తమ దేశంతో సంబంధాలు బలపడడానికి ఆయనే ప్రధాన కారణమని ప్రముఖ అమెరికన్ గాయని మేరీ మిల్బెన్ అన్నారు. ప్రధానిగా మోడీ మరోసారి ఎన్నికవ్వాలని చాలా మంది అమెరికన్లు కోరుకుంటున్నారని తెలిపారు. ఆయన ఎన్నికతో ఇరు దేశాల సంబంధాలు మరింత బలపడతాయన్నారు. 'ప్రధాని మోడీకి అమెరికాలో మద్దతు ఎక్కువ. 2024 ఎన్నికలు ఇరు దేశాలకూ కీలకం. వీటిఫలితాలు భారత్‌-అమెరికా సంబంధాలపై ప్రభావం చూపిస్తాయి. ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చే నాయకులను ఎన్నుకునే బాధ్యత మనదే. భారత్‌ను ప్రపంచంలోనే గొప్ప ఆర్థిక వ్యవస్థగా నిలిపేందుకు మోడీ కృషి చేశారు. ఆయన ప్రభుత్వం ఆధ్వర్యంలో టెక్నాలజీ సహా వివిధ రంగాల్లో భారత్ పురోగతి సాధించింది. దేశాధ్యక్షురాలిగా, కేంద్ర మంత్రివర్గంలో మహిళలకు అవకాశమిచ్చి వారి నాయకత్వాన్ని ప్రోత్సహించారు. అమెరికాకు సంబంధించినంత వరకు ఆయన గొప్ప నాయకుడు. భారత్‌లో మోడీకి పోటీ లేదు. ఇరు దేశాల మధ్య సంబంధాలను ఉన్నతస్థాయికి తీసుకెళ్లేందుకు ఆయన మరోసారి ప్రధానిగా ఎన్నికవుతారన్న నమ్మకం ఉంది' అని మేరీ మిల్బెన్ తెలిపారు. గతేడాది జూన్‌లో ప్రధాని మోడీ అమెరికా పర్యటన సందర్భంగా మిల్బెన్ భారత జాతీయ గీతం 'జనగణమన' ఆలపించారు. అనంతరం మన ప్రధాని మోడీ పాదాలను తాకి ఆశీర్వాదం తీసుకున్నారు. మరోసారి ఆగస్టులో మణిపూర్ అంశంపై ప్రధానికి మద్దతు పలికారు. అమెరికాలో ఈ యేడాది నవంబరులో అధ్యక్ష ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు ఆమె మద్దతు ప్రకటించారు.

## రష్యా, చైనా నౌకలపై దాడులు చేయం: ప్రకటించిన హౌతీ రెబల్స్



**చైనా, జనవరి 19:** ఎర్ర సముద్రంలో ఉద్రిక్తతల వేళ హౌతీ రెబల్స్ కీలక ప్రకటన చేశారు. చైనా, రష్యాకు చెందిన వాణిజ్య నౌకలపై దాడులు చేయబోమని, అవి సురక్షితంగా ప్రయాణించేందుకు సహకరిస్తామని వెల్లడించారు. గాజాపై ఇజ్రాయెల్ దాడులను వ్యతిరేకిస్తూ కొద్ది రోజులుగా ఎర్ర సముద్రంలో నౌకలపై హౌతీ రెబల్స్ దాడులు చేస్తున్నారు. వీటికి ప్రతిగా అమెరికా, బ్రిటన్ దళాలు యెమెన్‌లోని హౌతీల స్థావరాలపై విరుచుకుపడ్డాయి. 'రష్యా, చైనా సహా ఇజ్రాయెల్‌తో సంబంధం లేని వాణిజ్య నౌకలపై దాడులు చేయం. ఎర్ర సముద్రంలో వారి నౌకలు సురక్షితంగా ప్రయాణించవచ్చు. మా ఆదేశాలను నిర్లక్ష్యం చేసిన వారినే టార్గెట్ చేస్తాం. సాధారణ నౌకలను దెబ్బతీయాలన్నది మా ఉద్దేశం కాదు. గాజాలో మారణహోమాన్ని ఆపేందుకు ఆర్థికంగా ఇజ్రాయెల్‌ను కుంగదీయడమే మా అంతియ లక్ష్యం'అని హౌతీ సీనియర్ నాయకుడు మహమ్మద్ అల్‌-బుఖైతీ వెల్లడించారు. గతేడాది నవంబరులో ఇజ్రయెల్ వ్యాపారవేత్తకు చెందిన రవాణా నౌక 'గెలాక్సీ లీడర్'ను హైజాక్ చేయడాన్ని ఆయన సమర్థించుకున్నారు. ప్రస్తుతం బందీలు సురక్షితంగానే ఉన్నట్లు వెల్లడించారు. గురువారం హౌతీ స్థావరాలే లక్ష్యంగా అమెరికా వరుసగా ఐదోసారి దాడులు చేసినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ స్పందిస్తూ హౌతీలు మారకపోతే ప్రతీకార దాడులు కొనసాగుతాయని స్పష్టం చేశారు.



## వన్ నేషన్-వన్ ఎలక్షన్ రాజ్యాంగ విరుద్ధం

### కమిటీకి లేఖ రాసిన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు ఖర్గే

**న్యూఢిల్లీ, జనవరి 19:** ఒకే దేశం - ఒకే ఎన్నిక పేరుతో బిజెపి రాజ్యాంగ ప్రాథమిక హక్కులను కాలరాస్తోందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విమర్శించారు. వన్ నేషన్ - వన్ ఎలక్షన్ ఆలోచనను విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ ఆయన అత్యున్నత స్థాయి కమిటీ కార్యదర్శి నితేన్‌చంద్రకు శుక్రవారం లేఖ రాశారు. రాజ్యాంగ స్ఫూర్తికి, సమాఖ్య తత్వానికి విరుద్ధంగా ఈ విధానం ఉందని.. దీనిని కాంగ్రెస్ పూర్తిగా వ్యతిరేకిస్తుందని లేఖలో పేర్కొన్నారు. కమిటీలో వివిధ రాష్ట్రాల్లోని ప్రధాన ప్రతిపక్ష పార్టీలకు చోటు కల్పించలేదని, ఈ విషయంలో పక్షపాత ధోరణి అవలంబించారని ఆరోపించారు. వన్ ఎలక్షన్ అనే ఆలోచనను ఉన్నతస్థాయి కమిటీ ఇప్పటికైనా విరమించుకోవాలని.. దీనిని సంబంధించి ఏర్పాటైన హైపవర్ కమిటీని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అభివృద్ధి చెందుతున్న దేశాలకు ఒకే ఎన్నిక విధానం గొడ్డలిపెట్టులా మారుతుందని అభిప్రాయపడ్డారు. బిజెపి అధికార దుర్వినియోగానికి పాల్పడుతోందని విమర్శించారు. ఒకే ఎన్నికలంటూ బిజెపి సమస్యల నుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకు ప్రయత్నిస్తోందని ఖర్గే ఆరోపించారు.



## ఢిల్లీలోని డిఆర్‌డిఒ ఆఫీస్‌లో అగ్నిప్రమాదం

**న్యూఢిల్లీ, జనవరి 19:** ఉత్తర ఢిల్లీలోని డిఫెన్స్ రిసెర్చ్ అండ్ డెవలప్ మెంట్ ఆర్గనైజేషన్ (డిఆర్‌డిఒ) కార్యాలయంలో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది.దాంతో ఒక్క సారిగా తీవ్ర కలకలం చెలరేగింది. శుక్రవారం ఉదయం ఆఫీస్ ఆరో అంతస్తులోని ఓ గదిలో మంటలు ఎగిసిపడ్డాయి. వెంటనే సిబ్బంది పోలీసులకు సమాచారం ఇవ్వడంతో అగ్నిమాపక సిబ్బందితో కలిసి హుటాహుటిన ఘటనా ప్రాంతానికి చేరుకున్నారు. ఫైరింజన్ల సాయంతో మంటలను ఆర్పేశారు. తర్వాత కూలింగ్ ప్రాసెస్ నిర్వహించారు.అయితే ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదు. ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉందని అధికారులు తెలిపారు.

## వైమానిక రంగంలో మహిళా శక్తి పెరగాలి: సిద్ద రామయ్య

**బెంగళూరు,జనవరి 19,ప్రభాతవార్త ప్రతినిధి:** వైమానిక రంగంలోను మహిళా శక్తిను బలోపేతం చేసేందుకు కర్ణాటక సర్కారు అన్ని రకాల సాయాన్ని అందిస్తుందని ముఖ్యమంత్రి సిద్దరామయ్య చెప్పారు.ఆయన శుక్రవారం ఇక్కడి దేవ అభివృద్ధిలో కర్ణాటక ప్రపంచంలోనే నాలుగో స్థానంలో క్లస్టర్‌గా ఉందని చెప్పారు.వైమానిక క్లస్టర్‌ను అభివృద్ధి చేసేందుకు అన్నిరకాల సాయం ఇస్తా మన్నారు.ఫార్చున్ 500 ప్రముఖ కంపెనీల్లో 400పైచిలుకు సంస్థలు బెంగ



బెంగళూరు శివారులో బోయింగ్ సంస్థ ఏర్పాటుచేసిన బోయింగ్ సుకన్యా కార్యక్రమంలో పాల్గొన్న యువతులకు విమాననమూనాలను అందచేస్తున్న ప్రధాని మోదీ,సిఎం సిద్దరామయ్య తదితరులు

నహళ్లి అంతర్జాతీయ విమానాశ్రయం సమీపంలో బోయింగ్ వైమానిక సంస్థ 64ఎకరాల్లో అభివృద్ధి చేసిన ఏరో టెక్నాలజీ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ప్రారంభించి కార్యక్రమంలో మాట్లాడారు. వైమానిక రంగంలో అద్భుత విజయాలను సాధించిన బోయింగ్ సంస్థ దేశవ్యాప్తంగా వైమానిక రంగంలో యువతులకు శిక్షణ ఇచ్చే బోయింగ్ సుకన్యా ప్రాజెక్టును ప్రారంభించింది. టెక్నాలజీ ళూరులో ఉన్నాయని చెప్పారు.ట్రైనింగ్ పొందిన లేబర్ కర్ణాటకలో విపులంగా అందుబాటులో ఉన్నారు.

ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కంపెనీ ల ప్రారంభానికి కర్ణాటక అత్యుత్తమ పెట్టుబడుల వేదికనే కల్పిస్తోందన్నారు. ఏరోస్పేస్ డిఫెన్సు ఎగుమతుల్లో దేశంలోనే కర్ణాటక 65శాతం వాటాను కలిగిందని చెప్పారు.

## ఆదివారం నాటికల్లా లొంగిపోండి

### బిల్కిస్‌బానో కేసులో దోషులకు సుప్రీం ఆదేశాలు



**న్యూఢిల్లీ, జనవరి 19:** బిల్కిస్‌బానో కేసులో దోషులకు సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. లొంగిపోవడానికి మరింత సమయం కావాలంటూ వారు వేసిన పిటిషన్లను కోర్టు తోసిపుచ్చింది. వాటికి విచారణార్హత లేదని, ఆదివారం నాటికి వారంతా జైలు అధికారుల ముందు లొంగిపోవాలని సుప్రీం ధర్మాసనం ఆదేశించింది. 2002లో గోధ్రా రైలు దహనకాండ అనంతరం గుజరాత్‌లో అల్లర్లు జరిగినప్పుడు బిల్కిస్ బానో కుటుంబానికి చెందిన ఏడుగురిని దుండగులు హత్య చేశారు. ఐదు నెలల గర్భిణిగా ఉన్న బానోపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. ఈ కేసులో 11మంది దోషులు 15న వీరంతా జైలు నుంచి విడుదలయ్యారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై విచారణ జరిపిన సుప్రీం, వారి విడుదల చెల్లదని జనవరి 8న తీర్పు వెలువరించింది. వారంతా రెండు వారాల్లోగా జైలు అధికారుల వద్ద లొంగిపోవాలని ఆదేశించింది. అయితే తమకు కొన్ని కుటుంబ బాధ్యతలున్నాయని, లొంగిపోయేందుకు మరింత సమయం ఇవ్వాలంటూ వారు అత్యున్నత న్యాయస్థానంలో పిటిషన్లు వేశారు. ఈ క్రమంలోనే తాజా ఆదేశాలు వచ్చాయి.

## బంగ్లా ఖాళీచేసిన మహువా

**న్యూఢిల్లీ, జనవరి 19:** లోక్‌సభ నుంచి బహిష్కరణకు గురైన తృణమూల్ కాంగ్రెస్ మాజీ ఎంపి మహువా మొయిత్రా ప్రభుత్వ బంగ్లాను ఖాళీ చేయక తప్పలేదు. ఎంపీగా ఉన్నప్పుడు ఢిల్లీలో



ఆమెకు కేటాయించిన ప్రభుత్వ భవనాన్ని ఖాళీ చేయాలంటూ అధికారులు జారీచేసిన నోటీసుపై స్టే ఇచ్చేందుకు ఢిల్లీ హైకోర్టు గురువారం నిరాకరించింది. ఈ క్రమంలోనే శుక్రవారం బంగ్లా ఖాళీ చేయించేందుకు డైరెక్టరేట్ ఆఫ్ ఎస్టేట్స్ విభాగ అధికారులు ఆమె ఇంటికి వెళ్లారు. డిసెంబరు 8న మొయిత్రా లోక్‌సభ సభ్యత్వాన్ని రద్దు చేసిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో ఈ నెల 7వ తేదీలోగా ఆమెకు కేటాయించిన అధికార నివాసాన్ని ఖాళీ చేయాలంటూ గతంలో నోటీసులు ఇచ్చారు. దీనిపై ఆమె ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. కానీ ఈ పిటిషన్‌ను కోర్టు తిరస్కరించడంతో డైరెక్టరేట్ ఆఫ్ ఎస్టేట్స్ చర్యలు చేపట్టింది. లోక్‌సభలో ప్రశ్నలు అడిగేందుకు పారిశ్రామికవేత్త హీరానందాని నుంచి మొయిత్రా డబ్బులు, ఖరీదైన కానుకలు తీసుకున్నారని, పార్లమెంట్ లాగిన్‌ను దుబాయ్ నుంచి యాక్సెస్ చేశారని ఆరోపణలు వచ్చిన విషయం విదితమే. దీనిపై దర్యాప్తు చేపట్టిన ఎథిక్స్ కమిటీ, మహువా అనైతిక ప్రవర్తన, సభా ధిక్కరణకు పాల్పడ్డారని పేర్కొంది. నిబంధనలకు విరుద్ధంగా తన పార్లమెంట్ లాగిన వివరాలను బయటి వ్యక్తులకు ఇచ్చినట్లు తేల్చింది. ఈ నివేదికకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. దాంతో ఆమె లోక్‌సభ సభ్యత్వాన్ని రద్దుచేసి, సభ నుంచి బహిష్కరించింది.



# అయోధ్య విశేషాలు

## భవ్య మందిరం నుంచే దివ్యరామునిడి తొలిదర్శనం

### శిల్పి రూపొందించిన విగ్రహం తొలిచిత్రాలు విడుదల



**అయోధ్య, జనవరి 19:** ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్యలో రామమందిరం ప్రారంభోత్సవ గడువు సమీపిస్తున్న కొద్దీ వేడుకలు మరింత అట్టహాసంగా జరుగుతున్నాయి. 22వ తేదీకి మూడు రోజులు మాత్రమే మిగిలి ఉండటంతో భక్తుల తాకిడికూడా పెరిగింది. కోట్లాది మంది హిందువుల ఆరాధ్య దైవమైన శ్రీరాముడి జన్మస్థలంలో అత్యంత సుందర ఆలయం అందు బాటులోకి వస్తోంది. 15వ తేదీనుంచే ప్రారంభోత్సవ కార్యక్రమాలు మొదలయ్యాయి. ఆగమోక్తంగా పూజాదికాలు నిర్వహిస్తున్నారు. అయోధ్యనగరం మొత్తం ఆధ్యాత్మిక వాతావర ణం నెలకొన్నది. సరయూ నదీతీరం మొత్తం రామభక్తులతో నిండిపోయింది. ఘాట్లవద్ద భక్తులు రామనామ జపంతో తరించిపోతున్నారు. బాలరాముడు అయోధ్య ఆలయం ప్రవేశం చేసిన సంగతి తెలిసిందే. గర్భగుడిలో ప్రతిష్ఠించిన అనంతరం చిత్రాలను కూడా విడుదలచేసారు. ఈ విగ్రహం ముఖం పైభాగం మొత్తం వస్త్రాలతో కప్పి ఉంచారు. శుక్రవారం మధ్యాహ్నం ప్రత్యేక పూజలుచేసిన తర్వాత చిత్రాలను విడుదల చేసారు. మైసూరుకు చెందిన ప్రఖ్యాత శిల్పి అరుణ్ యోగిరాజ్ తీర్చిదిద్దిన విగ్రహం ఇది. ఎత్తు 51 అంగుళాలు, కృష్ణశిల శ్రీరామచంద్రుడి నిలువెత్తు విగ్రహాన్ని ఆయన చెక్కారు. 150 నుంచి 170 కిలోల బరువు ఉంది. 70 సంవత్సరాలుగా రామజన్మభూమిలో పూజలందుకుం టున్న రామ్‌లల్లా విగ్రహం కూడా గర్భాలయం లోనే ఉంచారు. అత్యంత సుందరంగా చెక్కిన కొత్త విగ్రహం ప్రాణప్రతిష్ఠకంటే ముందే రామయ్య దివ్యరూపం భక్తులకు దర్శనమిచ్చింది. భవ్యమందిరంలోని గర్భగుడిలో ప్రతిష్ఠించనున్న విగ్రహం ఫోటోలు బయటకు వచానచయి. కృష్ణశిలతో 51 అంగుళాలతో తీర్చిదిద్దిన ఈ విగ్రహం అందరినీ ఆకట్టుకుంది. ఐదేళ్ల బాలునిరూపంలో రామ్‌లల్లాను శిల్పి చెక్కారు. కాశీకి చెందిన జ్ఞానేశ్వర్‌శాస్త్రి ఆధ్వర్యంలో ప్రాణప్రతిష్ట ప్రత్యేకపూజలు జరుగుతాయి. గర్భాలయంలో నిలుచున్న రూపంలోనే రామ్‌లల్లా దర్శనం ఇస్తాడు. విగ్రహ ప్రణాప్రతిష్ట ఈనెల 22వ తేదీ సోమవారం మధ్యాహ్నం 12.20 గంటలనుంచి ఒంటిగంట మధ్య అభిజిత్ ముహూర్తంలో జరుగుతుంది. శ్రీరామనవమి రోజున గర్భగుడిలోకి సూర్యకిరణాలు పడేలా ఏర్పాట్లు చేసారు. శ్రీరాముడికి సూర్యతిలకంలో కిరణాలు పడేటట్లు కూడా నిర్మాణం జరిగింది. ప్రాణప్రతిష్ట సందర్భంగా గర్భగుడిలోకి కొందరికే ప్రవేశం ఉంటుంది. ప్రధాని మోడీ, యుపి గవర్నర్ ఆనందిబెన్ పటేల్, ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్, అయోధ్య రామజన్మభూమి తీర్థక్షేత్రట్రస్టు వమంత్ నృత్య గోపాల్ మహరాజ్ మాత్రమే గర్భాలయంలోకి ప్రవేశిస్తారు. ఆలయ ట్రస్టీలు గర్భగృహం అని పిలిచే పవిత్రప్రాంతంలో ఆసీనులవుతారు. ఆలయ ప్రాణప్రతిష్టకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రధాన యజమానిగా వ్యవహరిస్తారు. 23వ తేదీనుంచి గర్భాలయంలో బాలరాముడిని సామాన్య భక్తులు దర్శించుకోవచ్చు.

## ప్రాణప్రతిష్ఠకుముందే బాలరాముని దర్శనం

### సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న కృష్ణశిల విగ్రహం

**అయోధ్య,జనవరి 19:**ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్య రామమందిరంలో ప్రాణప్రతిష్టకు ముందే బాలరాముడి విగ్రహం చిత్రాలు బయటకువచ్చాయి. గురువారం శ్రీరాముని విగ్రహాన్ని వేదమంత్రాల నడుమ ఆలయ గర్భగుడిలోకి చేర్చారు. ఇప్పటికే కళ్లకు గంతలుకట్టి ఉన్న రాముడి విగ్రహ ఫోటోలు సామాజికమాధ్యమాల్లో వైరల్ అయ్యాయి. బాలరాముడు చేతిలో బంగారు విల్లు, బాణం ఉన్నట్లు ఈఫోటోలు చూడవచ్చు. మైసూరు శిల్పి అరుణ్‌యోగిరాజ్ రూపొందించిన 51 అంగుళాల పొడవు ఉన్న రామ్‌లల్లా విగ్రహం భక్తుల్ని మంత్రముగ్ధుల్ని చేస్తోంది. అయితే ఈఫోటోలు ఆలయట్రస్ట్‌కానీ, ప్రభుత్వం కానీ అధికారికంగా విడుదలచేయనప్పటికీ సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్నాయి. అయోధ్యలో తొలుత శ్రీరాముని విగ్రహం కళ్లకు ఉన్న గంతలు విప్పి భగవంతుని దర్శనం చేసుకున్నాక మోడీ హారతి ఇవ్వనున్నట్లు ట్రస్టు కోశాధికారి గోవింద్ దేవగిరి మహరాజ్ తెలిపారు. కాగాప్రాణప్రతిష్ట కార్యక్రమం ఆట్టహాసంగా జరగనున్నది. దేశంలోని వివిధరంగాలకు చెందినప్రముఖులం దరినీ ఇప్పటికే ట్రస్టు ఆహ్వానించింది. ప్రధాని మోడీ, కాశీ ప్రధాన అర్చకుడు జ్ఞానేశ్వర శాస్త్రి ఆధ్వర్యంలో ఈవిగ్రహ ప్రతిష్టాపన జరుగుతుంది.

## 22న ప్రజలంతా దీపాలు వెలిగించండి: ప్రధాని మోడీ పిలుపు

**అయోధ్య, జనవరి 19:** అయోధ్యరామమందిర నిర్మాణంతో దశాబ్దాల కలనెరవేరుతోందని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. ఇన్నాళ్లుగా భక్తులు రాముడిని చిన్న గుడారంలోనే దర్శించుకున్నారని ఇకపై అధునాతన సుందర రామ మందిరంలో రామయ్య దర్శన మిస్తారన్నారు. రాముని ప్రాణప్రతిష్ట జరగనున్న 22వ తేదీ దేశవ్యాప్తంగా ప్రజలంతా దీపాలు వెలిగించాలని కోరారు. ప్రజలు తమ జీవితాలనుంచి పేదరికాన్ని తొలగించుకోడానికి రామజ్యోతి స్ఫూర్తి నిస్తుందని మోడీ చెప్పారు. మూడోసారి బిజెపి పాలనలో భారత్‌ను ప్రపంచంలోనే మూడో ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దుతామన్నారు. రామభజనలో నిమగ్నమైన దృశ్యాలను మోడీ తన యాప్‌లో పోస్టు చేసారు. అయోధ్య రామమందిర ప్రతిష్టాపన వేడుకకు ముందు దేశం మొత్తం శ్రీరాముని పట్ల భక్తితో తడిసి ముద్దయింది. నేపథ్య గాయకులు సురేష్ వాడ్కర్, ఆర్య అంబేకర్ తమ మధురమైన పాటలద్వారా భక్తుల భావాలను చిత్రీకరించారని ప్రధానిమోడీ ట్వీట్ చేసారు. రామవిగ్రహ ప్రాణప్రతిష్టకోసం ప్రధాని మోడీ 11 రోజుల అనుష్ఠానం నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే.

సాత్వికాహారం, సమయం చిక్కితేచాలు రామనామజపంతోనే ఉంటున్నారు. తన నివాసంలో రాముడికి నిత్యపూజలు చేస్తున్నారు.ప్రాణప్రతిష్టతో ప్రధాని మోడీ అనుష్టానం ముగుస్తుంది.

## ప్రాణప్రతిష్ఠ వేడుకకు ప్రభుత్వ అతిథులుగా ఐదుగురు న్యాయమూర్తులు



**న్యూఢిల్లీ, జనవరి 19:** అయోధ్య రామమందిర వివాదంపై నాలుగేళ్లకిందట చరిత్రాత్మక తీర్పునిచ్చిన ఐదుగురు న్యాయమూర్తులకు సైతం అయోధ్య రామ మందిరట్రస్టు ఆహ్వానాలు పంపించింది. ఈనెల 22న అయోధ్యలో జరిగే ఈ ప్రాణప్రతిష్ట కార్యక్రమానికి హాజరుకావాలని వారిని ప్రభుత్వ అతిథులుగా ట్రస్టు కమిటీ ఆహ్వా నాలు పంపించింది. మాజీ చీఫ్‌జస్టిస్ రంజన్ గగోయ్, మాజీ చీఫ్ జస్టిస్ ఎస్ఎ బోబ్డే, ప్రస్తుత చీఫ్‌జస్టిస్ డివై చంద్రచూడ్, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తులు జస్టిస్ అశోక్‌భూషణ్, జస్టిస్ ఎస్ అబ్దుల్ నజీర్‌లతో కూడిన రాజ్యాంగ ధర్మాసనం 2019లో చరిత్రాత్మక తీర్పునిచ్చారు. వారి లో జస్టిస్ ఎస్ అబ్దుల్ నజీర్ ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ గవర్నర్‌గా కొనసాగుతున్నారు. జనవరి 22వ తేదీ అయోధ్య రామమందిర ప్రాణప్రతిష్ట జరుగుతుండగా 16వ తేదీనుంచే ఏడురోజుల క్రతువులు కొనసాగుతున్నాయి. సుమారు ఏడువేల మందికి పైగా అతిథులను ఆహ్వానించారు. వారిలో రాజకీయ ప్రముఖులు, సెలబ్రిటీలు, పారిశ్రామికవేత్తలు, సాధువులు, విభిన్నరంగాల ప్రముఖులున్నారు.

## రిపబ్లిక్ డే వేడుకలకు ఢిల్లీ ఎయిర్‌పోర్టులో విమానరాకపోకలపై ఆంక్షలు



**న్యూఢిల్లీ, జనవరి 19:** జనవరి 26 గణతంత్ర దినోత్సవ వేడుకల నేపథ్యంలో కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. దేశ రాజధాని ఢిల్లీలోని ఇందిరాగాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులో విమానాల రాకపోకలపై పలు ఆంక్షలు విధించింది. రిపబ్లిక్ డే సన్నాహాల కారణంగా జనవరి 19 నుంచి 26 వరకు ఉదయం 10.20 గంటల నుంచి 12.45 వరకు విమానాల టేకాఫ్స్, ల్యాండింగ్‌లను నిషేధిస్తున్నట్లు తెలిపింది. ఈ మేరకు పౌరవిమానయాన శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేసింది. కాగా ప్రపంచంలోనే అత్యంత రద్దీగా ఉండే విమానాశ్రయాల్లో ఢిల్లీ ఎయిర్‌పోర్టు ఒకటి. రిపబ్లిక్ డే వేడుకల కోసం రాజధానిలో భద్రతను కట్టుదిట్టం చేసేందుకు ఈ నిర్ణయం తీసుకున్నారు. ఆ సారి వేడుకలోలన తొలిసారి సరిహద్దు భద్రతా దళానికి (బిఎస్ఎఫ్) చెందిన మహిళా అధికారులతో మార్చ్ నిర్వహించనున్నారు. అసిస్టెంట్ కమాండెంట్ ర్యాంకు మహిళా అధికారితో పాటు ఇద్దరు సబార్డినేట్ ఆఫీసర్లు, మొత్తం 144 మంది మహిళా బిఎస్ఎఫ్ కానిస్టేబుళ్లకు నాయకత్వం వహించనున్నారు. గణతంత్ర దినోత్సవం నేపథ్యంలో ఢిల్లీ పోలీసులు దేశ రాజధానిలో నిఘా పెంచారు. కాగా భాతర 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు దేశ రాజధాని ముస్తాబవుతోంది. జనవరి 26న ఢిల్లీలోని కర్తవ్య పథ్‌లో నిర్వహించే ఈ భారీ పరేడ్‌కు ఫ్రాన్స్ దేశాధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్ ముఖ్య అతిథిగా హాజరుకాబోతున్న విషయం విదితమే. ఈ మేరకు ఫ్రాన్స్ అధ్యక్షుడిని ప్రధాని మోడీ ఆహ్వానించగా, ఇందుకు మెక్రాన్ కూడా అంగీకరించారు. దీనిపై ఫ్రాన్స్ అధ్యక్షుడు ఎక్స్‌లో స్పందించారు. 'నా ప్రియమైన మిత్రుడు మోడీ, మీ ఆహ్వానానికి ధన్యవాదాలు. మీ గణతంత్ర దినోత్సవ సందర్భంగా మీతో వేడుకలను జరుపుకోవడానికి నేనువస్తున్నాను' అని పేర్కొన్నారు.


యోగి వేమన విగ్రహానికి పూలమాలలు వేస్తున్న దృశ్యం

# అనంతలో ఘనంగా విశ్వకవి యోగి వేమన కాంస్య విగ్రహ ప్రతిష్ఠ

- ఇతర కులస్తుల తరహాలోనే రెడ్డి సంక్షేమం కోసం నేతలు స్పందించాలి
- అనంతపురంలో కళ్యాణ మండపాన్ని కట్టుకోలేని పరిస్థితి
- సభలో వక్తలు

**అనంతపురం, జనవరి 19 ప్రభాతవార్త బ్యూరో** విశ్వకవి, సంఘసంస్కర్త యోగి వేమన కాంస్య విగ్రహం పున:ప్రతిష్ఠ కార్యక్రమం అనంతపురం నగరంలోని ఆర్ట్స్ కాలేజీ ఎదుట కూడలిలో శుక్రవారం అంగరంగ వైభవంగా జరిగింది. యోగి వేమన రెడ్డి సేవా సంఘం అధ్యక్షులు జప్పి నారాయణరెడ్డి ఇతర కమిటీ సభ్యులు నేతృత్వంలో యోగి వేమన జయంతిని పురస్కరించుకుని సభ కూడా నిర్వహించి యోగి వేమన సమాజానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో నగర డిప్యూటీ మేయర్ కొగటం విజయభాస్కర్‌రెడ్డి, అనంతపురం శాసనసభ్యులు వెంకటరామిరెడ్డి సోదరులు అనంత చంద్రారెడ్డి, వైఎస్ఆర్‌సిపి నాయకులు బి.ఎర్రి స్వామిరెడ్డి, ఆకుతోటపల్లి నారాయణరెడ్డి, వేమన రెడ్డి సేవా సంఘం అధ్యక్షులు జప్పి నారాయణ రెడ్డి, ప్రధాన కార్యదర్శి లాయర్ కొత్త విశ్వనాథరెడ్డి, కోశాధికారి బిజీఆర్ కాంప్లెక్స్ వడ్డుపల్లి గోపాల్‌రెడ్డి, సభ్యులు రిటైర్డ్ హెచ్ఎం సూర్యనారాయణరెడ్డి, రిటైర్డ్ హెచ్ఎం నరసింహారెడ్డి, ఎల్ఐసి వెంకటేశ్వర్‌రెడ్డి, రూట్స్ స్కూల్ గోపాల్‌రెడ్డి, మిక్సర్ రామకృష్ణారెడ్డి, కవి సాహిత్య వేదిక అశ్వర్థరెడ్డి, ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘం జిల్లా నాయకులు బయపరెడ్డి, బిఎస్ఎన్ఎల్ రాజశేఖర్‌రెడ్డి, అనంతపురం రెడ్డి జనసంఘ జిల్లా అధ్యక్షులు కసిరెడ్డి శ్రీనివాసరెడ్డి, రుద్రం సురేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో వక్తలు మాట్లాడుతూ.. సమాజంలో చెడును పారద్రోలుటకు విశ్వ కవి యోగి వేమన ఎంతో శ్రమించారని, సమాజంలో విలువల కోసం పద్యాల ద్వారా ఏమి చాటిచెప్పారో వాటిని సామాన్య ప్రజలకు చేరువయ్యేందుకు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని నొక్కి చెప్పారు. వేమన రచనలను జనంలోకి తీసుకెళ్లేందుకు ఇంకా ఎక్కువ ప్రయత్నం చేయాల్సిన అవసరం ఉందన్నారు. అనంతపురం రెడ్డి సంక్షేమ సంఘం తరపున ప్రతి వాదనలో ఉన్న రెడ్డి కళ్యాణ మండపాన్ని నిర్మించేందుకు నిర్వాహకులు సన్నాహాలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇతర కులాల్లో ఉన్న రాజకీయ నాయకులు ఎందరో వారి కుల సంఘాల సభలు సమావేశాల్లో ఎక్కడ చూసినా పాల్గొటారని రెడ్డి సంక్షేమ సంఘం సమావేశాల్లో రెడ్డి సామాజిక వర్గ నాయకులు పాల్గొండం లేదని, పాల్గొనేందుకు ఎబ్బెట్టుగా ఫీలవుతున్నారని వక్తలు ఆందోళన వ్యక్తం చేశారు. ఇతర కులాల వారు ఆయా కుల సంఘ సమావేశాల్లో పాల్గొంటున్న విధంగానే రెడ్డి సామాజిక వర్గానికి చెందిన నేతలందరూ, వ్యాపారవేత్తలు పారిశ్రామిక వేత్తలు, డాక్టర్లు ఇతరులందరూ పాల్గొనాలని, రెడ్ల ఐక్యతకు తోడ్పడాలని పిలుపునిచ్చారు.

అనంతపురం నగరంలోని శివారులోరెడ్డి కళ్యాణ మండపం నిర్మాణం ప్రతిపాదనలో ఉందని, ఈ విషయంలో నిర్వాహకులు ముందుకు వస్తే అందరూ చేయూత నివ్వాల్సిన అవసరం ఉందని వారు నీకు చెప్పారు. విశ్వకవి యోగివేమన జయంతిని పురస్కరించుకొని ఆశ్రయ అనాధాశ్రమం నిర్వహకులు కృష్ణారెడ్డిని, కవి నబి రసూల్ తదితరులను యోగి వేమన రెడ్డి సంఘం అధ్యక్షులు జిల్లా పరిషత్ నారాయణరెడ్డి, ప్రధాన కార్యదర్శి విశ్వనాథ్‌రెడ్డి తదితరులు ఘనంగా సన్మానించారు.



# రెండవ రోజు కొనసాగిన దుర్గమ్మ హుండీల లెక్కింపు

**ఇంద్రకీలాద్రి, జనవరి 19, ప్రభాతువార్త' :** ఇంద్రకీలాద్రిపై వెలసిన దుర్గమ్మకు భక్తులు 11రోజులలో సమర్పించిన కానుకల హుండీలను రెండవ రోజు లెక్కించగా నగదుగా రూ.1,38,15,854/-లు, 75 గ్రాముల బంగారం, 8,425 గ్రాముల వెండి రాగా, మొదటి రోజు నగదుగా రు.2కోట్ల 70లక్షల 48వేల, 680లు, బంగారం 280 గ్రాములు, వెండి 18 కెజీలు, మొత్తం 2రోజులకు గాను నగదుగా రూ.4,08,64, 534/-లు, బంగారం 358 గ్రాములు, వెండి 26కేజీల 425 గ్రాములు మరియు విదేశీ కరెన్సీ కానుకల్లో 248 యుఎస్ఎ డ్లార్లు, 16 ఒమన్ రియాన్‌లు, 109 కతారు రియాల్స్, 75 ఆస్ట్రేలియా డాలర్లు, 2 సింగపూర్ డాలర్లు, 40 యుఎఈ దిర్హమ్స్, 11.25 కువైట్ దినార్లు, 140 థాయిలాండ్ బట్స్ భక్తులు హుండీలలో సమర్పించుకున్నట్లు ఈవో కెఎస్ రామారావు వెల్లడించారు. ఈ లెక్కింపుల్లో ఈవోతో పాటు చైర్మన్ కర్నాటి రాంబాబు, పాలకమండలి సభ్యులు, ఏఈవోలు, దేవదాయ శాఖ అధికారులు, ఆలయ సిబ్బంది, ఎస్‌పిఎఫ్ మరియు వన్‌టౌన్ పోలీస్ సిబ్బంది, భవానీ సేవాదారులు పాల్గొన్నారు.

**- నిత్య అన్నదాన విరాళం:** ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో నిత్యము నిర్వహించే అన్నదాన పథకమునకు విజయ వాడకు చెందిన సీతా రాజ్యలక్ష్మి రూ.1,00, 116/-లు విరాళముగా అందచేశారు. దాతకు శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనంతో పాటు ప్రసాదం, శేషవస్త్రం, మెమెంటోలను అందించి వేదాశీర్వచనాలు అందజేశారు. అలాగే నిత్య ఆర్జిత సేవల్లో యధావిధిగా నిర్వర్తించారు. భక్తులు అధిక సంఖ్యలో శ్రీ స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు.

# సస్పెండయిన అన్నమయ్య జిల్లా కలెక్టర్ గిరిషా విజయవాడ దాటేందుకు అనుమతి లేదు..

**విజయవాడ,జనవరి19,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు అన్నమయ్య జిల్లా కలెక్టర్ గిరిషాను సస్పెండ్ చేస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహరరెడ్డి ఉత్తర్వులు జారీ చేసారు.సస్పెన్షన్ కాలంలో హెడ్ క్వార్టర్ విజయవాడు వదిలి వెళ్ళొద్దని సీఎస్ ఆదేశించారు. ఎపిక్ కార్డుల డౌన్‌లోడ్ వ్యవహరంలో తిరుపతి లోక్‌సభ ఉప ఎన్నికల్లో అప్పటి ఆర్వోగా గిరీషా వ్యవహరించారు. రిటర్నింగ అధికారిగా ఆయన లాగిన్ దుర్వినియోగ పరిచారని అభియోగం నమోదైంది. మరో ఐఏఎస్ అధికారి మీద కుడా ఈసీ చర్యలు తీసుకునే అవకాశం ఉన్నట్లు సమాచారం!

# ప్రకృతి వ్యవసాయాన్ని పరిశీలించిన బంగ్లాదేశ్ బృందం



**గన్నవరం(కృష్ణా), జనవరి 19, ప్రభాతవార్త :** రాష్ట్రంలో అమలు అవుతున్న ప్రకృతివ్యవసాయాన్ని 15మందితోకూడిన బంగ్లాదేశ్ ప్రతినిధి బృందం పరిశీలించింది. నాలుగురోజుల పర్యటనలో భాగంగా ఈబృందం కృష్ణా, ఎన్‌టిఆర్, ఏలూరు జిల్లాలో పర్యటించనున్నారు. తొలిరోజు శుక్రవారం ఉదయం కృష్ణాజిల్లాలోని గన్నవరంలో ఒప్రయివేటు హోటల్‌లో జరిగిన కార్యక్రమంలో రైతుసాధికారసంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ విజయ్‌కుమార్ రాష్ట్రంలో అమలు అవుతున్న ప్రకృతి వ్యసాయ కార్యక్రమాలను పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. ప్రకృతివ్యవసాయం ద్వారా పండించిన పంటలు మిచా ంగ్ తుఫాన్‌ను సైతం తట్టుకుని అధిక దిగుబడులు సాధించాయని ఆయన ప్రతినిధి బృందానికి తెలిపారు. అనంతరం క్షేత్రస్థాయి పరిశీలన నిమిత్తం బాపులపాడులో జీవ ఎరువుల తయారీ పై అవగాహన కల్పించేందుకు రైతుసాధికారసంస్థ అధికారులు ఏర్పాటు చేసిన లైవ్ డిమాన్‌స్ట్రేషన్‌లో జీవామృతం, బీజామృతం తయారీని పరిశీలించారు. ప్రకృతి వ్యవసాయ సార్వత్రిక సూత్రాలను పొందుపరుస్తూ ఏర్పాటు చేసిన ప్రకృతి వ్యవసాయ చక్రంను ఆసక్తిగా తిలకించారు. రైతు రవికుమార్ కు చెందిన వెజిటబుల్ మెడల్‌ను, రామ్మోహనరావు పప్పుధాన్యాలు అంతరపంటలసాగును ఏటియం మోడల్‌ను తిలకించారు. కానుమోలు గ్రామంలో ప్రకృతివ్యవసాయం అనుసరిస్తున్న కాంపక్ట్‌బ్లాక్‌లో నిర్వహిస్తున్న ఫార్మర్ ఫీల్డ్‌స్కూల్‌లో పాల్గొని ప్రకృతివ్యవసాయ విధానాలను పరిశీలించారు. కాకులపాడు గ్రామంలో కాంపాక్ట్ బ్లాక్ ఏగ్రేడ్ మోడల్‌ను పరిశీలలించి ప్రకృతివ్యవసాయం చేస్తున్న మహిళా రైతుల అనుభవాలను, సాగుపద్ధతులను అడిగి తెలుసుకున్నారు. బంగ్లాదేశ్ బృందంలో మహమద్ రఫికుల్ ఇస్లాం, తాఫిక్ హస్సన్‌చౌదరి, ఆఫ్రిన్ తదితరులున్నారు. రైతుసాధికారసంస్థ అధికారులు, మహిళా రైతులు పాల్గొన్నారు.

# విశాఖలో రామానాయుడు స్టూడియో భూముల అమ్మకాలపై సుప్రీంకోర్టు స్టే

**విజయవాడ,జనవరి19,ప్రభాతవార్తప్రతినిధి:** విశాఖలో రామానాయుడు స్టూడియో భూములను లేఅవుట్ చేసి అమ్మకాలు చేపట్టడంపై భారత అత్యున్నత న్యాయస్థానం(సుప్రీం కోర్టు)స్టే విధించింది.ఈ వ్యవహారంపై ఏపీ ప్రభుత్వం,ప్రతివాదులకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది.2003 సెప్టెంబర్13న ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొన్న అంశాలకు తప్ప మరే కార్య కలాపాలకు ఆ భూములు ఉపయోగించకూడదని ఆదేశించింది.2003 అప్పటి ప్రభుత్వం 35 ఎకరాల భూమిని కేటాయించింది.అయితే ఈ భూమి వినియోగంలోకి రాని నేపథ్యంలో లేఅవుట్లు విక్రయించాలని ప్రభుత్వ భావించింది.అందుకు అనుగుణంగా ఉత్తర్వులు జారీ చేసింది.ఈ అంశంపై స్టే విధించాలని,ప్రభుత్వ నిబంధనలు కోస్టల్ నిబంధనలకు విరుద్ధంగా ఉన్నాయంటూ విశాఖ ఎంఎంల్ వెలగపూడి రామకృష్ణబాబు హైకోర్టును ఆశ్రయించారు.ఆయన పిటిషన్ హైకోర్టు కొట్టివేసింది. సుప్రీం కోర్టులో సవాల్ చేసారు.దీనిపై జస్టిస్ అభయ్ ఎస్ ఓఖా,జస్టిస్ ఉజ్జల్ భూయాన్‌ల ధర్మాసనం విచారణ చేపట్టింది.అమ్మకాలపై స్టే విధించింది.

# 1.75కోట్ల నగదు సీజ్.. ఉదయగిరి వాసి అరెస్టు

**ఉదయగిరి(నెల్లూరు),జనవరి19,ప్రభాతవార్త** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా ఉదయగిరి మండలం చౌటపల్లి గ్రామానికి చెందిన పంద్యాల కృష్ణారెడ్డి తన కారులో తీసుకుని వెళ్తున్న 1కోటి 75లక్షల నగదును ఎలాంటి ఆధారాలు చూపకపోవడంతో డబ్బును సీజ్ చేసినట్లు పోలీసులు తెలిపారు.ఉదయగిరి ఎస్సై కర్నాటి ఇంద్రసేనారెడ్డి ఇచ్చిన సమాచారం మేరకు చౌటపల్లి గ్రామానికి చెందిన పంద్యాల కృష్ణారెడ్డి గత 20సంవత్సరాల క్రితం కర్నాటకలోని బల్లారిలో కాంట్రాక్ట్ పనులు చేసుకుంటూ అప్పుడప్పుడూ తన స్వగ్రామమైన ఉదయగిరి మండలం చౌటపల్లికి వస్తూ ఉండేవాడని తెలిపారు.ఈ క్రమంలోనే నగదును తరలిస్తుండగా అనంతపురం జిల్లా విడపనకల్లు సమీపంలో పోలీసులు తనిఖీ చేశారని,ఆ తనిఖీల్లో నగదుకు సంబంధించిన ఎలాంటి ఆధారాలు లేవని,ఈ విషయంపై విచారించిన పోలీసులకు ఇంటిస్థలం కొనుగోలుకు నగదును తీసుకుని వెళ్తున్నట్లు కృష్ణారెడ్డి తెలిపారని అన్నారు.పొంతనలేని సమాధానాలతో అతనిని అదుపులోకి తీసుకుని నగదును ఇన్‌కమ్‌ట్యాక్స్ అధికారులకు సరండర్ చేసినట్లు అనంతపురం జిల్లా పోలీసులు,ఉదయగిరి పోలీసులకు సమాచారం అందించారని తెలిపారు.

# ఆకాశవాణి రాజమహేంద్రవరం ఎఫ్ఎం రిలే కేంద్రం ప్రారంభం



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , జనవరి 19, ప్రభాతవార్త:** ప్రధాని నరేంద్ర మోడీ దృశ్య మాధ్యమం ద్వారా ఆకాశవాణి రాజమహేంద్రవరంను చెన్నైలో ప్రారంభించారని రాజమహేంద్రవరం ఎఫ్ఎం రిలే కేంద్ర ఇంచార్జి జి.వేణు తెలిపారు. దీనితోపాటు మరో 11 ఆకాశవాణి ఎఫ్ఎం ట్రాన్స్ మీటర్లు, నాలుగు దూరదర్శన్ కేంద్రాలు ప్రధాని మంత్రి ప్రారంభించారన్నారు. ఇంకా దేశ వ్యాప్తంగా మరో 26 ఎఫ్ఎం కేంద్రాలకు ప్రధాని మంత్రి నరేంద్ర మోడీ శంకుస్థాపన చేశారని తెలిపారు. లాలాచెరువు వద్ద జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న రాజమహేంద్రవరం ఎఫ్ఎం రిలే కేంద్రంలో డిప్యూటీ డైరెక్టర్ జనరల్ సుబ్బారావు ప్రత్యక్షం రిలే కేంద్ర ట్రాన్స్ మీటర్‌ను లాంఛనంగా ప్రారంభించారు. 102.9 మెగా హెర్జ్ రాజమహేంద్రవరం ఎఫ్ఎం కేంద్రం ద్వారా ఆకాశవాణి విశాఖపట్నం కేంద్ర అన్ని కార్యక్రమాలు స్థానిక ప్రజలు అందుబాటులోకి వస్తాయన్నారు. ఈ ట్రాన్స్ మీటర్ ఏర్పాటు వలన ఆకాశవాణి కార్యక్రమాలు ఇటు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోనూ, అటు ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలోనూ స్పష్టంగా వినపడతాయని ఆకాశవాణి విశాఖపట్నం కేంద్ర డిప్యూటీ డైరెక్టర్ జనరల్ సి.సుబ్బారావు అన్నారు. సాంకేతికంగా కూడా కార్యక్రమాల్లో నాణ్యత పెరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆకాశవాణి విశాఖ పట్నం కేంద్ర కార్యక్రమాల అధిపతి సూర్యప్రకాశరావు మాట్లాడుతూ రాజమహేంద్రవరం ఎఫ్.ఎంలోనూ, కాకినాడ ఎఫ్ఎంలోనూ ఆకాశవాణి విశాఖపట్నం కేంద్ర కార్యక్రమాలు శ్రోతలు వినవచ్చని చెప్పారు. ఈ ఎఫ్ఎం ప్రారంభోత్సవం కార్యక్రమంలో ఆకాశవాణి విశాఖపట్నం కేంద్ర డైరెక్టర్ ఇంజనీరింగ్ వి.ఎం రత్నప్రసాద్, విజయవాడ దూరదరన్శన్ కేంద్రం డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఇంజనీరింగ్ ఈ.రవికుమార్, రాజమహేంద్రవరం ఎఫ్ఎం రిలే కేంద్ర ఇం చార్జి జి.వేణు ఆకాశవాణి, దూరదర్శన్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# లంచం తీసుకుంటూ ఎసిబికి చిక్కిన విఆర్ఒ హాజరత్తయ్య



**అనుమసముద్రంపేట(నెల్లూరు), జనవరి19 ,ప్రభాత వార్త :** శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలోని అనుమసముద్రంపేట మండల తహసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం ఎసిబి అధికారులు దాడులు నిర్వహించారు. ఈదాడుల్లో మండలంలోని పెద్దబ్బీపురం విఆర్ఒగా విధులు నిర్వహిస్తున్న ఎం.హజరత్తయ్య 20వేల రూపాయలను లంచం తీసుకుంటుండగా ఎసిబి అధికారులు పట్టుకున్నారు. వివరాల్లోకి వెళితే పెద్దబ్బీపురం గ్రామానికి చెందిన మలిశెట్టి చంద్రభూషణరావ్ తల్లిదండ్రుల ద్వారా తనకు సంక్రమించిన రెండు ఎకరాల పొలాన్ని తన అన్నపేరుమీద నుండి తన పేరుకు మార్చడానికి సంవత్సరాల తరబడి కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా విఆర్ఒ పట్టించుకొనక పోగా మార్పుకు 40వేలు లంచం అడగ్గా అంత స్తోమత లేని రైతు ఎసిబిని ఆశ్రయించాడు. అందులో మొదటగా 20వేల రూపాయలు ఇస్తుండగా ఎసిబి అధికారులు పట్టేకొని అదుపులోకి తీసుకొని విచారణ విచారణ చేపట్టారు. ఎసిబి డియస్పీ జిఆర్ఆర్ మోహన్, సిఐలు విజయ్‌కుమార్, వీరాంజనేయరెడ్డి , జిఎల్ శ్రీనివాస్, కిరణ్‌కుమార్ , సిబ్బంది పాల్గొన్నారు.

# జగన్ ఆర్థిక నేరారోపణ కేసు విచారణలో ఎందుకింత జాప్యం?

## సిబిఐని ప్రశ్నించిన సుప్రీంకోర్టు

**విజయవాడ,జనవరి19,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ జగన్‌పై ఆర్థిక నేరాల ఆరోపణలపై నమోదైన కేసుల విచారణ ఎందుకు ఆలస్యమవుతుందని భారత అత్యున్నత న్యాయస్థానం సీబీఐ అధికారులను ప్రశ్నించింది.సీఎం జగన్ బెయిల్ రద్దుతో సహా ఇతరంశాల్లో నమోదైన కేసుల విచారణను తెలుగు రాష్ట్రాల నుంచి బదిలీ చేయాలని ఎంపీ కనుమూరి రఘురామ వేసిన వేర్వేరు పిటిషన్లపై సుప్రీం కోర్టులో జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తా ధర్మాసం శుక్రవారం విచారణ జరిపింది,జగన్‌పై ఆర్థిక నేరాల కేసులు విచారణ ఎందుకు ఆలస్యమవుతుందని సుప్రీంకోర్టు ధర్మాసనం ప్రశ్నించింది.ఇందుకు తాము బాధ్యులం కాదని సీబీఐ తరపున సొలిసిటర్ జనరల్ తుషార్‌మెహతా న్యాయస్థానానికి తెలిపారు.ఇందుకు ఎవ్వరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించింది.దిగువ కోర్టు వాయిదాలతో తమకు సంబంధంలేదని తుషార్ మెహతా దర్యాప్తు సంస్థకు సంబందం లేకపోతే ఎవ్వరికి ఉంటుందని జస్టిస్ సంజీవ్ ఖన్నా ప్రశ్నించారు.ప్రజా ప్రతినిధులపై దాఖలైన పిటిషన్‌లను వేగంగా విచారించాలని సుప్రీం కోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు తెలంగాణా హైకోర్టు జారీ చేసిన ఉత్తర్వులను ఈ సందర్భంగా సీఎం జగన్ తరపు న్యాయవాదులు ధర్మాసనం దృష్టికి తీసుకుని వెళ్ళారు.అందకని విచారణ త్వరగా ముగించాలని కోరారు.హైకోర్టు సుమోటోగా ఆదేశాలు ఇచ్చినందున మూడు నెలలు గడువు ఇవ్వాలని ఆ తరువాత పరిశీలన జరపాలని వాదించారు.పిటిషనర్ వైకాంగ్రెస్‌పార్టీ తరపున ఎంపీగా ఎన్నికయ్యారని జగన్ న్యాయవాది నిరంజన్‌రెడ్డి సుప్రీం కోర్టు ధర్మాసనానికి వివరించారు.ఆయనపై పార్టీ పలు అభియోగాలతో చర్యలు తీసుకుందని అనర్హత పిటిషన్ దాఖలు చేసిందని వివరించారు.అందువలన రాజకీయ కక్షలతో ఇటువంటి చర్యలకు పాల్పడుతున్నారని వివరించారు.

# చంద్రబాబు స్కిల్ కేసు విచారణ ఫిబ్రవరి 12కు వాయిదా

**విజయవాడ,జనవరి19,ప్రభాతవార్తప్రతినిధి:** స్కిల్ డెవలప్‌మెంట్ స్కాం కేసులో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బెయిల్ పిటిషన్ రద్దుపై శుక్రవారం విచారణ జరిపింది.ఈ కేసు తదుపరి విచారణను ఫిబ్రవరి12వ తేదికి వాయిదా వేసింది.స్కిల్ డెవలప్‌మెంట్ స్కాంలో చంద్రబాబు కీలక నిందితునిగా ఉన్నారు.ఈ కేసులో విజయవాడ ఎసీబీ కోర్టు ఆయనకు రాజమండ్రి సెంట్రల్ జైలు జ్యూడిషియల్ రిమాండ్ విధించింది.ఈ కేసులో ఆయనకు ఏసీబీ బెయిల్ ఇవ్వకపోవడంతో ఆయనక ఏపీ హైకోర్టు ఆశ్రయించారు.అనారోగ్య కారణాల ఆధారంగా చంద్రబాబుకు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఆయన ముందు షరతులతో కూడిన బెయిల్,తరువాత సాధారణ బెయిల్ మంజూరు చేసింది.ఈ బెయిల్‌ను సవాల్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వేసిన పిటిషన్ నేడు సుప్రీం కోర్టులో విచారణకు వచ్చింది.జస్టిస్ బేల ఎం త్రివేది,జస్టిస్ పంకజ్ మిట్టల్‌తో కూడిన ధర్మాసనం విచారణ జరిపింది.నిందితుడి తరపున కౌంటరు దాఖలు చేయాలని సుప్రీం కోర్టు ఆయన తరపు న్యాయవాదులను ఆదేశించింది.ఈ కేసులో నిందితుడు చంద్రబాబు తరపు న్యాయవాదులు సమయం ధర్మాసనాన్ని విచారణ సందర్భంలో కోరారు.అందుకు ధర్మాసనం అంగీకరించింది. కేసును వచ్చే నెల 12కు వాయిదా వేసింది.

# రాష్ట్రంలో మాఫియా రాజ్యమేలుతోంది

## టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు



